ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళ వారం, జూలై 13, 2010

పన్నెండవ సమావేశము, సంపుటము V, నంబరు. 5

వికృతినామ సంపత్సర ఆషాఢ శు.2

**TUESDAY, THE 13TH JULY, 2010**

**TWELFTH SESSION, VOLUME V, NO.5**

**22 ASHADH, 1932 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గిడుగు రుద్రరాజు<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి<br>శ్రీ చుక్కా రామయ్య |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణరావు |
| ప్రత్యేక అధికారి | : | శ్రీ ఎ. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ పి. రవీంద్రరెడ్డి<br>శ్రీమతి బి. నరసమ్మ<br>శ్రీమతి ఎ. బెనడిక్ట స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు<br>శ్రీ జె. రామలింగేశ్వర్ రావు<br>శ్రీ ఎస్.టి.పి. శ్రీనివాసన్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ సురారపు దుర్గాప్రసాద్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
## మంగళ వారం, జూలై 13, 2010

### విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః
విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః

3. ప్రకటన ః
విషయం : శాసనసభ ఆమోదించిన ప్రభుత్వ బిల్లులు గురించి.

4. ప్రభుత్వ తీర్మానం ః
విషయం : చట్ట సభల్లో బి.సి.లకు మరియు ముస్లింలకు 33 1/3 శాతం రిజర్వేషన్ కల్పించే విషయమై.

5. అర్జీల సమర్పణ ః

6. సభా సమక్షంలో ఉంచిన పత్రం ః

7. కమిటీ నివేదిక సమర్పణ ః
విషయం: పార్లమెంటు, రాష్ట్ర శాసన మండలుల్లో శాఖాపర సంబంధిత స్థాయీ సంఘాల వ్యవస్థపై అధ్యయన కమిటీ.

8. ప్రభుత్వ బిల్లు ః
విషయం: ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ (సవరణ) బిల్లు (ఆమోదించడమైంది)

9. లఘుచర్చ ః
విషయం: సేవా టికెట్ల అమ్మకం, స్థిర చరాస్తుల రక్షణ, నిధుల వినియోగం, ప్రోటోకాల్‌ను పాటించుట, యాత్రీకులకు అందిస్తున్న సౌకర్యాలకు సంబంధించి తిరుమల–తిరుపతి దేవస్థానముల విధానంపై.

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు**
**2010, జూలై 13వ తేది, మంగళవారం**
**పన్నెండవ సమావేశపు ఐదవ రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ చైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

- - -

**సభా కార్యక్రమం**

**వాయిదా తీర్మానాల అనుమతి గురించి**

*(సభ ప్రారంభం కాగానే, ప్రతిపక్ష పార్టీలకు చెందిన సభ్యులు తమ ఎడ్జర్నమెంట్ మోషన్లను చర్చకు అనుమతించవలసిందిగా కోరారు)*

MR. CHAIRMAN: I have received four Adjournment Motions to-day.

The first adjournment motion given notice of by Sri Dadi Veerabhadra Rao Garu and others regarding entrustment of mining works to private parties in agency areas of Vizag, Khammam and Ananthapur Districts of Bauxite, Byrities and Iron ores causing loss of crores of rupees to exchequer, is disallowed.

The second adjournment motion given notice of by Sri Puvvada Nageswara Rao Garu and others regarding the need to discuss about the implementation of Abhaya Hastam Scheme, shortage of funds and modalities, is disallowed.

The third adjournment motion given notice of by Sri Cherupally Seetha Ramulu Garu regarding non- implementation of pay scales issued in G.O.No.151 in respect of the employees working in co-operative Societies in the State besides cancellation of certain guidelines, is disallowed.

The fourth and the last adjournment motion given notice of by Sri Dachuri Rami Reddy Garu and others regarding the need to discuss the long pending problems of aided teachers and Language Pandits in the State, is also disallowed.

శ్రీ దాడి వీరభద్రరావు (విశాఖపట్నం) : సర్, అత్యంత విలువైన ఖనిజ నిక్షేపాలు మన రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నాయి. అనంతపురంలో, ఖమ్మంలో ఇనుప ఖనిజాలు, బై రైటీసు, విశాఖపట్నంలో బాక్సైటు, ఇంకా బంగారు, వజ్రాల ఖనిజాలు కూడా ఐడెంటిఫై అయినాయి. కొన్ని లక్షల, కోట్ల రూపాయల విలువ చేసే ఖనిజ సంపద కొంతమంది ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి పోవడం వలన, ఈ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా నష్టపోతోంది. కాబట్టి వీటి మీద రాష్ట్ర ప్రభుత్వం ఒక విధాన నిర్ణయం తీసుకోవలసిందిగా మేము డిమాండు చేస్తున్నాము. ఇది ప్రధాన మైనది కాబట్టి, దీనిమీద చర్చించడానికి ప్రభుత్వం ముందుకు వస్తే బాగుంటుంది. అవసరం అయినట్లయితే శాసన మండలి సమావేశాలను ఒక రోజు ఎక్స్‌టెండ్ చేసి అయినా సరే ఈ రాష్ట్రంలో ఉన్న ఖనిజ సంపదను కాపాడుకోవడానికి కావలసినటువంటి చర్యల గురించి చర్చించే అవసరం ఉంది. ప్రైవేటు వ్యక్తుల

చేతుల్లోకి ధారాదత్తం అయిపోతున్న ఈ సంపదను తిరిగి రాష్ట్ర ప్రభుత్వం చేజిక్కించుకోవడానికి కావలసిన చర్యలు ఏమి తీసుకుంటారు? దీని మీద ప్రభుత్వం ఒక ప్రకటన అయినా చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు (అసెంబ్లీ) : అధ్యక్షా, పేద మహిళల కోసం స్వర్గీయ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు అభయ హస్తం అనే స్కీం ప్రవేశపెట్టి, ఒక కోటి మందికి అల్టిమేట్‌గా ఈ స్కీం ద్వారా పెన్షన్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. ఇప్పుడు పెన్షన్లు ఇచ్చే దశ ఇంకా రాలేదు. ఇంకా ఎన్‌రోల్‌మెంట్ జరుగుతోంది. నాకు తెలిసినంతవరకూ ఎన్‌రోల్‌మెంట్ సగంలో ఉన్నప్పుడే ఇంకా ఈ స్కీం మాకు వద్దు, ఎవరూ డబ్బు కట్టవద్దని, ఈ అభయ హస్తం అనే విండో ఇంకా ఓపెన్ చేసి ఉంచదలచుకోలేదని, ఇది వద్దని క్లోజ్ చేశారని ఒక పిడుగులాంటి వార్త మాకు అందింది. దీనిని చర్చించడానికి, పేద మహిళలకు, ఆయన పెట్టిన అభయ హస్తం పథకం అమలు జరగడానికి, దయచేసి దీనిని ప్రయారిటీ బేసిస్ మీద చర్చించాలని, మన రెగ్యులర్ ప్రొసీజర్స్‌ని ప్రక్కన పెట్టి ఆ అంశాన్ని చర్చిస్తే, కోటి మంది పేద మహిళలకు న్యాయం జరుగుతుందని అభిప్రాయ పడుతున్నాను.

MR. CHAIRMAN : These two matters are discussed in the last session.

SRI PUVVADA NAGESWARA RAO : Sir, we have discussed it. తట్టలో కాపురం బుట్టలోకి వచ్చేట్లు ఏమవుతోందండి... It is being closed. సర్, క్లోజ్ చేయవద్దు, ఓపెన్ చెయ్యమని మీరు ఒక ఆదేశం ఇవ్వండి. Then we will be very happy Sir.

MR. CHAIRMAN : Adjournment motions require urgency on the current topic.

శ్రీ పువ్వాడ నాగేశ్వర్ రావు : సర్, ఈ మధ్యనే ప్రభుత్వం ఈ విధమైన నిర్ణయానికి వచ్చింది. మా దృ ష్టికి వచ్చింది ఇప్పుడే...

MR. CHAIRMAN : I have not allowed. Last time we have discussed.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) : అధ్యక్షా, సహకార సంఘాలలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు తక్షణం పరిష్కారం చెయ్యవలసిన అవసరం ఉంది. దాదాపు 10,000 మంది ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించడం లేదు. సహకార సంఘాలలో ఉన్న ఉద్యోగస్తులను బాకీలు వసూలు చేసుకుని, జీతాలు తీసుకోమంటున్నారు. వాళ్ళకి ఉద్యోగ భద్రత లేదు, పి.ఎఫ్‌లు లేవు, వాళ్ళ పరిస్థితి అరణ్యరోదనగా ఉంటోంది. దీనికోసం వాళ్లు అనేక ఉద్యమాలు చేస్తున్నారు, ఇప్పుడు నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్నారు, అయినప్పటికీ ప్రభుత్వం స్పందిచడం లేదు. ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను పరిష్కారం చెయ్యకపోవడం చాలా అన్యాయం. సంవత్సరాల తరబడి ఉద్యమాలు చేస్తున్నా, సమస్య పరిష్కారం కావడం లేదు. అన్నింటికన్నా ముఖ్యంగా సహకార వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు. స్వాతంత్ర్యోద్యమ కాలం నాటి నుంచి సహకార రంగం ఉండాలని, సహకార వ్యవస్థ ఉండాలని, అది ప్రజలకు ఉపయోగపడాలని దీనిని పెట్టడం జరిగింది. అయితే క్రమేపీ సహకార రంగాన్ని నిర్వీర్యం చేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. అందుకనే సహకార రంగాన్ని పటిష్టం చేయవలసిన అవసరం ఉన్నది, అంతేగాకుండా అందులో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు ఉద్యోగ భద్రత కల్పించవలసిన అవసరం ఉన్నది. అధ్యక్షా, మేము కాల్ అటెన్షన్‌లోనూ, 311 క్రింద ఇచ్చినవేమీ చర్చకు రావడం

లేదు. మీరు ఇచ్చిన సలహా ప్రకారం మేము ఉన్నాము. కానీ అవి రావడం లేదు కదా! దయచేసి అవన్నీ చర్చకు వచ్చే అవకాశాన్ని పరిశీలించండి.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చితూరు) : అధ్యక్షా, ఈ కౌన్సిల్‌లో చాలాసార్లు మాకు సంబంధించిన రెండు, మూడు ముఖ్యమైన విషయాల మీద ప్రభుత్వాన్ని ఆదేశించారు. ముఖ్యమంత్రిగారితో మాట్లాడి, వెంటనే పరిష్కరించాలని చెప్పారు, వారు కూడా హామీ ఇచ్చారు. మేము కేవలం రెండే రెండు డిమాండ్లు చేస్తున్నాము, రాజశేఖర్ రెడ్డి గారు ఉన్న కాలం నుంచి పెండింగులో ఉన్న డిమాండుల గురించి అడుగుతున్నాము. ఒకటి – 37 యాక్ట్, రెండవది – యాక్టు 1. ఈ 37 యాక్ట్ కానీ, యాక్ట్ 1కానీ, మేము ఒత్తిడి తెస్తే, ఇచ్చింది కాదు, ఆ రోజు ఉన్న గవర్నమెంట్ విధాన పరంగా చేసిన నిర్ణయాల వల్ల ఇచ్చిన దానిని 15 సంవత్సరాల తరువాత పునరాలోచించి, 15 యేళ్ళ నుంచి ఉన్న దానిని పునరాలోచన చెయ్యాలని, మీకు ఇచ్చినదంతా తీసుంకుంటామని చెబితే, ఇది సరైన ఆలోచన కాదు. ఈ విషయమై రాజశేఖర్ రెడ్డిగారు ప్రతిపక్ష నాయకులుగా ఉన్నప్పుడే చెప్పారు. చంద్రబాబు నాయుడు గారు ప్రాస్పెక్టివ్‌గా కూడా ఇచ్చారు. ఆ విషయం మీద ఇప్పుడు ఉపాధ్యాయులు చాలా మంది ఇందిరా పార్కు దగ్గర చాలా ఆందోళన చేస్తున్నారు. ఇది మా అందరి ఏకాభిప్రాయం కావున దీని మీద ఈ సమావేశాలలో చర్చించి, ఒక హామీ ఇప్పించాలని కోరుతున్నాము.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : అధ్యక్షా, 3, 4 సంవత్సరాలలో ఒకటే అంశం మీద ఈ సభలో చర్చించమని మీ ముందుకు వచ్చాము. ఆ రోజు మీరందరూ కలిసి హామీ ఇచ్చి, ముఖ్యమంత్రిగారి దగ్గరకు తీసుకువెడతాను అన్నారు. ఆ రోజు నుంచి ఈ రోజు వరకూ ఏమీ జరగలేదు. మీరు ఇలా ఇబ్బంది పెడుతుంటే మేము ఏ ముఖం పెట్టుకుని జనాల దగ్గరకు వెళ్ళాలి...

(ఈ నేపథ్యంలో శ్రీ పాటూరి సుధాకర్‌రెడ్డి, శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి, శ్రీ కె.ఎస్. లక్ష్మణ్‌రావు, డా. కె. నాగేశ్వర్ తదితరులు తమ సీట్ల వద్దనే నుంచుని ఛైర్మన్‌గారితో ఒక్కసారిగా మాట్లాడసాగారు.)

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : సమావేశాలలో ముఖ్యమంత్రిగారితో చర్చలు జరపమని మీరు చెప్పారు. అయినప్పటికీ కూడా ఏప్రియల్ 6వ తేదీనాడు సమావేశం జరుగుతుందని మాకు నోటీసు ఇచ్చినప్పటికీ కూడా ఇంతవరకూ ఆ సమావేశం జరగలేదు....

MR. CHAIRMAN : I have seen the matter and posted to 15-07-2010.

శ్రీ బి. మోహన్ రెడ్డి : ఆ రోజు ఏమీ జరగదు... క్రిందటి సారి సమావేశాలు ఎలా జరిగాయో మా అందరికీ తెలుసు...

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : 311 అన్నా రావాలి సార్.

శ్రీ బి. మోహన్ రెడ్డి : మొదటి సారి 311కు ఇచ్చాము, అది రాలేదు...

మిస్టర్ ఛైర్మన్ : మీరు ఇలా మాట్లాడితే ఎలా వస్తాయి...

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి ః వాయిదా తీర్మానం గురించి...

శ్రీ బి. మోహన్ రెడ్డి (ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్) ః ఎయిడెడ్ టీచర్లు, భాషా పండితులకు సంబంధించిన తీర్మానాలు రావాలా.. వద్దా...

మిస్టర్ ఛైర్మన్ ః మీరు మీ సీట్ల వద్దనే నిలబడి మాట్లాడండి, ముందుకు రావద్దు.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః విద్యా శాఖ మంత్రి గారు ఉన్నారు కదా, ఇలా ఎందుకు జరుగుతోందో అడగండి, ఈ విషయమై మీ ముందరే ఈ హౌస్‌లో వారిని ప్రకటన ఇవ్వమని చెప్పండి...

(అంతరాయం)

ఉ. 10.10

శ్రీ దాచూరి రామిరెడ్డి ః ఇది అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డిగారు సంతకం పెట్టారు . ఖచ్చితంగా ఈరోజు దీనిపై ఎస్యూరెన్స్ ఇవ్వాలి .

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం ః సార్, మీమీద గౌరవంతో మీరు ఇచ్చినదానిపై ఎదురుచూశాము . ముఖ్యమంత్రిగారితో మీటింగ్ అని ఎదురుచూచి, డేట్స్ ఇచ్చి, ఒకసారి కూడా కన్ఫం చేయకుంటే ఎట్లా ?

శ్రీ బి . మోహన్ రెడ్డి ః మీ ఛాంబరులో మీటింగ్ పెట్టండి .

శ్రీ దాచూరి రామిరెడ్డి ః ఈ రోజు సాయంత్రం మీటింగ్ పెట్టే ప్రయత్నం చేయండి .

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి ః ఈ రోజు సాయంత్రం మీ సమక్షంలో మీటింగ్ పెట్టండి .

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం ః అధ్యక్షా, సిఎం గారి దగ్గర వుంది . మంత్రిగారు , ముఖ్యమంత్రిగారితో మీటింగ్ పెట్టించండి .

శ్రీ బి . మోహన్ రెడ్డి ః అధ్యక్షా, మీరు మాట్లాడినా పని కావడంలేదు . చట్టంలో సవరణ పెట్టడంలేదు . పని కావడంలేదు .

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం ః పోయినసారి మీరు తీసుకున్న నిర్ణయం అమలు కావాలని అడుగుతున్నాము. కొత్త విషయం అడుగుతున్నామా?

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి ః యాక్ట్‌కు సంబంధించి రాజశేఖర రెడ్డిగారు నిర్ణయం తీసుకున్నా కూడా ఇంకా ఆదేశాలు రావడంలేదు.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం ః సార్, మళ్లీ సెషన్స్ వచ్చేవరకు ఎదురుచూడాలా ?

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి ః అధ్యక్షా, మేము వచ్చి దాదాపు మూడు సంవత్సరాలవుతోంది . ముఖ్యమైనవి ఈ రెండు మూడు సమస్యలు వున్నాయి . ఒక్కటి కూడా చేయడంలేదు అనే అపప్రథ మాకు వస్తున్నది .

మిస్టర్ ఛైర్మన్ ః స్కూల్ ఎడ్యుకేషన్ మినిస్టరుతో మాట్లాడుతాను . I will see this matter. Definitely, I will take up this matter on 15-07-2010.

శ్రీ దాచూరి రామిరెడ్డి ః ఈ రోజు మీటింగ్ పెడతామంటే మాకు అభ్యంతరం లేదు . రేపు, ఎల్లుండి అంటే మాకు అనవసరం .

MR.CHAIRMAN: I will talk to the Minister concerned. Moreover, the Minister is also coming to the august House. That is the information I have received. Please, wait.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, మీ సమక్షంలో మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ముఖ్యమంత్రిగారు టైం ఇచ్చారు. రెండు మూడు సమస్యలు పరిష్కారం చేయకపోతే మేము లక్షలమంది ఉపాధ్యాయులకు ఏమి సమాధానం చెప్పాలి ?

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూల్) ః సార్, 30 . 3 . 2010 నాడు ఇచ్చిన హామీ అమలు జరగాలి .

మిస్టర్ ఛైర్మన్ ః నేను మాట్లాడి టైం ఫిక్సప్ చేస్తాను .

శ్రీ కచ్చా జార్జి విక్టర్ (తూర్పు, పశ్చిమ గోదావరి) ః పోయినసారి మీమాట గౌరవించి ఎదురుచూసాము.

మిస్టర్ ఛైర్మన్ ః నేను మాట్లాడుతాను . దయచేసి కూర్చోండి .

శ్రీ బి . మోహన్ రెడ్డి ః సార్, ఇట్లాగే జరగనివ్వండి . కనీసం టీచర్స్ అర్థం చేసుకుంటారు .

మిస్టర్ ఛైర్మన్ ః టివి మీ వైపే ఉంది .

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి ః మాకు సమస్య పరిష్కారం కావాలి . మాకు టివి అవసరం లేదు .

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం ః టివి మాకు అవసరం లేదు . మీ పక్కనే పెట్టుకోండి . మాకు సమస్య పరిష్కారం కావాలి .

శ్రీ దాచూరి రామిరెడ్డి ః టీ బ్రేక్ తరువాత ఈ ఆందోళన కొనసాగడానికి అనుమతి ఇవ్వండి .

<u>నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు</u>

## VELLIGALLU PROJECT

Q. No. 41 (4299)

SRI SHAIK HUSSAIN (NOMINATED)

WILL THE MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION BE PLEASED TO STATE:

a) The number of acres being irrigated under Veligullu Project;
b) whether it is a fact that excavation of canals has not been taken-up; and
c) if so, the reasons there for?

MINISTER FOR MAJOR AND MEDICUM IRRIGATION (SRI PONNALA LAKSHMAIAH)

a) The contemplated ayacut under this project is 24,000 acres. However, due to insufficient inflows, the irrigation potential created has not been realized.
b) No, Sir. Excavation of left main canal with a length of 6 k.m. and excavation of right main canal with a length of 55.10 k.m. along with distributaries network have been taken up and completed.
c) Does not arise.

శ్రీ షేక్ హుస్సేన్ : అధ్యక్షా, నా అనుమానం అడగనివ్వండి . నేను ఎంతో శ్రమచేసి ప్రశ్న వేశాను . మంత్రిగారు అంగీకరించినందుకు సంతోషిస్తున్నాను . ప్రధాన కాలువ 6 కిలోమీటర్ల దూరంలో నిర్మాణం జరిగింది . 24 వేల ఎకరాల భూమి సాగులోకి రావాలి . దానికి ఉపకాలువ నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉంది . కడప, రాయచోటి ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడి చాలా తీవ్రంగా ఉంది . వెలిగొండ ప్రాజెక్టు త్రాగునీటి సమస్య పరిష్కారానికి ఉద్దేశించబడింది . ఆ సమస్యను తలచిన పాపాన పోవడంలేదు . త్రాగునీటి సమస్య పరిష్కారానికి ఉపకాలువ నిర్మాణం చేపట్టే ఆలోచన ఉందా అని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను .

( సర్వశ్రీ బి . మోహన్ రెడ్డి, విటపు బాల సుబ్రహ్మణ్యం, కచ్చా జార్జ్ విక్టర్, కె ఎస్ లక్ష్మణ రావు, ముండ్ల వెంకట శివారెడ్డి, పి .సుబ్బారెడ్డి, ఎంవిఎస్ శర్మ, పి సుధాకర రెడ్డి తదితరులు వెల్‌లోకి వచ్చి ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం వెంటనే స్పందించాలని కోరసాగారు )

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం : మీటింగ్ పెడతామని హౌస్‌లో చెప్పారు . పెట్టలేదు . ఇది వయలేషన్ అవుతుందా ? కాదా ?

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : మార్చి, 30వ తేదీ ఏదైతే హౌస్‌లో హామీ ఇచ్చారో దానిని అమలుచేస్తారా లేదా ?

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి : మంత్రిగారు ఇప్పటికీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదు .

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం : మంత్రిగారితో మాట్లాడించండి. వారు చెప్పిన దానిపైన మేము వివరణ ఇస్తాము.

మిస్టర్ ఛైర్మన్ : ముందు మీరు వెళ్లి కూర్చోండి .

( సభ్యులంతా తిరిగి తమ తమ స్థానాల వద్దకు వెళ్లారు )

ఎవరికైనా చెప్పవచ్చు గానీ టీచర్స్‌కు చెప్పడం కష్టం . గురుదేవో భవ, మీరు శాంతంగా ఉండాలి .

శ్రీ డి . మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగిన రెండు ఇస్యూలకు కూడా చట్టపరంగా కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. కోర్టు కేసులు కూడా ఉన్నాయి. దీని విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారిని కలిసి వారిస్థాయిలో మాట్లాడాల్సిన అవసరం ఉంది . వారు వస్తే నేను తీసుకుని వెళతాను .

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, మంత్రిగారు తీసుకోవలసిన బాధ్యత మేము తీసుకోవలసిన అవసరం ఏమిటి ? దీనితో మేము సంతృప్తి చెందడంలేదు .

(తిరిగి పైన పేర్కొన్న సభ్యులంతా పోడియం వద్దకు వచ్చారు )

శ్రీ బి . మోహన్ రెడ్డి : ముఖ్యమంత్రిగారు సంతకం పెట్టారా ? లేదా ?

MR.CHAIRMAN: I will immediately take up the matter.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం : సార్, సిఎం గారి దగ్గరకు మేమంతా పోతే వారు కూడా వస్తారుట . మంత్రిగారు లీడ్ తీసుకోవాలి .

మిస్టర్ ఛైర్మన్ : మినిస్టరుగారు మీటింగ్ పెట్టిస్తామని చెబుతున్నారు .

ఉ.10.20

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : గౌరవ ముఖ్యమంత్రి గారి అపాయింట్‌మెంట్ తీసుకుని, వెళ్లి, వారితో మాట్లాడతాము.

మిస్టర్ చైర్మన్ : ఈవెనింగ్ నేను ట్రై చేస్తానని చెప్పారు. నేను కూడా మాట్లాడతాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : టీ బ్రేక్‌లో సమావేశం ఏర్పాటు చేయించండి.

మిస్టర్ చైర్మన్ : నేను మాట్లాడి చెబుతాను. I will take up the matter.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : ముఖ్యమంత్రి గారితో మాట్లాడి టైమ్ ఫిక్స్ చేయమని చెప్పండి.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : సర్, మళ్లీ మొదటికి వచ్చింది

మిస్టర్ చైర్మన్ : నేను మాట్లాడతానని చెప్పాను కదా. During Tea Break you meet me in my chambers.

( వెల్ నుంచి సభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లారు )

శ్రీ షేక్ హుస్సేన్ : అధ్యక్షా, మంత్రి గారు వాస్తవాన్ని అంగీకరించారు, చాలా సంతోషం కాని 24000 ఎకరాల ఆయకట్టును సాగులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో వెలిగల్లు ప్రాజక్టు నిర్మాణాన్ని చేపట్టడం జరిగింది. ఉప కాలువలు లేకుండా 24000 ఎకరాల ఆయకట్టును సాగులోకి తీసుకురావడం సాధ్యమవుతుందా ? ఇక రెండో ప్రశ్నకు సంబంధించి, గాలివీడు, రాయచోటి పరిసర ప్రాంతాలలో మంచినీటి సమస్య చాలా ఎక్కువగా వుండి నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్నారు. ఆ ప్రాంతాలలో మంచినీటి ఎద్దడిని తీర్చడం వెలిగల్లు ప్రాజక్టు యొక్క ప్రధాన ఆశయం. ఆ దిశగా ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుందా అని మంత్రి గారిని తమరి ద్వారా అడుగుతున్నాను.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూల్) : అధ్యక్షా, అసలు ఏ ప్రాజక్టయినా ముందుగా డిమాండు, సర్వే చేయడం జరుగుతుంది. వెలిగల్లు ప్రాజక్టు ద్వారా 24000 ఎకరాలకు ఆయకట్ట ఇస్తామని ప్లానింగ్ ఇచ్చాము. 12000 నుంచి 15000 ఎకరాల వరకూ మించదని మనకు క్లియర్‌గా తెలుసు. మనకు తెలిసీ, కాంట్రాక్టర్లకు బెనిఫిట్ చేయడం కోసం కట్టాము తప్ప మరొకటి కనపడదు. ఆ ప్రాజక్టుకు లింక్ ఛానెల్స్ లేకుండా చేసారు. రాయచోటికి డ్రింకింగ్ వాటర్ పర్పస్ కోసం 0.3 టిఎంసి నీరు ఇస్తామని చెప్పారు. దానిని ఖచ్చితంగా అమలు చేసే విషయం గురించి పరిశీలిస్తున్నారా ?

రిజర్వాయర్ ప్రెజెంట్ కెపాసిటీ 1.27 టిఎంసిలు కాగా డెడ్ స్టోరేజ్ 0.09 టిఎంసిలు. నీరు లేదు కాబట్టి ఆయకట్టకు నీరు ఇవ్వలేమని క్లియర్‌గా చెబుతున్నారు. మేము కట్టాము, మా పని అయిపోయిందని కాంట్రాక్టర్లు క్లియర్‌గా చెబుతున్నారు. నీరు లేదు కాబట్టి మేము ఏమీ చేయలేమని ఇంజనీర్లు చెబుతున్నారు. నీరు లేని చోట ప్రాజక్టులు కట్టుకుంటూ పోతున్నారు. నీరు లేనపుడు ప్రాజక్టులు కట్టడం – అదేమి జలయజ్ఞమో నాకర్థం కావడం లేదు. పూర్తి స్థాయిలో ఆయకట్టకు నీరు ఇచ్చే ఉద్దేశ్యం ప్రభుత్వానికి వుందా లేదా అని అడుగుతున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు (అసెంబ్లీ) : ఈ రిజర్వాయర్‌లో ఇన్‌ఫ్లో లేదు. కట్టి దాదాపుగా మూడు సంవత్సరాలైంది. అది ఇంత వరకూ నిండ లేదు. ఈ రిజర్వాయర్‌లోకి నీరు వచ్చేందుకు తగిన చర్యలు తీసుకుంటునారా లేదా చెప్పాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : సర్, గౌరవ సభ్యులు ముగ్గురు కూడా ఉప ప్రశ్నలు అడిగారు. గాలివీడు, రాయచోటి పట్టణాలకు త్రాగునీటి అవసరాల గురించి, ఉప కాలువల నిర్మాణం గురించి అడిగారు. రెండు సంవత్సరాల క్రితమే ఉప కాల్వల నిర్మాణం పూర్తయిన విషయం వాస్తవం . అయినప్పటికి కూడా ఈ ప్రాజక్టు మెయిన్టెనెన్స్ పీరియడ్ ఈ సంవత్సరం నుంచి 2 సంవత్సరాల కాల పరిమితితో నిర్మాణ సంస్థలు చేపట్టవలసి వున్న నేపధ్యంలో నీరు విడుదల చేసే సందర్భంలో ఉప కాలువల పరిస్థితులను వారికి అప్పజెప్పి, వారి ద్వారా పూర్తి స్థాయిలో నీరు అందించే విధంగా చర్య తీసుకుంటున్నాము.

గాలివీడు, రాయచోటి పట్టణాలకు త్రాగునీటి అవసరాల గురించి అడిగారు. ఈ రిజర్వాయర్ పూర్తి నీటి నిలువ సామర్థ్యం 4.64 టిఎంసిలు. రాయచోటి పట్టణానికి 0.3 టిఎంసిల నీటిని త్రాగునీటి అవసరాల కోసం కేటాయించడం జరిగింది. ఇందులో 2008 డిసెంబరులో ఇది ప్రారంభం కాబడింది. ఆ రోజు 409 మీటర్ల పైచిలుకు నీటి నిల్వ వున్న నేపథ్యంలో, 407 మీటర్లు స్పిల్ లెవెల్ వున్న నేపథ్యంలో ఆ రోజు లాంఛనంగా నీటిని విడుదల చేసే కార్యక్రమం చేసాము. దురదృష్టవశాత్తు ఈ రెండున్నర సంవత్సరాల కాలంలో ఈ రిజర్వాయర్‌లోకి నీరు రాలేదు. ప్రస్తుత నీటి మట్టం 407.35 మీటర్లు వుండగా, సిల్ లెవెల్ 407 వుంది. గ్రావిటీ ద్వారా కాలువలలోకి నీరు వెళ్లే అవకాశం లేదు. 0.935 టిఎంసిల నీరు వున్నప్పటికీ కూడా త్రాగునీటి అవసరాల కోసం నీటిని విడుదల చేసే అవకాశం లేదనే విషయం దృష్టిలో పెట్టుకోమంటున్నాను.

నీరు లేని చోట ప్రాజక్టులు కడుతున్నారనే మాట వాస్తవం కాదు. బాగా శాస్త్రీయమైన అధ్యయనం చేసిన తరువాత, సెంట్రల్ వాటర్ కమీషన్ యొక్క అనుమతితో, గత 40, 50 సంవత్సరాల నుంచీ వున్న నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని ఈ ప్రాజక్టును నిర్మించడం జరిగింది. గత రెండు సంవత్సరాల కాలంలో గోదావరిలో అత్యంత తక్కువ ప్రవాహం వున్న విషయం కూడా గమనించాలని కోరుతున్నాను.

ఈ ప్రాజక్టులోకి ఇన్‌ఫ్లోస్‌ను ప్రత్యామ్నాయంగా తీసుకొచ్చే అవకాశం వుందా అని చెంగల్రాయుడు గారు అడిగారు. ఇప్పటికే హెచ్ఎన్ఎస్ఎస్ నుంచి ప్రత్యామ్నాయంగా నీరు పంపించడానికి ప్రయత్నం చేయడం జరిగింది. రూ.7 కోట్లతో లింక్ ఛానెల్ ప్రారంభించాలని తలపెట్టి, దానికి శాంక్షన్ ఇవ్వడమే కాకుండా టెండర్లను కూడా పిలిచాము. రెండు సార్లు టెండర్లు పిలిచినా కూడా ఎవరూ ముందుకు రాలేదు. ఈ సంవత్సరం టెండర్లు పిలిచే కార్యక్రమం చేస్తాము. హెచ్ఎన్ఎస్ఎస్‌లో నీరు వచ్చే పరిస్థితులలో దీనికి కూడా వచ్చే విధంగా అనుసంధానం చేసే కార్యక్రమం చేస్తాము.

## CONSTRUCTION OF CLASS ROOMS IN GOVERNMENT SCHOOLS

Q. No. 42 (4262)

SRI B.MOHAN REDDY ;

Will the Minister for Minorities Welfare, Primary Education, SSA & Libraries be pleased to state:

a) Whether there is any proposal to build extra class rooms in the Government Schools under Right to Education Act:
b) If so, the details of the budgetary allocation in this regard; and
c) the time by which the rooms will be constructed?

MINISTER FOR MINORITIES WELFARE, PRIMARY EDUCATION, SSA & LIBRARIES ( SRI MOHD.AHMADULLA SYED )

a) Yes, Sir, 97497 Additional Class Rooms are proposed for Primary Schools, Upper Primary Schools and Upper Primary Sections of High Schools as per norms of Right to Education Act based on DISE Data 2009-10.
b) No allocation is made during the year 2010-11 budget towards Right to Education. However, an amount of Rs.38912.50 Lakhs was approved during 2010-11 for the construction of 9600 Additional Class Rooms under SSA.
c) It is planned to complete within 5 years, subject to approval and release of funds.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, విద్యా హక్కు చట్టం అమలులోకి వచ్చింది కాబట్టి గురుకులాలలో ప్రవేశ పరీక్ష జరపడానికి వీలు లేదని దానిని ప్రభుత్వం రద్దు చేసింది. 97,497 గదులు లేవని మంత్రి గారే అంగీకరిస్తున్నారు. 97497 గదులు లేకుండానే ఈ రాష్ట్రంలో పాఠశాలలు నడుస్తున్నాయి. కాని వాస్తవంగా 97,497 అదనపు తరగతి గదులు మనకు సరిపోవు. వాటికి రెట్టింపు తరగతి గదులను ప్రభుత్వం నిర్మించాలని కోరుతున్నాను. తరగతి గదులు లేక విద్యార్థులు గుడిసెలలోను, చెట్ల క్రిందా కూర్చుని చదువుకుంటున్నారు. విద్యా హక్కు చట్టం అమలులోకి వచ్చిన తరువాత మీరు ఎందుకు అదనపు తరగతి గదులను నిర్మించడం లేదు? ఎందుకు ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడం లేదు ? మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో (సి) ప్రశ్నకు సమాధానంగా ఏమి చెప్పారంటే, 'నిధుల ఆమోదం, విడుదలకు లోబడి 5 సంవత్సరాలలో పూర్తి చేయాలని ప్రణాళికను రూపొందించడమయింది.'

ఉ. 10.30

ఇది కూడా గ్యారెంటీ లేదు. మంత్రిగారి జవాబు స్పష్టంగా లేదు. ఐదు సంవత్సరాల సమయం తీసుకున్నారే, ఐదు సంవత్సరాల లోపు పూర్తి చేస్తారా? ఎందుకంటే నిధులు వస్తాయో, లేదో? నిధులకు లోబడి ఆమోదిస్తే మేము దానిని ఎలా ఊహిస్తాము? ఐదు సంవత్సరాల్లో పాఠశాల గదులు కట్టిస్తారా అనేది హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి :అధ్యక్షా, ఎస్ఎస్ఏ క్రింద కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధులు వచ్చినట్లుగా సూచించలేదు. కేంద్ర ప్రభుత్వం నుండి 2010-11వ సంవత్సరానికిగాను నిధులు వచ్చాయా? వస్తే, ఎంత వచ్చాయి? సభకు ఇచ్చిన ఫిగర్స్ అవాస్తవంగా ఉన్నాయి. పాఠశాలలకి సంబంధించి 97,497 అన్నారు. అది అవాస్తవం. పాఠశాలలు ఎన్ని ఉన్నాయో గుర్తించలేదు. పాఠశాలల సంఖ్య అంటే తరగతి గదుల సంఖ్య కాదు. 10 సంవత్సరాల నుండి ఎస్ఎస్ఏ ఉంది. చాలా పాఠశాలలు ఉన్నాయి. ఆ సంఖ్య కాదు. బడ్జెట్ రూ.3,591 లక్షలు ఉంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తుంది. నిన్న ఈ విషయం అసెంబ్లీలో కూడా చర్చకు వచ్చింది . గతంలో ఒక మేడమ్ ఎస్ఎస్ఏ., నుండి దాదాపు రూ.42.00 కోట్లు దుర్వినియోగం చేసారు. దాని గురించి సిబిసిఐడి., ఎంక్వయిరి రిపోర్ట్ ఏమిటి? వారిపై తీసుకొన్న చర్య ఏమిటి?

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం) : ఎస్ఎస్ఏ ప్రోగ్రామ్ రెండు సంవత్సరాలలో ముగుస్తుంది. అది వాస్తవమా? అయితే ఐదు సంవత్సరాలపాటు నిధులు ఎలా వస్తాయి? అప్పటివరకూ ఎలా తరగతి గదులు కడతారు?

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, తమ ద్వారా సూటిగా నేను రెండు ప్రశ్నలు అడగదలిచాను. విద్యా హక్కు అమలులో వచ్చిన సందర్భంగా అడుగుతున్నాను. పాఠశాలకి వెళ్లే విద్యార్థుల సంఖ్య పడిపోతోంది. ఆర్థిక అంచనాలు తగ్గించిన విషయం వాస్తవమేనా? కొన్ని రాష్ట్రాలలో ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్ని విద్యా హక్కు చట్టం అమలులోకి వచ్చింది కాబట్టి ఆ సందర్భాన్ని పురస్కరించుకొని నిధులు మొత్తం కేంద్ర ప్రభుత్వం భరించాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాయి. ఆ విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం మొత్తం నిధులు భరించాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించిందా?

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, విద్యా హక్కు చట్టం అమలు కోసం ఎన్ని నిధులు కావాలని ప్రపోజల్ ఏమైనా తయారు చేశారా? ఒక వేళ ప్రపోజల్స్ చేస్తే ఎంత చేశారు?

మిస్టర్ ఛైర్మన్ : మనం డిస్కషన్‌కే సభ పెట్టాము.

(అంతరాయం )

మీ ఇష్టం వచ్చినట్లు సభ జరుగుతోంది.

శ్రీ మహమ్మద్ అహ్మదుల్లా సయ్యద్ : గౌరవసభ్యులు మోహన్‌రెడ్డిగారు విద్యా హక్కు చట్టం క్రింద 2009-10వ సంవత్సరం డిఐఎస్ఇ డేటా గురించి అడిగారు.

(అంతరాయం )

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : విద్యా హక్కు చట్టం క్రింద అడిగాను. అటు వైపు నుండి ప్రజల కోసమా అని అంటున్నారు. ఇప్పుడు కాకపోతే ఎప్పుడు మాట్లాడాలి?

(ఈ సందర్భంగా సభ్యులు శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి, శ్రీ పాటూరి సుధాకరరెడ్డి, శ్రీ బి. మోహన్‌రెడ్డి మాట్లాడసాగారు )

మిస్టర్ ఛైర్మన్ : అంత ఉలుకా? దేనికైనా సరిహద్దు అనేది ఉంటుంది. మంత్రిగారు సభలోకి వచ్చారు. జవాబు చెబుతున్నారు. వినండి.

శ్రీ మహమ్మద్ అహ్మదుల్లా సయ్యద్ : గౌరవసభ్యులు మోహన్‌రెడ్డిగారు అడిగిన దానికి సమాధానం, డిఐఎస్ఇ., 2009-10వ సంవత్సరం డిఐఎస్ఇ., డేటా ఆధారంగా విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రాథమిక పాఠశాలల్లో సర్వే ప్రకారంగా 71,023 విభాగాలు కావాలనీ ప్రాథమికోన్నత పాఠశాలల్లో 13,263 విభాగాలు కావాలనీ, ఉన్నత పాఠశాలల్లో 13,213 విభాగాలు మొత్తం 97,497 అదనపు తరగతి గదుల నిర్మాణం నిమిత్తం ప్రపోజల్స్ చేయడం జరిగింది. అవి ఇంకా ఫైనలైజ్ కావాలి. ఐదు సంవత్సరాల కాలంలో పూర్తి చేయాలని ప్లాన్ చేసాము. ఎస్ఎస్ఏ., క్రింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 9,600 అదనపు తరగతి గదులను శాంక్షన్ చేసింది. వాటికి సంబంధించి ఇదివరకే నిర్మాణ కార్యక్రమాలు చేపట్టాము. మార్చి నెల 2011వ సంవత్సరం నాటికి పూర్తి చేస్తాము. విద్యా హక్కు చట్టం క్రింద మార్చి నెల, 2010వ సంవత్సరం నాటికి ఎస్ఎస్ఏ., క్రింద 44,795 అదనపు తరగతి గదుల నిర్మాణం ప్రారంభం చేయడం జరిగింది. సభ్యులు ఇది చాలా తక్కువఅని అన్నారు. మా శాఖాధికారులు సర్వే చేశారు. సభ్యుల వద్ద ఇంకా ఏమైనా ఆధారాలు ఉంటే చెప్పమనండి. వాటిని కూడా పరిగణనలోనికి తీసుకోడానికి ప్రయత్నం చేస్తాము. విద్య కోసం ప్రభుత్వం చేపట్టే బాధ్యతాయుత కార్యక్రమం

ఇది. ఎంత సంఖ్య ఉన్నా తప్పకుండా చేయడానికి ఉన్నాము. అంతా పరిశీలిస్తాము. 97,000 చిల్లర అదనపు తరగతి గదులకు మేము ప్రపోజల్స్ పంపించాము. మా శాఖాధికారుల సర్వే ప్రకారంగా చెప్పడం జరిగింది.

శ్రీ బి. మోహన్‌రెడ్డిః మంత్రిగారు మొత్తం టోటల్ చెబుతున్నారు. మొత్తం చూస్తే అంత వస్తుంది. ఎస్ఎస్ఏ., కార్యక్రమం రెండు సంవత్సరాలే ఉంటుంది. అయితే నిధులు ఐదు సంవత్సరాలకు ఎలా ఇచ్చారో చెప్పమనండి?

శ్రీ మహమ్మద్ అహ్మదుల్లా సయ్యద్ ః అధ్యక్షా, విద్యా హక్కు చట్టం వచ్చింది. ఈ కార్యక్రమాన్ని మూడు సంవత్సరాలకు ఎక్స్‌టెన్షన్ చేసే అవకాశం ఉంది కాబట్టి ఆ విధంగా చెప్పాను. మన ప్రధాని మన్‌మోహన్ సింగ్‌గారికి దండం పెట్టాలి , యుపిఏ ఛైర్‌పర్సన్ గారికి నమస్కారాలు పెట్టాలి. వారు చెప్పారు, కాబట్టి వారు ఎలా అయినా చేస్తారనే నమ్మకం మాకు ఉంది, అందుకే అలా చెప్పాను.

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డిః సరసాదేవి కేసుకు సంబంధించి చెప్పమనండి. శాసనసభలో రిపోర్ట్ ప్రవేశపెడతామన్నారు. దాని మీద ప్రశ్నలు తలెత్తాయి. ఇక్కడ కూడా చెప్పమనండి.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః అధ్యక్షా, ఆ కేసులో విపరీతమైన ధనం దుర్వినియోగం అయింది. దాని గురించి చెప్పమనండి.

శ్రీ పాటూరి సుధాకరరెడ్డిః పాఠశాల విద్యలో విద్యార్థుల సంఖ్య తక్కువ అయింది కాబట్టి ఆర్థిక ప్రణాళిక తగ్గింపు జరిగిందా? ఇతర రాష్ట్రాలు మొత్తం నిధులు కేంద్ర ప్రభుత్వం భరించాలని కోరుతున్నారు. మన రాష్ట్రం నుండి కూడా కేంద్ర ప్రభుత్వం భరించాలని ఏమైనా ప్రతిపాదనలు పంపించారా చెప్పమనండి. నేను అడిగిన వీటికి స్పెసిఫిక్‌గా సమాధానాలు చెప్పమనండి.

ఉ. 10.40

శ్రీ మహ్మద్ అహమదుల్లా సయ్యద్ ః అధ్యక్షా, గౌరవ సభ్యులు సుధాకర రెడ్డి గారు అడిగిన దానికి 85 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులు, 15 శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులు ఉండాలని కోరుతూ గౌరవ ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వానికి లేఖ వ్రాయడం జరిగింది. ముఖ్యమంత్రి గారు స్వయంగా లేఖ వ్రాసారు కాబట్టి అది తప్పకుండా అవుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

## భీమ్ సింగ్ చక్కెర కర్మాగారం

ప్రశ్న నెం. 43 (4293)

శ్రీ వాసిరెడ్డి వరద రామారావు (అసెంబ్లీ) ;

గౌరవనీయులైన చిన్న తరహా పరిశ్రమలు, చక్కెర శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) భీమ్ సింగ్ షుగర్ ఫ్యాక్టరీని ప్రయివేటీకరణ చేసే ప్రతిపాదన ఏమైనా ఉందా?

ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

చిన్నతరహా పరిశ్రమలు, చక్కెర, ఖాదీ గ్రామ పరిశ్రమలు, ముద్రణ, స్టేషనరీల శాఖ మంత్రి (శ్రీమతి డి.కె. అరుణ)

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వాసిరెడ్డి వరద రామారావు : అధ్యక్షా, విజయనగరం జిల్లాలో భీమ్‌సింగ్ షుగర్ ఫ్యాక్టరీని ప్రయివేటీకరణ చేస్తున్నారనే ప్రచారం బాగా జరుగుతోంది. గత సంవత్సరం సహకార రంగంలో ఈ ఫ్యాక్టరీని సమర్థవంతంగా నడిపి దాదాపు రూ.5 కోట్లు లాభాన్ని ఆర్జించిందని వార్తా పత్రికలలో కూడా వచ్చింది. అందువల్ల, దీనిని సహకార రంగంలోనే నడపాలని, ప్రయివేటీకరణ చేయకూడదని అక్కడున్న రైతుల భావనను తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళుతున్నాను. దీనిపై తగిన చర్య తీసుకొని ఈ షుగర్ ఫ్యాక్టరీ సహకార రంగంలోనే ఉండేటట్లు చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

డా. రాయపాటి శ్రీనివాస్ (గుంటూరు : అధ్యక్షా, గుంటూరు జిల్లాలో కూడా జంపని సహకార చక్కెర కర్మాగారం ఉంది. రెండు, మూడు సంవత్సరాల నుండి..

మిస్టర్ ఛైర్మన్ : విజయనగరం షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి ప్రశ్న ఉంది. మీరు గుంటూరు జిల్లాలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీ గురించి అడిగితే మంత్రి గారి దగ్గర సమాధానం ఉండాలి కదా.

డా. రాయపాటి శ్రీనివాస్ : అధ్యక్షా, సంబంధిత మంత్రి గారి సబ్జెక్టు కాబట్టి అడుగుతున్నాను.

MR. CHAIRMAN: Don't take it like that.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లీ) : అధ్యక్షా, శ్రీనివాస్ గారు అడిగేది మంత్రి గారికి సంబంధించిన సబ్జెక్టే. మంత్రి గారు మరల మాకు దొరకరు.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య (నామినేటెడ్) : అధ్యక్షా, జనరల్‌గా, షుగర్ ఇండస్ట్రీ మీద..

MR. CHAIRMAN: With regard to Vizianagaram only.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, జనరల్‌గా షుగర్ ఇండస్ట్రీ ఉద్యోగుల వేజ్ రివిజన్ కోసం కమిటీని వేశారు.

MR. CHAIRMAN: Don't make it a discussion. If it is relevant, it will be answered.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, వేజ్ రివిజన్ కమిటీలో భీమ్ సింగ్ ఫ్యాక్టరీకి సంబంధించిన ఉద్యోగులు కూడా ఉన్నారు. గతంలో వేజ్ కమిటీని వేశారు. కమిటీ రిపోర్టు కూడా ప్రభుత్వానికి వచ్చింది కాని ఇంతవరకు ఎటువంటి చర్య తీసుకోలేదు. కమిటీ రిపోర్టు ప్రకారం షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగుల వేతనాలను పెంచలేదు. ఇంతవరకు కమిటీ రిపోర్టును అమలు పరచలేదు. ఎప్పటిలోపు అమలు చేస్తారని అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : (రాధాకృష్ణయ్యను ఉద్దేశించి) భీమ్ సింగ్ ఫ్యాక్టరీని ప్రయివేటీకరణ చేస్తారా లేదా? అని అడిగిన దానికి లేదని మంత్రి గారు సమాధానం చెప్పారు. మీరు వేరే దానికి లింక్ చేస్తున్నారు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా,

MR. CHAIRMAN: I am not allowing anybody. Only relevant questions can be raised.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, మంత్రి గారు మరల మాకు దొరకరు.

మిస్టర్ ఛైర్మన్ : నేను ఏర్పాటు చేస్తాను. Madam, is always ready and is kind towards Lady Legislators.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, ఇప్పటికే ఒక కమిటీ ఉంది.

MR. CHAIRMAN: Please do not mix up that. భీం సింగ్ ఫ్యాక్టరీకి సంబంధించి మాత్రమే అనుమతిస్తాను. I will allow any question on Bhim Singh Factory only. If you are prepared, please put your supplementary.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : అధ్యక్షా, అక్కడున్న ఉద్యోగులకు కూడా వేజ్ రివిజన్‌తో సంబంధం ఉంది. భీమ్ సింగ్ ఫ్యాక్టరీ ఉద్యోగులకు జీతాలు పెంచాల్సిన అవసరం ఉంది. కనీసం ఆ ఫ్యాక్టరీ ఉద్యోగులకు వేతనాల్ని ఎప్పుడు సవరిస్తారో తెలియచేయమని కోరుతున్నాను.

శ్రీమతి డి.కె. అరుణ : అధ్యక్షా, వేతనాలను పెంచే ప్రతిపాదనను వేజ్ కమిటీ సిఫారసు చేసింది. ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. తొందరలోనే దీనిపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : రామారావు గారూ.. మంత్రి గారు చెప్పిన సమాధానాన్ని విన్నారా? ఆన్సర్ వినరు.

శ్రీ వాసిరెడ్డి వరద రామారావు : అధ్యక్షా, నేను మంత్రి గారు చెప్పిన సమాధానాన్ని విన్నాను. ప్రభుత్వ పరిశీలనలో ఉంది. తొందరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పడం జరిగింది.

Q No. 44 (4255)

MR. CHAIRMAN: LCQ No. 4255 is postponed at the request of the Member.

## REDUCTION OF ELEMENTARY SCHOOLS

Q. No. 45 (4207)

SRI GIDUGU RUDRA RAJU (EAST GODAVARI)

Will the Minister for Minorities Welfare, Primary Education, SSA & Libraries be pleased to state:

a) Whether it is a fact that the Government has proposed to reduce elementary schools by following the rule of one school within 1 kilometre radius; and

b) If so, number of schools proposed to be reduced in the State and particularly in East Godavari District and the reasons thereon?

MINISTER FOR MINORITIES WELFARE, PRIMARY EDUCATION, SSA & LIBRARIES (SRI MOHD. AHMADULLA SYED)

a) No, Sir.

b) Does not arise.

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, ప్రాథమిక విద్యను బలోపేతం చేయాల్సిన అవసరం చాలా ఉంది. సర్వేలో ఉన్నటువంటి విధి,విధానాల ద్వారా మండల స్థాయిలో సర్వేను నిర్వహించి, ఒక కిలోమీటరు పరిధిలో ఉన్నటువంటి పాఠశాలన్నింటిని మదింపు చేసే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి ఉందని మా దగ్గర సమాచారం ఉంది. మంత్రి గారు లేదని అంటున్నారు. ఇప్పటివరకు అటువంటి సర్వే ఏమైనా నిర్వహించారా? నిర్వహిస్తే దాని యొక్క పరిస్థితి ఏమిటి? అదే విధంగా, పార్లమెంటులో విద్యా హక్కు చట్టం చేసిన సందర్భంలో పాఠశాలలను తగ్గించడమనేది భావ్యం కాదు. తూర్పు గోదావరి జిల్లాలో దాదాపు 4వేల పైగా ప్రాథమిక పాఠశాలలున్నాయి. ఇప్పుడు ఈ విధంగా చేయడం వల్ల ఈ పాఠశాలలన్నీ చాలా వరకు తగ్గి పోయే అవకాశం ఉంది కాబట్టి ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్న నేపథ్యంలో ఇటువంటి సర్వే ఏదైనా చేపట్టారా? చేపడితే, దాని యొక్క వివరాలను తెలియజేయమని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ మహ్మద్ అహమదుల్లా సయ్యద్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన దానికి సంబంధించి అటువంటి సర్వే ఏమీ చేయలేదు. అటువంటి ఆలోచన ప్రభుత్వానికి లేదు. ఎక్కడైనా తీసివేస్తున్నట్లు సభ్యులకు సమాచారం ఉంటే ఆ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే తప్పకుండా తగిన చర్య తీసుకోవడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, కిలోమీటరు పరిధిలో ఉన్న పాఠశాలలను మదింపు చేసే ఆలోచన లేదని మంత్రి గారు చెప్పిన సమాధానం వాస్తవమైనది కాదు. మదింపు చేయడానికి తగిన ప్రక్రియ జరుగుతోంది. మాణిక్యవరప్రసాదరావు గారిని అడిగితే వారు చెబుతారు. తీసివేస్తున్నామంటే మేము కూడా సహకరిస్తాం. ఎక్కడ తీసివేయవచ్చో, ఎక్కడ అవసరం ఉందనే విషయాల మీద మేము కూడా సహకరిస్తాం. ఈ విధంగా చెప్పడం ఏమిటి?

మిస్టర్ ఛైర్మన్ : అటువంటిది ఏదైనా ఉంటే ప్రభుత్వ దృష్టికి తీసుకురమ్మని చెప్పారు కదా!

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, మేము కూడా సహకరిస్తాం కదా! ఉన్న పాఠశాలలను తీసివేస్తే మరల పాఠశాలను అక్కడ పెట్టడం చాలా కష్టం. ఎక్కడైతే అవసరం లేదో వాటి గురించి మేము కూడా తెలియజేస్తాం.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, కిలోమీటరు పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలలను మదింపు చేయడం లేదని చెబుతున్నారు బాగానే ఉంది. జీరో విద్యార్థులున్న పాఠశాలలు, ఐదుగురు విద్యార్థులున్న పాఠశాలలు, పది మంది విద్యార్థులున్న పాఠశాలలను మూసివేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా?

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి : అధ్యక్షా, తూర్పు గోదావరి జిల్లాలో డ్రాప్ అవుట్ రేటు 56 శాతం ఉంది. 56 శాతం ఉన్నటువంటి డ్రాప్ అవుట్ రేటును తగ్గించడానికి ప్రత్యామ్నాయంగా క్రొత్త పాఠశాలలను నిర్మించే అవకాశం ఉందా? ఎందుకంటే, గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువగా ఏజెన్సీ ఏరియాలో చాలా మంది పిల్లలు పాఠశాలలకు రాకుండా పాఠశాలలకు దూరంగా ఉంటారు. పాఠశాలలకు దూరంగా ఉన్న పిల్లలకు ప్రత్యామ్నాయ పాఠశాలలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏమైనా ఉందా అని అడుగుతున్నాను. ఎందుకంటే, రాష్ట్రంలో ఎక్కడా లేనటువంటి రీతిగా 56 శాతం డ్రాప్ అవుట్ తూర్పు గోదావరి జిల్లాలో ఉంది కాబట్టి ఆవాస ప్రాంతాలలో, ఏజెన్సీ ఏరియాలో తప్పనిసరిగా క్రొత్తగా పాఠశాలలను ఏర్పాటుచేసే ప్రతిపాదన లేకపోతే డ్రాప్ అవుట్లు ఇంకా పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి ప్రత్యామ్నాయ పాఠశాలలను ప్రతిపాదిస్తున్నారా అని అడుగుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులనాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా,..

మిస్టర్ ఛైర్మన్ : ముగ్గురు ఉపాధ్యాయ ఎం.ఎల్.సీలుంటే ముగ్గురు మాట్లాడానికి ప్రయత్నిస్తారు. నాకు అర్థం కాదు. శ్రీనివాసునాయుడు గారూ, please put your supplementary.

శ్రీ గాదె శ్రీనివాసునాయుడు : అధ్యక్షా, వై.యస్.ఆర్ మాధ్యమిక విద్యా మిషన్ క్రింద ప్రతి మండల కేంద్రంలో కూడా మోడల్ హైస్కూళ్లను ప్రతిపాదించారు. సర్వశిక్షా అభియాన్‌లో కూడా ఇంగ్లీషు మీడియం స్కూళ్లకు సంబంధించి పంచాయతీ స్థాయిలో మోడల్ ప్రాథమిక పాఠశాలలను ప్రతిపాదించే అవకాశం ఉందా అని అడుగుతున్నాను.

ఉ. 10.50

శ్రీ మహమ్మద్ అహ్మదుల్లా సయ్యద్ : రైట్ టు ఎడ్యుకేషన్ యాక్టు ప్రస్తుతం అమలులో ఉన్నది. దానికి గాను వెబ్‌సైట్ లో ఈ నెల 15 వ తారీఖు లోపల ఏవైనా సూచనలు ఉంటే చెప్పవలసిందిగా కోరుతున్నాము. ఒకవేళ, పాఠశాలలలో ఒకరుగానీ, పదిమందిగానీ విద్యార్థులు ఉన్నట్లయితే వారికి తప్పనిసరిగా విద్యను అందించుటకు గాను, రైట్ టు ఎడ్యుకేషన్ యాక్టును తీసుకురావడం జరిగింది. దాని ద్వారా స్కూలులో కావలసిన అవసరాలను తీర్చడానికి ప్రయత్నం చేస్తున్నాము. గౌరవ సభ్యులు ఎక్కడైనా

స్కూళ్లను తీసివేస్తున్న సంఘటనలు మా దృష్టికి తీసుకువచ్చినట్లయితే, అందుకు సంబంధించి ఏవైనా సూచనలు చేసినట్లయితే వాటిని కూడా పరిగణనలోకి తీసుకొని తగు చర్యలు తీసుకుంటాము.

## MISSAPPROPRIATION IN PALEMVAGU PROJECT

Q No. 46 (4414)

SRI BALASANI LAXMINARAYANA (MAHABOOBNAGAR), SRI POTLA NAGESWAR RAO (KHAMMAM), SRI AREKALA NARSA REDDY (NIZAMABAD)

Will the Minister for Major & Medium Irrigation be pleased to state:

a) Whether it is a fact that Palemvagu Project in Venkatapuram Mandal, Khammam District has breached two times at the same place in 2007 and 2008;
b) the action taken against the concerned engineers and contractors for inferior quality of work;
c) If so, the details of the amount spent so far on the said project; and
d) the time by which the repairs to the said project will be completed?

MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAKSHMAIAH)

a) Yes, Sir. The breach occurred two times in 2006 & 2008 in gorge portion.
b) The breach occurred due to flash flood and peculiar type of geological formation and not due to inferior quality of work. Hence no action is warranted against the Engineers and the Agency.
c) The cumulative expenditure upto 5/10 is Rs.69.365 Crores.
d) The work is under progress and scheduled for completion by June, 2011.

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ : అధ్యక్షా, గిరిజన ప్రాంతమైనటువంటి భద్రాచలం నియోజకవర్గంలో వెంకటాపురం మండలంలో పదివేల ఎకరాలు ఆయకట్టుకోసం 2004 సం.లో వై.యస్. రాజశేఖర రెడ్డిగారు ఈ ప్రాజెక్టును మధ్యతరహా ప్రాజెక్టుకింద తీసుకోవడం జరిగింది. ఆ రోజు నాకున్నటువంటి సమాచారం ప్రకారం సుమారు రూ. 50 కోట్లకు టెండర్లు పిలవడం జరిగింది. గతంలో డిజైను విషయమై స్పిల్ వే పెట్టి నాలుగు గేట్లు పెట్టమని కాంట్రాక్టరుకు చెప్పడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ : ఇదంతా అందరికీ తెలుసు, మీ సప్లిమెంటరీ ప్రశ్న ఏమిటి?

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ : అధ్యక్షా, కాంట్రాక్టరు 75శాతం తక్కువకు ఇచ్చిన తరువాత ప్రభుత్వం దానిని మార్చి మట్టిగడ్డకు ఇచ్చింది. 2006 అగస్టు నాలుగవ తేదీన గట్టు తెగింది. మళ్లీ 2008 సం.లో పూర్తి చేశాక, అగస్టు 4 మళ్లీ గండి పడింది. అంటే పుట్టినరోజు చేసుకుందా ప్రాజెక్టు? అకస్మికంగా వరదలు రావడం వల్ల అని మంత్రిగారు సమాధానం చెబుతున్నారు. అంటే వరదలు ముందుగా మనకు చెప్పి వస్తాయా? వరదలు ముందుగా ప్రభుత్వానికి చెబుతాయా? లేక ఇరిగేషన్ మంత్రిగారిని చెబుతాయా? ప్రాజెక్టులు కట్టేది ఎందుకు? ఆకస్మికంగా, ఉధృతంగా వరదలు వస్తాయనే కదా! మొన్న శ్రీశైలం కు 25 లక్షల క్యూసెక్కులు వరదనీరు వచ్చింది. శ్రీశైలం ప్రాజెక్టు కొట్టుకుపోయిందా? ప్రాజెక్టు విషయమై నిపుణుల కమిటీని కూడా

వేయడం జరిగింది. మళ్లీ ఇప్పుడు అదే కాంట్రాక్టరుకు రూ.100 కోట్లకు నామినేషన్ మీద ఇవ్వడం జరిగింది. రెండు సార్లు ప్రాజెక్టు గట్టు తెగితే దానికి సంబంధించిన ఇంజనీర్లమీద యాక్షన్ తీసుకోకుండా, కాంట్రాక్టరును బ్లాక్ లిస్టులో పెట్టకుండా అదే కాంట్రాక్టరుకు టెండరు పిలవకుండా రూ.100 కోట్ల రూపాయల పనులను నామినేషన్ పద్ధతిలో ఎలా ఇస్తారు? ప్రాజెక్టు రూ.50 కోట్లు అయితే రూ.150 కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారు. ప్రభుత్వం గుత్తేదార్లకు దోచిపెడుతోంది. సంబంధింత కాంట్రాక్టరు మీద, అధికారులమీద చర్యలు తీసుకున్నారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు : అధ్యక్షా, ముందు డిజైను ప్రకారం గేట్లు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందా? లేదా? తరువాత మార్చి దానిని మట్టి కట్టద్వారా ఎందుకు పోశారు? మట్టికట్ట రెండుసార్లు కొట్టుకుపోయిన మాట వాస్తవమని ఒప్పుకున్నారు. మళ్లీ ఇప్పుడు గేట్లు పెట్టడానికి ప్రాజెక్టు కాస్ట్ రూ. 60 కోట్లు అయితే వంద కోట్లు రూ.లు గేట్లకోసం ఖర్చుపెడుతున్నారు. అంటే ప్రాజెక్టు రూ. 60 కోట్లయితే, గేట్లు పెట్టడానికి రూ. 100 కోట్లు ఇస్తున్నారా, లేదా? ప్రభుత్వం కాంట్రాక్టర్లకు ఈ ప్రభుత్వం దోచి పెడుతున్నదా లేదా అనే విషయాన్ని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : గౌరవ సభ్యులు రెండు సార్లు గండి పడడం గురించి ఆవేదన వ్యక్తం చేశారు. మొదటిసారి 2006 అగస్టు 4న ఉదయం 4గం . ప్రాంతంలో గండి పడింది. అప్పుడు అది నిర్మాణంలో ఉన్న కట్ట. నిర్మాణం పూర్తి కాలేదు. రెండవసారి నిర్మాణం 136,138 మీటర్ల ఎత్తు వరకు పెంచవలసిన నేపధ్యంలో నిర్మాణ సంస్థ 126 మీటర్ల వరకే కట్టడం జరిగింది. అంటే ఈ కట్ట నిర్మాణం, జలాశయ నిర్మాణం పూర్తి స్థాయిలో కాబడలేదు. అప్పుడు వచ్చిన అకస్మిక వర్షాలకు కట్ట పూర్తి కాలేదు, కట్టమీదనుండి నీళ్లు పోవడం జరిగింది. నిర్మాణ సంస్థ వర్షాలు రాకముందే పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి చెయ్యలేదు కాబట్టి తక్కువ ఎత్తు ఉన్న కట్టమీద నుండి నీళ్లు పోవడం వల్ల వాగు ఉన్న పోర్షన్‌లో గండి పడిన మాట వాస్తవం . దీనికి బాధ్యత నిర్మాణ సంస్థదిగానే ప్రభుత్వం గుర్తించి, మళ్లీ దాన్ని స్వంత ఖర్చుతో పూర్తి చేయవలసిన బాధ్యతను తిరిగి ఆ నిర్మాణ సంస్థకే ఒప్పందాలమేరకు అప్పగించడం జరిగింది. ఇందులో ఎవరికీ అభ్యంతరం లేదు. అయితే, దీనిని పూర్తి చేసే ముందు థర్డ్‌పార్టీ క్వాలిటీ కంట్రోల్ గురించి కూడా రీజినల్ ఇంజనీరింగ్ కాలేజీ ఎన్ఐటి గా పరిగణించబడుతున్న సంస్థనుండి క్వాలిటీ విషయంలో కూడా దీనిమీద అధ్యయనం చేయించి, వారి సూచనల మేరకు కట్ట నిర్మాణం కొనసాగింది. కట్ట నిర్మాణం కొనసాగిన తరువాత 2008 మేలో పూర్తిస్థాయి కట్ట నిర్మాణం చేపట్టినప్పటికీ మే లో 126.1 మీటర్ల దగ్గర నీళ్లు నిలిచిన నేపధ్యంలో, దాదాపు 72 రోజులు నీరు ఉన్న నేపధ్యంలో కూడా ప్రమాదం జరగలేదు. దురదృష్టవశాత్తు అగస్టు నాలుగవ తేదీ కంటే ముందే అధిక వర్షంవల్ల 50 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహం వరకే గత కొన్ని సంవత్సరాలుగా ఉన్న రికార్డులను అధిగమించి 86 వేల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చే రీతిలో ఆ రెండు గంటలు వర్షం పడినప్పుడు గండి పడిన మాట వాస్తవం. అదే రోజు, అదే సమయంలో దురదృష్టం అక్కడ వర్షం పడింది. వాస్తవాలు చర్చించుకోవాల్సిన అవసరం ఉన్నది. ఆ రోజు గండి పడినప్పుడు – క్వాలిటీ విషయంలో దెబ్బతిన్నదా? లేక, అధిక వర్షం వచ్చి 50వేల క్యూసెక్కుల కోసం నిర్మించబడిన కట్ట 86వేల క్యూసెక్కులు వచ్చినందుకు గట్టు పోవడం జరిగిందా? లేకపోతే ఫౌండేషన్ విషయమై దెబ్బతిన్నదా అనే మూడు విషయాలపై ఎక్స్‌పర్ట్ కమిటీని వెయ్యడం జరిగింది. Prof. E. Saibaba of J.N.T.U., Dr G.K. Vishwanath, Dr M. Raghavulu, Geological Survey of India and Dr Y. Lavkush, who is now working as Advisor to Government. వీటిని కూలంకషంగా పరిశీలించాలని, నివేదికను ఇవ్వాలని నలుగురు సభ్యులతో ఎక్స్‌పర్ట్ కమిటీని వెయ్యడం జరిగింది. వారు ఒక సంవత్సర కాలం

అధ్యయనం చేసిన తరువాత ఈ ప్రాంతంలో క్వాలిటీ విషయంలో సమస్య లేదని, కాకపోతే 50వేల క్యూసెక్కులు అంచనా గల ప్రాజెక్టు, 86 వేల క్యూసెక్కుల ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చిన నేపథ్యంలో ఆ ప్రవాహానికి తట్టుకోలేదని, దాంతోపాటు ఈ ప్రాంతంలో రాకీ పోర్షన్ లోపభూయిష్టంగా ఉందని, దానిని అధ్యయనం చేయాల్సిన అవసరం ఉన్నదని నివేదికను ఇచ్చారు. ఈ రిపోర్టు ప్రకారం అటు ఇంజనీర్లది గానీ, లేకుంటే నిర్మాణ సంస్థలది గానీ బాధ్యత లేదనే విషయాన్ని ఎక్స్‌పర్ట్ కమిటీ తెలియచేసింది. మరో విషయానికి వస్తే – మొదట గేట్ల నిర్మాణం విషయంలో గానీ, తరువాత దానిని మార్చిన విషయమై గానీ, నిర్మాణ సంస్థకోసం చేసింది కాదు, అనేది ప్రభుత్వపరంగా చాలా స్పష్టంగా బాధ్యతాయుతమైన మంత్రిగా ఈ వేదిక ద్వారా చెబుతున్నాను.

ఉ. 11.00

ఇంజనీరింగ్ డివిజన్ ఉంది. డిజైన్ డివిజన్ ఉంది. దీనికి ప్రత్యామ్నాయం ఆలోచిస్తున్న నేపథ్యంలో ఈ రాష్ట్రంలో ఉన్న డిజైన్ సంస్థ సిడబ్ల్యుసి తర్వాత గుర్తింపు పొందిన సంస్థగా ఉందని గుర్తు చేస్తున్నాను. అంతమాత్రం చేత పొరబాట్లు జరిగాయా లేదా అన్నది పక్కన పెడదాం. కాని సాంకేతిక అధ్యయనం చేశాక ఈ డిజైన్ డిపార్టుమెంటు నిర్ణయం మేరకు మార్చడం జరిగిందని నేను స్పష్టంగా చెబుతున్నాను. ఇలా మార్చడం వల్ల నిర్మాణ సంస్థకు ఇంకా కొంత ఎక్కువ ఖర్చే జరిగిందని నేను గణాంకాలతో సహా ఉంచగలనని తెలియజేస్తున్నాను. ఇది ఒక అంశం.

రెండవది, ఎప్పుడైతే 50 వేల క్యూసెక్కుల కంటే ప్రవాహం 80 వేల క్యూసెక్కులకు పెరిగేలా ఆ రోజు వర్షపాతం రికార్డు అయిందో దాని వల్ల నిర్మించవలసిన రిజర్వాయరు 50 వేల కంటే ఎక్కువగా 90 వేల క్యూసెక్కుల వరకూ నిర్మించవలసిన అవసరం ఏర్పడిన నేపథ్యంలో అదనంగా స్పిల్‌వే మరో 40 వేల క్యూసెక్కుల వరకూ నిర్మించాల్సిన అవకాశం ప్రభుత్వం తీసుకుని, దీనికి టెండర్లు ఇచ్చి 17.98% లెస్‌గా ఈ నిర్మాణ సంస్థను కొనసాగించాలని దీని బాధ్యత గతంలో పూర్తి స్థాయిలో నిర్మాణం చేపట్టకపోయినపుడు ఆ బాధ్యత వారిదే కాబట్టి, ఆ గార్జి పోర్షనులో కట్ట నిర్మాణం కూడా వారికే అప్పజెప్పిన నేపథ్యంలో అదే రేట్లకు తక్కువగా ఇచ్చిన నేపథ్యంలో ఈ పని వారికి అప్పగించబడింది. ఇవీ వాస్తవాలు అధ్యక్షా.

ఇక ఈ ఐదారు సంవత్సరాలలో కొన్ని రికార్డ్సు మనం చూస్తున్నాము. గతంలో కంటే ఎక్కువ అవుతున్నవి. ఉదాహరణకి, గోదావరిలో అత్యంత తక్కువ ప్రవాహం ఎన్నడూ లేదు. ఒక వైపు ఇలా వుంటే, రెండవ వైపు 2006-07 లో సైక్లోన్ వచ్చినపుడు దివి సీమలో అత్యంత ఎక్కువ వర్షపాతం కేవలం 4 గంటల సమయంలో పడి, ప్రమాదం జరగడం ఒకటి. అదే విధంగా తెలుగుగంగలో గాని, కె.సి.కెనాల్‌లో గాని గత సంవత్సరంలో శ్రీశైలం ప్రాజెక్టులో వచ్చిన వరద ప్రవాహం అంతకు ముందు నమోదు అయిన రికార్డు అయిన దాని కంటె ఎక్కువ అని మనం గమనించాలి. ఇందులో ప్రభుత్వపరంగా ఎటువంటి దోపిడీ కార్యక్రమం లేదు. రాజకీయ కోణంలో దోపిడీ అంటూ ఆపాదిస్తే అది మంచిది కాదు. ఇక సాంకేతిక కారణాలు. తప్పు జరిగింది. వాస్తవమే. కాని అధ్యయనం చేసి పునరావృతం కాకుండా చేయాలి. ఈ రోజు కర్నూలు పట్టణంలో, నంద్యాలలో వచ్చిన వరద గత కాలం కంటే ఎక్కువ కాబట్టి కరకట్టల నిర్మాణం, ఫ్లడ్ ప్రొటెక్షన్ నిర్మాణం గాని కొత్త నియమ నిబంధనల కనుగుణంగా కట్టే పరిస్థితిలో ఉన్నాం. అలాగే గోదావరిలో 1986 లో వచ్చిన 36 లక్షల క్యూసెక్కుల కంటే ఆ వరద ప్రవాహం తట్టుకునేలా కరకట్టల నిర్మాణం కూడా అదే స్థాయిలో చేయాలని, మొత్తం గోదావరి ప్రాంతంలో చేపడుతున్నామని తెలియజేస్తున్నాం.

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ : అధ్యక్షా, మంత్రిగారు కథ అంతా చెప్పి తప్పు జరిగిన మాట వాస్తవం అన్నారు. డైరెక్టుగా ఒప్పుకుంటే బాగుండేది. సభ్యులు కూడా విన్నారు. నేను అనేది ఏమిటంటే, టెండరుకు ముందు ఏ డిజైన్ అయితే వుందో దానిని కాంట్రాక్టరు టెండరు తీసుకున్న తర్వాత మార్చిన మాట వ్వాసవమేనని మీరు ఒప్పుకున్నారు. ఇంజనీరింగు వాళ్లే ఒప్పుకున్నారని మీరు చెప్పారు. డిజైన్ మార్చేరు. మట్టి కట్ట ఎట్లా మార్చేరండీ? నిపుణుల కమిటీ ఏం చెప్పారండీ ? సేమ్‌గా పోర్షనులో మళ్లీ స్పిల్ వే కట్టి 4 గేట్లు పెట్టమని ఇచ్చారు. అంతకు ముందు కూడా అదే వుంది కదండి. మరే అదే ఇంజనీరింగు వాళ్లు 2004 లో ఉన్నవాళ్లు, 2005 లో ఉన్నవాళ్లు టెండర్సు తీసుకున్న తర్వాత ఎందుకు మార్చేరు మట్టి కట్టకు? కాంట్రాక్టరుకు లాభం చేకూర్చడానికి కాదా? దీనిలో దోపిడీ జరగలేదా అని నేను డైరెక్టుగా అడుగుతున్నాను. దోపిడీ జరగలేదని అంటున్నారు. మరి కాంట్రాక్టరు డిజైన్‌ను మార్చాల్సిన అవసరం ఏమొచ్చింది?

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : నేను ఒప్పుకున్న విషయం మీరు సరిగా అర్థం చేసుకోలేదు. ఇది జరిగింది వాస్తవం అన్నాను. నేను మొదటే క్లారిఫై చేశాను.

(సభ్యులు శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ నుంచి అభ్యంతరాలు)

మిస్టర్ ఛైర్మన్ : నేను అలా చేయను. కావాలంటే మీరు నోటీసివ్వండి. అలా చేస్తాను. Please take your seat.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఇది సాంకేతికపరమైన విషయం. సాంకేతిక కోణంలో ఉన్న వ్యవస్థలో తీసుకున్న నిర్ణయం. దీని వల్ల నిర్మాణ సంస్థకు లాభం జరగలేదు. ఎక్కువ ఖర్చు అయిందని స్పష్టంగా తెలియజేశాను. మొదట ఈ ఆల్టర్‌నేట్ ప్రతిపాదనలో అన్‌గేటెడ్ స్పిల్‌వే వల్ల ఇంకా ఎక్కువ ఖర్చు పెట్టుకున్న వాస్తవాన్ని కూడా నేను ధృవీకరించాను. అటువంటి సందర్భంలో దోపిడీ చేసినట్లు గాని, నిర్మాణ సంస్థకు లాభం చేసినట్లు గాని ఆరోపించడం సత్యదూరం.

(శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ నుంచి అంతరాయం)

MR. CHAIRMAN: You come with a motion. I will allow discussion. సప్లిమెంటరీ క్వశ్చన్ వేయమంటే 15 నిమిషాలు తీసుకున్నారు. Please take your seat.

<u>ప్రాథమిక విద్యపై విచారణ</u>

ప్రశ్న నెం. 47 (4145)

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య

గౌరవనీయులైన అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం, ప్రాథమిక విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. రాష్ట్రంలో ప్రాథమిక విద్యపై సరియైన పర్యవేక్షణ లేదన్న విషయం వాస్తవమేనా;

ఆ. ప్రాథమిక విద్యను పర్యవేక్షించడం కోసం ఉద్దేశించిన మండల్ రిసోర్స్ పర్సన్స్ వ్యవస్థను రద్దు చేసేందుకు ప్రతిపాదన వున్న విషయం కూడా వాస్తవమేనా?

ఇ. అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం, ప్రాథమిక విద్యా శాఖ మంత్రి ( శ్రీ మహ్మద్ అహ్మదుల్లా సయ్యద్) :

అ. లేదండీ.
ఆ. లేదండీ.
ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : రాష్ట్రంలో ప్రాథమిక విద్యపై సరైన పర్యవేక్షణ లేదా అంటే లేదండి అన్నారు మంత్రి గారు. పర్యవేక్షణ కొరకు ప్రతి మండలంలో ఎంఇవోలను ఏర్పాటు చేయడం జరిగింది, అలాగే రిసోర్సు పర్సన్సు ఉన్నారు. ఈ ఎంఇవోలు ప్రతి నెలా ఇన్ని స్కూల్సు ఇన్స్‌పెక్ట్ చేయాలన్న నిబంధన ఏదైనా వుందా లేదా? ఆ నిబంధనల ప్రకారం ఎంఇవోలు వెళ్లి ఇన్స్‌పెక్షన్ రిపోర్టులేవైనా సబ్మిట్ చేశారా లేదా? అలాగే ప్రతి గ్రామంలో మారుమూల గ్రామాలతో సహా టీచర్సు అక్కడ నివాసం ఉండటం లేదు. ఇది చాలా అన్యాయంగా వుంది. ఆ గ్రామాలలో వారు నివసించేలా చేయాలని మనవి.

శ్రీ మహమ్మద్ అహ్మదుల్లా సయ్యద్ : అధ్యక్షా, ప్రతి జిల్లాలో వున్న డిఇవోలు ప్రాథమిక విద్య విషయంలో మానిటరింగ్ చేస్తూ, నాణ్యతా ప్రమాణాలు తగ్గకుండా చూస్తారు. ప్రతి డిఇవోకి డైట్ నుంచి ప్రిన్సిపల్ మరియు ఒక స్టాఫ్ మెంబర్ సహాయకులుగా వుంటారు. ఎంఇవోలు మండల స్థాయిలో వున్న ప్రైమరీ స్కూల్సును పర్యవేక్షించడం చేస్తారు. ఎంఇవోలకు సహాయకులుగా 3 ఎంఆర్‌పిలు వుంటారు. ఇంతేకాకుండా ఎస్ఎస్ఎ ద్వారా ఎలిమెంటరీ ఎడ్యుకేషన్‌ను ఇంప్రూవ్ చేయడానికి డిస్ట్రిక్ట్ లెవెల్లో ఒక ప్రాజెక్టు ఆఫీసర్, సెక్టోరియల్ ఆఫీసర్సు వుంటారు. వీరు టీచర్సుకి, హెడ్ మాస్టరుకు మరియు ఎంఇవోలకు సపోర్టు చేస్తారు. ఇంతేకాకుండా ఎస్ఎస్ఎ వారి స్టేట్ ప్రాజెక్టు ఆఫీసు, రాష్ట్రంలోని ప్రాథమిక విద్యను పూర్తి స్థాయిలో పర్యవేక్షిస్తుంది. దీని కొరకై స్టేట్ లెవెల్ మానిటరింగ్ టీమ్‌లు వుంటాయి.

ఈ మధ్యనే నేను తిరుపతికి పోయాను అధ్యక్షా. ఎస్ఎస్ఎ నుంచి ఒక మానిటరింగ్ కమిటీ పెట్టారు. తిరుపతిలో అనెక్స్‌పెక్టెడ్‌గా ఆ స్కూలుకు పోయి చూసినపుడు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, హెడ్మాస్టరు, వార్డు మెంబరు అక్కడ మీటింగు పెట్టుకున్నారు. : ఎట్లా వుందని నేను అడిగేను. మానిటరింగ్ కమిటీ పెట్టాక బ్రహ్మాండంగా వుందన్నారు. మా పిల్లలు బాగా చదువుతున్నారని తల్లిదండ్రులు చెప్పేరు. అదే విధంగా ఎస్ఎస్ఎ ద్వారా ఎకడమిక్ మానిటరింగ్ కమిటీ పెట్టాము. ఆ కమిటీ పర్యవేక్షణ చేస్తోంది. ప్రైమరీ ఎడ్యుకేషన్‌ను ఇంప్రూవ్ చేయడానికి విశ్వ ప్రయత్నం చేస్తున్నాం అధ్యక్షా.

ఉ.11.10

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య : నాకు వచ్చిన సమాచారం ప్రకారం దాదాపు 60 శాతం స్కూళ్లల్లో పనిచేసే టీచర్లు వారిని పోస్ట్ చేసిన గ్రామాల్లో నివసించడం లేదని, వారు పనిచేసే స్కూల్స్ ఉన్న ప్రాంతాల్లోనే వారు నివసించే విదంగా ప్రభుత్వం గట్టిగా చర్యలు తీసుకొంటుందా? లేదా? టీచర్లు హెడ్ క్వార్టర్స్‌లో నివసించేట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ అహ్మదుల్లా సయ్యద్: గౌరవ సభ్యులు చెప్పిన విషయంలో సమాచారం తెప్పించుకొని అటువంటిదేమైనా ఉంటే చర్యలు తీసుకొంటాము.

<u>విజయవాడ దుర్గాలయం రోడ్డు రక్షణ</u>

ప్రశ్న నెం. 48 (4324)

48

ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
12వ సమావేశం

ప్రశ్న నెం. 4324 (48)

సర్వశ్రీ
చిగురుపాటి వరప్రసాద్,
కె. ఎస్. లక్ష్మణరావు,
ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) విజయవాడలోని ఇంద్ర కీలాద్రి కొండపై దుర్గగుడి రోడ్డును పరిరక్షించడానికి రిటైనింగు వాల్‌ను నిర్మించిన విషయం వాస్తవమేనా ;

బి) నిర్మించిన కొద్ది రోజులలోనే అట్టి రిటైనింగ్ వాల్‌కు పగుళ్ళు ఏర్పడిన విషయం కూడా వాస్తవమేనా ;

సి) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి ?

దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ గాదె వెంకటరెడ్డి)

<u>సమాధానం</u>

ఎ) అవునండీ.

బి) అవునండీ. నిర్మాణ గడువు కాలంలో ఎడతెరపి లేకుండా వర్షం కురియడం వల్ల నిర్మాణాన్ని వ్యత్యాసాలతో పూర్తి చేయడం కారణంగా సెగ్మెంటల్ బ్లాకులలో కొన్ని పగుళ్ళు దృష్టికి వచ్చాయి.

సి) దేవాలయ అధికారులు శ్రీ మాధవ్, రిటైర్డు ప్రొఫెసరు ఐఐటి, ప్రొఫెసరు ఎమరిటస్ జెఎన్‌టియు, హైదరాబాదు వారి నుండి నిపుణుల అభిప్రాయాన్ని కోరారు. ఆయన 05-06-2010 తేదీన స్థలాన్ని తనిఖీ చేసారు. పలకం బ్లాకులలోని పగుళ్ల విధానాన్ని అధ్యయనం చేసిన తరువాత, రిటైనింగ్ వాల్ ధృడంగా వుందని అభిప్రాయపడి, పగుళ్ళకు కొన్ని ప్రత్యోపాయ చర్యలను సూచించారు.

--2--

-2-

రాష్ట్రంలోని ప్రధాన, ముఖ్యమైన ఆలయాల కట్టడాల నిర్మాణ పటిష్టతను అధ్యయనం చేయటానికి 31.5.2010 తేదీ గల జిఓఆర్‌టినెం. 796 ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంకేతిక సలహా కమిటీ కూడా 19-6-2010 తేదీన పై పనిని తనిఖీ చేసింది. తగిన ప్రత్యోపాయ చర్యలను సూచించటానికి గోడ ధృడత్వానికి తదుపరి సమగ్రంగా అధ్యయనం చేయాలని సూచించింది. అంతేకాక శ్రీ మాధవ్, రిటైర్డు ప్రొఫెసరు ఐఐటి, ప్రొఫెసరు ఎమిరిటస్, జెఎన్‌టియు, హైదరాబాదు సూచించిన ప్రత్యోపాయ చర్యలను అమలు పరచవలసిందిగా కూడా సూచించింది. ప్రత్యోపాయ చర్యలను ప్రారంభించేందుకు చర్య తీసుకోవడమవుతున్నది. ఇది పురోగతిలో వుంది.

(పై సమాధానం గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రిగారి ఆమోదం పొందింది.)

రెవిన్యూ (దేవాదాయ.IV) శాఖ,

యు.ఓ.నోట్.నెం. 30060/దేవాదాయ.IV/2010-2, తేది: 09-07-2010.

శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు : అధ్యక్షా, 2008వ సంవత్సరంలో ఇంద్రకీలాద్రి పర్వతంపై తొక్కిసలాట జరిగింది. ఈ ఇంద్రకీలాద్రీపైన ఉన్న ఘాట్ రోడ్డుని విస్తరించాలన్న ఉద్ధేశ్యంతో రీటేనింగ్ వాల్‌ని నిర్మించారు. అయితే ,ఈ రీటేనింగ్ వాల్ నిర్మాణం సక్రమంగా జరగలేదు. దీనికి గాను సుమారు నాలుగు కోట్ల రూపాయలను ఖర్చు చేస్తే, దాంట్లో అవినీతి జరిగింది. క్యూరింగ్ సక్రమంగా జరగలేదు. ఇటుకలు బీట్లు ఇచ్చాయి. ఈ విషయాన్ని ఐ.ఐ.టి. ప్రొఫెసర్ గారు కూడా చెప్పారు. ఈ వారంలో అక్కడకు బిట్స్ పిలానికి సంబంధించిన ఒక సాంకేతిక బృందం వచ్చింది. వారు కూడా ఈ వాల్స్ చాలా ప్రమాదకరంగా ఉన్నట్లు చెప్పినట్లు పేపర్స్‌లో వార్తలు వచ్చాయి. ఈ ఇంద్రకీలాద్రి విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉంది. ఆది ఎప్పుడైనా పడిపోయే అవకాశం ఉందని విజయవాడలో అందరూ ఆందోళన చెందుతున్నారు. మంత్రి గారు మరిన్ని జాగ్రత చర్యలు గైకొని, బిట్స్ పిలానీ కమిటీ ఏమి చెప్పిందో కూడా పరిశీలించి, ఆ రీటేనింగ్ వాల్ పడిపోకుండా ఉండడానికి, భద్రతా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి : అధ్యక్షా, ఈ రీటేనింగ్ వాల్ విషయంలో.. మాధవ్ అనే అతనుఐ.ఐ.టి. మద్రాస్‌కి చెందిన వారు. ఆయన 5.6.2010న విజిట్ చేసి ఇన్స్‌పెక్ట్ చేశారు. ఆయన స్టేట్‌మెంట్ ఒకసారి తమరికి చదివి వినిపిస్తాను. No threat to

మిస్టర్ ఛైర్మన్ : తెలుగులో సారాంశం చెప్పండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి : అధ్యక్షా, దేవాలాయాల్లో ఎక్కడెక్కడైతే పగుళ్లు ఉన్నాయో వాటిని పరిశీలించడానికి జి.ఓ. నెం. 796 ప్రకారం ఎక్స్‌పర్ట్ కమిటీ వేశాము. ఈ కమిటిని మన డిపార్ట్‌మెంట్ వారితో కాకుండా, ఎక్స్‌పర్ట్ ఇంజనీర్స్‌తో వేశాము. వారు వచ్చి ఇన్స్‌పెక్షన్ చేస్తున్నారు. థర్డ్ పార్టీ ఇన్స్‌పెక్షన్‌గా బిట్స్ పిలాని వారికి రెఫర్ చేయడం జరిగింది. వారు చెప్పినదానిపై ఏమైనా ఉంటే తప్పకుండా చేస్తామని మనవి చేస్తున్నాను. ఏమి చేయాలి, ఎలా చేయాలన్న సజెషన్స్ వచ్చినప్పుడు, వాటిని కూడా తప్పకుండా పరిశీలిస్తాము. దుర్గా మల్లేశ్వరీ స్వామి దేవస్థానానికి సంబంధించిన రీటేనింగ్ వాల్ భద్రత విషయంలో తప్పకుండా అన్ని చర్యలు తీసుకొంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ చిగురుపాటి వరప్రసాద్ : అధ్యక్షా, దేవాలయల మరమ్మతుల కోసం ఏవైనా చిన్న చిన్న లోపాలు ఉంటే సవరించడానికి ఎక్సపర్ట్ కమిటి వేసిన పర్పస్ వేరు. ఈ రీటేనింగ్ వాల్ వల్ల ప్రమాదం జరిగితే అది ఊహించడానికి కూడా కష్టమౌతుంది. విజయవాడకు సంబంధించిన ప్రజా ప్రతినిధిగా నేను మంత్రి గార్ని కోరేదేమంటే, ఆ ఒక్క ఎక్స్‌పర్ట్ కమిటి చెప్పిన దానిని బేస్ చేసుకొనే కాకుండా, మరో థర్డ్ పార్టీ అంటే అక్కడ లోకల్‌గా ఉన్న కొంత మంది ఎక్స్‌పర్ట్స్‌ని ఇన్‌వాల్వు చేసి, ప్రజా ప్రతినిధుల సంతృప్తి మేరకు రీటేనింగ్ వాల్‌ని మీరు నిర్మించాలి. ఈ రీటేనింగ్ వాల్ పడిపోతే ఎంత ప్రమాదం జరుగుతుందో ఊహించడమే కష్టమౌతుంది. ఆక్కడి ప్రజల్లో ఎంతో భయం ఉంది. ఈ రీటేనింగ్ వాల్ విషయాన్ని మంత్రి గారు ప్రత్యేక శ్రద్ధతో తీసుకొని ప్రత్యేక కార్యక్రమంగా భావించి చేయాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : కమిటీ విజిట్ చేసినప్పుడు, లోకల్‌గా ఉన్న ప్రజాప్రతినిధులు, ఎక్స్‌పర్ట్స్‌ని పిలిచి మాట్లాడారా?

శ్రీ గాదె వెంకటరెడ్డి : ఇ.ఓ.లు ఎక్స్‌పర్ట్స్ అంతా వచ్చారు.

మిస్టర్ ఛైర్మన్ : అప్పుడు వెళ్లరు. ఇక్కడకు వచ్చి చెపుతారు. (గౌరవ సభ్యులనుద్దేంచి)

శ్రీ చిగురపాటి వరప్రసాద్ : మమ్మల్ని ఎవర్నీ పిలువలేదండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి : ఒక్క విషయం.

MR. CHAIRMAN : Ehen a public notice been issued, the Public Representatives should take personal interest. అక్కడ కూడా కమిటిలో కలిసి మాట్లాడి రావాలని చెపుతున్నాను. మన దగ్గర ఉన్న సూచనలను ఆక్కడ చెప్పి, ఇక్కడకు వచ్చి మిగతా వాటి విషయాలు మాట్లాడాలని చెపుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి : రీటేనింగ్ వాల్‌కి పగుళ్లు ఉన్నాయి, దెబ్బతింటుందని పేపర్స్‌లో వచ్చాయి. దాన్ని ఆధారంగా చేసుకొని దేవాదాయ శాఖ ఎక్స్‌పర్ట్ కమిటిని వేసింది. ఈ ఎక్స్‌పర్ట్ కమిటి ఏదో తూతూ మంత్రంగా చేసింది కాదు. వారికి పర్పస్ ఇచ్చాము. మాదవ్ అని టెంపుల్ కన్సల్‌టెంట్‌ని మద్రాసు నుండి పిలిపించాము. ఆయన no thereat అని చెప్పారు. కమిటి కూడా నిర్ధారించింది. ఎక్కడైతే దేవాలయాలకు పగుళ్లు ఉన్నాయో, ధ్వజస్థంబాలు పడిపోతున్నాయో, దెబ్బతింటున్నాయోఅన్నీ పరిశీలించడానికి ఈ కమిటి ఉంది. వీరు దాదాపు 27 టెంటపుల్స్‌ని ఇన్స్‌పెక్ట్ చేశారు. ప్రజా ప్రతినిధులకు చెప్ప లేదు, చెప్ప లేదంటే, it is purely a technical affair, ఇదంతా టెక్నికల్ సబ్జెక్ట్. నాకు టెక్నికల్‌గా ఏమీ తెలియదు. దేనితో కట్టారు, ఎలా కట్టారు, ఏమి మెటిరియల్ ఉపయోగించారు వంటివి నేను చేయలేను, మనం చేయలేము. కాబట్టి, నేనేమంటున్నానంటే any representation పిలాని కమిటి వస్తున్నది. మీరు చెప్పినదంతా పిలాని కమిటి వారికి పంపిస్తాను. ప్రజా ప్రతిదిధిగా మీరు చెప్పేవి చెప్పండి, మాకు పంపించండి. మా ఇ.ఓ.కి చెప్పండి. మా కమీషనర్ గార్కి పంపించండి. తప్పకుండా వాటిని కూడా ఎగ్జామిన్ చేసి, వారు కూడా తప్పు అంటే we have no hesitation to say yes. అంత వరకు నేను చెప్పగలను. పబ్లిక్ రిప్రజంటేషన్, టెక్నికల్‌కి there is lot of difference ఉందన్న మాట మీరు దృష్టిలో ఉంచుకోవాలి. మీ సలహాలను తీసుకోరాదని నేను చెప్పడం లేదు. మీరు సలహాలను పంపించండి. వాటిని తీసుకొంటాము. ప్రతి వారికి మేము కమ్యునికేట్ చేయాలంటే Public statement ఎక్స్‌పర్ట్ కమిటి వస్తొందని పేపర్ స్టేట్‌మెంట్ ఉంది. కాబట్టి it is the duty of the public representative to go and represent whatever

## మద్యం దుకాణాల కేటాయింపులో రిజర్వేషన్లు

ప్రశ్న నెం .49 (4172)

49

ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు
12వ సమావేశం

ప్రశ్న నెం. 4172 (49) — శ్రీ జూపూడి ప్రభాకరరావు, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) గ్యాస్, పెట్రోలు డీలర్‌షిప్‌లు, అంగన్‌వాడీ కేంద్రాల యొక్క కేటాయింపుల విషయంలో అనుసరిస్తున్నట్లుగానే, ప్రభుత్వ పరిధి క్రింద ఎస్‌సి., ఎస్‌టి., కేటగిరీల ప్రజలకు మద్యం దుకాణాల కేటాయింపులో రిజర్వేషన్లను అమలుపరచాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా ;

బి) అయితే, వాటికి గల కారణాలేమిటి ?

ముఖ్యమంత్రిగారి తరఫున పంచాయతీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ బొత్స సత్యనారాయణ)

సమాధానం

ఎ) లేదండీ.

బి) బహిరంగ వేలం ద్వారా మద్యం దుకాణాలను లీజుకు ఇవ్వడం ప్రభుత్వ విధానంగా వుంది. అందుచేత వేలం పాటలలో వీలైనంత ఎక్కువ మంది పాల్గొనాలని ప్రభుత్వం యోచిస్తుంది.

(పై సమాధానం గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి ఆమోదం పొందింది.)

రెవెన్యూ శాఖ, యు.ఓ.నోట్.నెం. 30444/అబ్కారి.II(2)/2010-1, తేది: -7-2010.

ఉ. 11.20

శ్రీ జూపూడి ప్రభాకర్ రావు : అధ్యక్షా, సోనియాగాంధీ గారు, మన్మోహన్ గారు తీసుకున్న ఒక వినూత్నమైన పాలసీ ప్రకారం ఈ దేశంలో ప్రైవేటు సెక్టార్లలో కూడా రిజర్వేషన్లను ఇంప్లిమెంటేషన్ చెయ్యండి. అమెరికాలో ఉన్న విధంగా Affirmative Council ను ఇక్కడ కూడా తయారు చెయ్యాలని, ఈ సిస్టంలో కూడా అంగన్‌వాడీ టీచర్లను కానీ, లేకపోతే fair price shopsలో కానీ, పెట్రోలు బంక్స్‌లో కానీ వీటన్నింటిలో ప్రభుత్వం దళితులకు, బలహీనవర్గాలకు న్యాయం చేయడం కోసం ఒక పాలసీగా తీసుకుని చేస్తున్నది అలాంటి విధానాన్ని రూ.7,000 కోట్లు లిక్కర్ షాపుల ఆక్షన్ ద్వారా వచ్చిన ఈ సొమ్ములో దళితులే ఎక్కువగా

తాగుతున్నారు. ఈ షాపులను వారు నివసించే ప్రాంతాలలో ఎక్కువగా పెడుతున్నారు. నేను దీనికి వ్యక్తిగతంగా వ్యతిరేకినే అయినప్పటికీ కూడా ఈ సంపద దళితులు సృష్టించిన సంపద, ఇది రాష్ట్రానికి ఎక్కువగా పెడుతోంది. ఆ కుటుంబాలు ఎదగడం కోసం కొంతైనా ప్రభుత్వం ఆలోచన చెయ్యాలని నేను మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. రెండవ ప్రశ్నకు సమాధానంగా బహిరంగ వేలం ద్వారా దీనిని చేస్తున్నాము కాబట్టి, ఇవ్వలేము అంటున్నారు. బహిరంగ వేలం ద్వారా చేస్తున్నారు కాబట్టే ఇవ్వమని నేను అడుగుతున్నాను. నేను ఎందుకు అడుగుతున్నానంటే ఈ బహిరంగ వేలంలో పాల్గొనే శక్తి దళితులకు ఉండదు కాబట్టి, ఆ శక్తిని ఇచ్చి ఈ కుటుంబాల వారు ఎదగడం కోసం ఆలోచన చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బొత్సా సత్యనారాయణ : గౌరవ సభ్యులు శ్రీ జూపూడి ప్రభాకర రావు రెండు విషయాలు చెప్పారు. ప్రభుత్వ విధానం ద్వారా వచ్చే అంగన్‌వాడీ టీచర్లు కానీ, లేదు మిగతావాటికి ఏ విధంగా రిజర్వేషన్లు పెట్టారో, అదే విధంగా దీనికి కూడా రిజర్వేషన్ పెడితే బాగుంటుందని వారు సూచన ఇచ్చారు. అవన్నీ కూడా వాళ్ల అప్లికేషన్లు పెట్టుకుంటే వాటిని స్క్రూటినీ చేసి, వాటిని నామినేషన్ల ప్రకారం ఇవ్వడం జరుగుతుంది. ఇప్పుడు ఓపెన్ ఆక్షన్ ఇచ్చాము. ఇంతకు ముందు ఆ విధానం ఉండేది. ప్రభుత్వం కూడా ఈ పాలసీలో నచ్చి ఎవరైతే ముందుకు వచ్చారో, వారికి ఇచ్చి, నచ్చని వాళ్లు తీసుకోకుండా ఉండే పరిస్థితి ఉండేది. ఇప్పుడు అలా కాకుండా పారదర్శకంగా ఆక్షన్ పెట్టి, అందులో ఎవరైతే ఎక్కువగా పాల్గొంటారో వారికి ఇచ్చే విధానం ఉంది. ఇక రెండవ విషయానికి వచ్చేటప్పటికి, ఈ ఆక్షన్ విధానంలో రిజర్వేషన్లు పెడితే బాగుంటుందని అన్నారు, ఇప్పటికి రెండు సంవత్సరాలు అయిపోయింది. ఒక వేళ ఆక్షన్ పెట్టినట్లయితే, ఎస్.సి., ఎస్.టి.లు వచ్చి ఈ ఆక్షన్‌లో పాల్గొనాలి అనేటటువంటి విధానం పెట్టాలని మీ ఆలోచన అయితే, దానిని త్వరలోనే పరిశీలిస్తాము.

## <u>ఆర్ అండ్ బిలో వర్క్ ఛార్జ్డ్ ఉద్యోగులు</u>

ప్రశ్న నెం. 50 (4434)

శ్రీ చేరుపల్లి సీతారాములు;

గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రెగ్యులరు ప్రాతిపదికన వర్క్ ఛార్జ్డ్ ఉద్యోగులను నియమించేందుకు చీఫ్ ఇంజనీరు (పరిపాలన) 2010, ఏప్రిల్లో ప్రతిపాదనలు పంపిన విషయం వాస్తవమేనా; అయితే, ఆ వివరాలేమిటి;

ఆ) అయితే, వర్క్ ఛార్జ్డ్ సిబ్బందిని విలీనం చేసేందుకు ఇప్పటికే తీసుకున్న చర్య ఏమిటి, తీసుకోవాలని ప్రతిపాదించిన చర్య ఏమిటి?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య):

అ) అవునండీ. వివరణను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ) ఈ ప్రతిపాదనను చురుకుగా పరిశీలించడం జరుగుతున్నది.

**STATEMENT ON LCQ.NO.4434 GIVEN NOTICE BY SRI CHERUPALLY SEETHA RAMULU, MLC**

| Sl. No. | Cadres with RPS 2005 scale of pay | Working strength | Additional Requirement | Required Permanent Cadre Strength |
|---|---|---|---|---|
| 1 | Care Taker (Rs. 4370-9775) | 16 | -1 | 15 |
| 2 | Carpenters (TM Gr.III Rs. 4260-9520; Gr.II Rs. 4370-9775; Gr.I Rs. 4825-10845; Sp Gr Rs. 5200-11715) | 18 | -2 | 16 |
| 3 | Cleaner (Rs. 3850-8600) | 70 | -48 | 22 |
| 4 | Divers(Floating Plant) | | 10 | 10 |
| 5 | Electrician Gr.II Rs. 4260-9520; Gr.I 4370-9775) | 73 | 210 | 283 |
| 6 | Fitters(Gr.II Rs.4260-9520;Gr.I 4370-9775) | 214 | 39 | 253 |
| 7 | Flood Gate Operators(Rs.4370-9775) | 21 | 15 | 36 |
| 8 | Gardener(Rs. 3950-8815) | 6 | -2 | 4 |
| 9 | Generator Operator (Rs. 4370-9775) | 10 | 5 | 15 |
| 10 | Gauge Readers | 3 | -2 | 1 |
| 11 | H.V. Drivers (Rs. 5200-11715) | 162 | -132 | 30 |
| 12 | Head Mazdoor(Rs. 3950-8815) | 498 | -258 | 240 |
| 13 | Helpers (Gr.II Rs. 3850-8600; Gr. I Rs. 4050-9050) | 853 | 162 | 1015 |
| 14 | L. V. Drivers (Rs. 4595-10285) | 545 | -227 | 318 |
| 15 | Lab Assistant (Techl. Rs. 4370-9775) | | 3 | 3 |
| 16 | Lab Attendant (Rs. 3950-8815) | 34 | -4 | 30 |
| 17 | Lascars(Rs. 3850-8600) | 4024 | 7816 | 11840 |
| 18 | Launch Drivers (Rs. 4825-10845) | | 2 | 2 |
| 19 | Line Inspector (Rs. 5200-11715) | 7 | | 7 |
| 20 | Line Men (Rs. 4825-10845) | 20 | 14 | 34 |
| 21 | Mali(Rs. 3850-8600) | 39 | -15 | 24 |
| 22 | Man Mazdoor (Rs. 3850-8600) | 1819 | -60 | 1759 |
| 23 | Mason (Gr. III Rs. 4370-9775; Gr. II Rs.4825-10845; Gr. I Rs.5200-11715) | 7 | 12 | 19 |
| 24 | Mechanics (Gr.III Rs. 4370-9775; Gr. II Rs. 4825-10845; Gr. I Rs. 5200-11715; Spl Gr. Rs. 6195-13945) | 12 | 17 | 29 |
| 25 | Operator (Gr.V Rs. 3950-8815; Gr.IV Rs. 4370-9775; Gr. III Rs. 4595 -10285; Gr.II 4825-10845;Gr.I 5200-11715; Spl. Gr. Rs. 6195-13945) | 296 | -139 | 157 |
| 26 | Pump Operators (Gr. V Rs. 3950-8815; Gr.IV Rs. 4370-9775; Gr. III Rs. 4595-10285; Gr.II 4825-10845; Gr.I 5200-11715; Spl Gr. Rs. 6195-13945) | 68 | 78 | 146 |
| 27 | Sweeper (Rs. 3850-8600) | 147 | 31 | 178 |
| 28 | Watchman (Rs. 3850-8600) | 675 | 200 | 875 |
| 29 | Water Supply Line Men (Rs. 3850-8600) | 32 | 40 | 72 |
| 30 | Wireless Operators (Rs. 4370-9775) | 18 | 5 | 23 |
| 31 | Wireless Messengers (Rs. 3950-8815) | 5 | 3 | 8 |
| 32 | Wiremen (Gr.II Rs. 4260-9520, Gr. I 4370-9775) | 35 | 52 | 87 |
| 33 | Women Mazdoor (Rs. 3850-8600) | 445 | -125 | 320 |
| 34 | Work Inspectors (Gr.IV Rs. 4370-9775; Gr.III Rs. 4825-10845; Gr. II Rs. 5200-11715; Gr. I Rs. 6195-13945) | 1534 | 1205 | 2739 |
| | TOTAL | 11706 | 8904 | 20610 |
| | Working Strength | | 11706 | |
| | Additional Requirement | | 8904 | |
| | Required Permanent Cadre Strength | | 20610 | |

PONNALA LAXMAIAH
Minister for Major & Medium Irrigation

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఈ వర్క్ ఛార్జ్‌డ్ ఉద్యోగులకు సంబంధించి మంత్రిగారు చురుకుగా పరిశీలిస్తున్నామని చెప్పారు. చురుకుగా పరిశీలించడం అంటే, ఎన్ని సంవత్సరాలు చురుకుగా పరిశీలిస్తారో చెప్పాలని తమరి ద్వారా అడుగుతున్నాను. ఎందుకంటే, దీనిమీద ఇప్పటికి 4 కమిటీలు వేశారు. అవి 1979లో ఐ.జె. నాయుడు కమిటీ, 1985లో రాఘవన్ కమిటీ, 1996లో కొండలరావు కమిటీ, 1997లో సుబ్బరామిరెడ్డి కమిటీ. అంటే, 30 సంవత్సరముల నుంచి కమిటీలు వేసి, ఈ వర్క్ ఛార్జ్‌డ్ ఉద్యోగులను పర్మినెంట్ చెయ్యండి, ఇవి అవసరం అని రిపోర్టులు కూడా ఇచ్చాయి. అంటే, నాలుగు కమిటీలు వేసి, 30 సంవత్సరాలు అయినా, లక్ష మంది ఉన్న ఉద్యోగులు 14 వేలకు వచ్చారు. 30 సంవత్సరాలు అయినా కూడా ఇంకా చురుకుగా పరిశీలిస్తామని అనడం న్యాయమా? ఇప్పటికైనా తక్షణం ఈ ఉద్యోగులను రెగ్యులరైజ్ చెయ్యడానికి తీసుకుంటున్నటువంటి చర్యలు ఏమిటి? పైగా ఇంజనీర్ – ఇన్ – చీఫ్ రెహమాన్ గారు ఏప్రెల్ 15వ తేదీనాడు ఒక రెకమండేషన్ కూడా చేయడం జరిగింది, దాని ఉద్దేశ్యం ఏమిటో మంత్రిగారు సభకు తెలియచెయ్యాలని ఈ సందర్భంగా కోరుతున్నాము. 2007లో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక పిటీషన్ ఇస్తే, ఖచ్చితంగా వర్క్ ఛార్జ్‌డ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని, తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు, అది నిజమా, కాదా. ఇన్ని కారణాలు ఉన్నాయి కాబట్టి ఎప్పటిలోగా ఈ ఉద్యోగస్తులను రెగ్యులరైజ్ చేస్తారో మంత్రిగారు స్పష్టమైన హామీ ఇవ్వాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఈ ఉద్యోగస్తుల విషయంలో చాలా సంవత్సరాల నుంచి కూడా కేడర్ స్ట్రెంగ్థ్ ఫిక్స్ చేయకుండా, ఉన్నవాళ్ళతోనే ఉద్యోగాలు చేయించడం ఒకటి, ఆ తరువాత మిగతా ఉద్యోగస్తులకు ఏ విధమైన బెనిఫిషరీస్ ఉన్నాయో, అవన్నీ వీళ్ళకి కూడా ఉన్నాయి. కానీ, క్రొత్త రిక్రూట్‌మెంట్ విషయంలో ఇబ్బందులు ఎదురు అయినాయి. దీంట్లో 86 కేటగిరీలలో వర్క్ ఛార్జ్‌డ్ సీట్లు ఉన్నాయి. ఇవి చదవాలంటే చాలా కష్టం. ఈ 86 కేటగిరీలలో ప్రస్తుతం సుమారు 67 కేటగిరీలలోనే పనిచేస్తున్నారు. వీటన్నింటిని అవసరాన్ని గుర్తించడానికి అనుగుణంగా చెయ్యాలన్న ఉద్దేశ్యంతో ఇంజనీర్ – ఇన్ – చీఫ్ స్థాయిలో ఒక ప్రతిపాదన ప్రభుత్వానికి వచ్చింది. దానిలో 34 కేటగిరీలలో వీళ్ళందరూ ఉండాలని, తరువాత బ్యాలన్స్ ఉద్యోగులను దాదాపు 9,000 వరకు మళ్లీ తీసుకోవాలని, వీళ్ళని పర్మినెంట్ చేయాలన్న ప్రతిపాదన ఈ మధ్యనే ప్రభుత్వం దృష్టికి వచ్చింది. గౌరవ సభ్యులు చెప్పిన విషయం వాస్తవం. వీళ్ళను రెగ్యులరైజ్ చేయడం తప్పనిసరిగా త్వరలోనే జరుగుతుంది. సభ్యులు ఊహించిన దానికంటే ముందుగానే చేద్దామన్న ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం ఉంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : మేము 30 ఏళ్ల నుంచి ఊహిస్తూనే ఉన్నాము...

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఏప్రియల్ 15న మాత్రమే ఈ ప్రతిపాదన వచ్చింది. ఈ 34 కేటగిరీలను పరిశీలిస్తున్నాము. త్వరలోనే వీటిని పూర్తిచేస్తామనే సదుద్దేశ్యంతోనే ప్రభుత్వం ఉంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : త్వరలో అంటే ఎప్పుడు సార్? ఆరు నెలలకా, మూడు నెలలకా, లేకపోతే రేపు అని గోడమీద వ్రాసుకోమంటారా...

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : మీరు రేపు అని గోడ మీద వ్రాసుకునే అవసరం లేకుండా, ఆరు మాసాలు అని చెప్పే అవసరం లేకుండా మేము చేస్తాము.

MR. CHAIRMAN : Now, the House is adjourned for tea break for fifteen minutes.

(The House then adjourned for Tea Break for 15 minutes at 11.26 a.m.).

ఉ.12.00

( టీ విరామానంతరం సభ తిరిగి మ.12.02 ని. లకు ప్రారంభమయింది )

( గౌరవాధ్యక్షులు అధ్యక్షస్థానంలో ఉన్నారు )

ప్రకటన

శాసనసభ ఆమోదించిన ప్రభుత్వ బిల్లుల గురించి

I am to announce to the House that I have received the following message from the Hon'ble Speaker, Andhra Pradesh Legislative Assembly. In accordance with the Rules 1,2 and 3 of Rules of Procedure and Conduct of Business in the A.P. Legislative Assembly. I transmit a copy of each of the following Bills as passed by the A.P. Legislative Assembly on 12th July, 2010.

1. The Industrial Disputes (A.P Amendment) Bill, 2010) (L.A.Bill No.12 of 2010)

2. The Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2010 (L.A.Bill No.13 of 2010)

3. The Andhra Pradesh Registration of Horticulture Nurseries (Regulation) Bill, 2010 (L.A. Bill No.14 of 2010).

4. The Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amendment) Bill, 2010 (L.A.Bill No.18 of 2010).

The above Bills will be taken up to-morrow and the amendments will be received to-day up to 5-00 p.m.

Now, there is a resolution from the Government. I request the Hon'ble Chief Minister to move the Government Resolution.

తీర్మానం

చట్ట సభల్లో బి.సి.లకు, ముస్లింలకు 33 1/2 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయమై

శ్రీ కె . రోశయ్య : అధ్యక్షా, తమ అనుమతితో నేను ఈ తీర్మానాన్ని సభ ముందుంచుతున్నాను. సభ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను . Sir I beg to move:

**"This House unanimously revolves to recommend to Government of India for providing 33 1/3 % reservation for Backward Classes including Muslims in the constituencies of Andhra Pradesh Legislative Assembly and Lok Sabha and to bring necessary Amendment to the Constitution of India."**

అధ్యక్షా, శాసనసభలో 2008 లోనే ఇలాంటి తీర్మానాన్ని ప్రవేశపెట్టడం, ఆమోదించడం జరిగింది . మన సభ్యులు కూడా అందరూ ఏకాభిప్రాయం కలిగిన సందర్భం, ఇష్యూ కాబట్టి ఇక్కడకూడా తమ అనుమతితో తీర్మానం ప్రవేశపెట్టాలి. ఇది ప్రభుత్వ అభిమతమే కాకుండా అన్నిపక్షాల భావన ఒక్కటే . వెనుకబడిన వర్గాల వారికి, ముస్లిం మైనారిటీలకు కూడా చట్టసభలలో రిజర్వేషన్ కల్పించాలి . ఎడ్యుకేషనల్‌గా ఇతరత్రా సదుపాయాలు కల్పించడం మాత్రమే చాలదు . చట్టసభలకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఆలోచన నానాటికీ బలీయం అవుతోంది . దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం 33 1/3 వంతు అంటే మూడవభాగం చట్టసభలలో పార్లమెంటు గానీ, శాసనసభ గానీ, శాసనమండలిలో గానీ ఉండాలి, రిజర్వేషన్ ఈ వర్గాలవారికి కల్పించాలని కోరుతున్నాము . ఈ కోరిక కేంద్రప్రభుత్వం ఆమోదించడం మాత్రమే కాకుండా ,కేంద్రప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని సవరించాల్సిన అవసరం ఉంది . ఈ సభద్వారా, కేంద్రం ఆమోదించి, భారత రాజ్యాంగాన్ని ఆ మేరకు సవరించాలని కోరుతూ, ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టాను . దానిపైన భిన్నాభిప్రాయాలు ఉండవు కాబట్టి సభ ఏకగ్రీవంగా ఆమోదించాలని ప్రార్థిస్తున్నాను .

మిస్టర్ ఛైర్మన్ ః 2011 సం. వరకు బి.సి. జనగణన చేయాలని పోయినసారి ఒక తీర్మానం వచ్చింది. గత నెల ఢిల్లీ వెళ్లినపుడు ఆంధ్రప్రదేశ్ ఎగువసభ చాలా ఆదర్శప్రాయంగా ఉందని చాలా మంది అనడం జరిగింది . అసెంబ్లీలో ఇచ్చారు . ఇక్కడకూడా పెడుతున్నారా అన్నపుడు, వెంటనే తమరు ముందుకువచ్చి second chamber should not be a secondary chamber అనే ఉద్దేశ్యంతో తెచ్చారు. అందుకు ప్రభుత్వానికి, ముఖ్యంగా, ముఖ్యమంత్రిగారికి మరొకసారి ధన్యవాదాలు చెబుతూ, ఎగువసభ ప్రాధాన్యత నిలిపినందుకు సభ్యులందరి తరఫున ప్రత్యేకించి లీడరాఫ్ ద హౌస్‌గా వారిని ధన్యవాదాలు స్వీకరించాలని కోరుతున్నాను .

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, నిన్న, అంతకుముందు ఎడ్జర్నమెంట్ మోషన్స్ ఇచ్చి, తమరు చెప్పినట్లుగా బిసిల తాలూకు ఎన్యూమరేషన్ చేయాలని , బిసి రిజర్వేషన్ ఏర్పాటుచేయాలనే దానిపైన రేయిజ్ చేయడం జరిగింది . దానిపై ప్రభుత్వం ముందుకు వచ్చినందుకు ముఖ్యమంత్రిగారికి ధన్య వాదాలు తెలుపుతున్నాను . ముఖ్యమంత్రిగారు నాయకత్వం వహించి , కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తేవడానికి కావలసిన చర్యలు తీసుకుని, చట్టసభలలో, పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలో 33 1/3 శాతం రిజర్వేషన్ బిసిలకు ఇచ్చేనిమిత్తం తగినచర్యలు తీసుకోవడంలో ముఖ్యమంత్రిగారు నాయకత్వం వహించాలని కోరుతున్నాను .

శ్రీ దాచూరి రామిరెడ్డి ః అధ్యక్షా, ముఖ్యమంత్రిగారిని అభినందిస్తూ, ఉదయం జరిగిన వాయిదా తీర్మానం చర్చలలో ఒకమాట చెప్పారు . ముఖ్యమంత్రిగారు, విద్యాశాఖ మంత్రిగారు ఆ రెండు అంశాల మీద చర్చిస్తారని అన్నారు . దయచేసి ఆ ఇద్దరూ ఉన్నారు కాబట్టి టైం ఫిక్స్‌చేసి చెప్పాలని కోరుతున్నాను .

MR.CHAIRMAN: Resolution moved. The question is that

**"This House unanimously revolves to recommend to Government of India for providing 33 1/3 % reservation for Backward Classes including Muslims in the constituencies of Andhra Pradesh Legislative Assembly and Lok Sabha and to bring necessary Amendment to the Constitution of India."**

The Government Resolution moved by the Hon'ble Chief Minister is before the House.

(PAUSE)

Then the House unanimously adopted the Resolution nemcon

(Claps from the Treasury Benches)

Now, presentation of Petitions.

మ.12.10

<u>అర్జీల సమర్పణ</u>

డా. మసాల పద్మజ (అసెంబ్లీ) ః అనంతపురం జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు సంబంధించి రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను పాటించడం లేదు. దీంతో ఉద్యోగులకు పదోన్నతులు లభించక వారికి అన్యాయం జరుగుతోంది. కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి న్యాయం చేయాల్సిందిగా వారు కోరుతూ సమర్పించిన పిటిషన్‌ను తమకు పంపుతున్నాను.

( పిటిషన్‌ను పంపారు )

శ్రీ జల్లి విల్సన్ (అసెంబ్లీ) ః అధ్యక్షా, నమస్కారం. 5 సంవత్సరాలు జైలు శిక్షను పూర్తి చేసుకున్న జీవిత ఖైదీలను ఆగస్టు 15వ తారీఖున అంటే మన స్వాతంత్ర్య దినోత్సవం నాడు విడుదల చేయమని తమరిని కోరుతున్నాము. తప్పు చేసిన ఫలితంగా జైలు జీవితం అనుభవిస్తున్న వారిని అంద రినీ శాశ్వతంగా నేరగాళ్లుగానే పరిగణించలేము. వారిలో పరివర్తన వస్తుంది. వారు జైలు జీవితం అనుభవించి బయటకు వచ్చిన తరువాత నేరాలు చేయడం స్థూలంగా జరగడంలేదు. గతంలో జీవిత ఖైదు అనుభవిస్తున్న ఖైదీలను విడుదల చేసిన మాదిరిగానే 338, 415 జిఒల ఆధారంగా 5 సంవత్సరాల శిక్ష అనుభవించిన వారిని మానవతా దృక్పథంతో ఆగస్టు 15వ తేదీ నాడు విడుదల చేయడానికి అంగీకరించవలసిందిగా కోరుతున్నాము. పై జిఒల ప్రకారం 20 నెలల రెమిషన్‌ను మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాను.

( పిటిషన్‌ను పంపారు )

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ ః అధ్యక్షా, కృష్ణా జిల్లా పెద్దపారుపూడి మండలం లోని వెంట్రప్రగడ గ్రామానికి చెందిన కుమారి జయలక్ష్మి అనే జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన టైలరింగ్ టీచర్ పెట్టుకున్న పిటీషన్‌ను తగుచర్య నిమిత్తం మీకు ఇస్తున్నాను.

( పిటిషన్‌ను పంపారు )

శ్రీ ఎన్. రాజలింగం (అసెంబ్లీ) ః సర్, నేను 1981లో రాజకీయాలలోకి వచ్చాను.

MR. CHAIRMAN: Mr. Rajalingam I am not allowing. You tell about the petition.

శ్రీ ఎన్. రాజలింగం ః నేను ఎంఎల్‌సిగా ఎన్నికైనప్పటి నుండి నా నియోజకవర్గానికి ప్రక్క నియోజకవర్గం కలిపి జనగాం ఒక్క నియోజకవర్గంగా మారింది.

MR.CHAIRMAN: Mr. Rajalingam, you give your petition and I will send it to the Petitions Committee.

శ్రీ ఎన్. రాజలింగం ః సర్, నాకు చాలా అన్యాయం జరిగింది, ఒక్క నిమిషం నేను చెప్పేది వినండి.

MR.CHAIRMAN: Nothing will go on record. Straight away I will send your petition to the Petitions Committee. Already, I have taken a decision and you appear before the Petitions Committee. I have got your point. Moreover, the subject is related to the Petitions Committee.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు ః సర్, మీరు ఆ స్థానంలో వున్నారు. మాకు వున్న ప్రజాస్వామ్య హక్కులను మీరు పరిరక్షించాలి. ఆయన తన హక్కులు కొన్ని హరించబడ్డాయనే అభిప్రాయం వెలిబుచ్చారు. ఒకసారి మీ ఛాంబర్‌లోకి పిలిపించి మాట్లాడి, అవసరమైతే గవర్నమెంటు అఫిషియల్స్‌ను పులప్ చేయించండి.

MR.CHAIRMAN: My chamber is always open to all the Members of the august House. I am also ready to talk with Mr. Rajalingam. Apart from this I straight away consider the petition and send it to the Petitions Committee. I have totally agreed with you.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు ః సర్, వారిచ్చే పిటిషన్‌ను తీసుకోండి.

MR.CHAIRMAN: I am here to protect your interests.

శ్రీ ఎన్. రాజలింగం ః సర్ నా దయనీయమైన పరిస్థితిని మీకు చెప్పుకోవాలి.

(శ్రీ ఎన్. రాజలింగం పిటిషన్‌ను పంపారు )

MR.CHAIRMAN: All the papers are deemed to have been laid on the Table of the House.

**సభా సమక్షంలో ఉంచిన పత్రం**

A copy of the G.O.Ms. No. 32, Law (C) Department, dated 01-04-2010 as required under Section 26 (2) of the Andhra Pradesh Advocates' Welfare Fund Act, 1987.

**కమిటీ నివేదిక సమర్పణ**

SRI K.YADAVA REDDY: Sir, I beg to present:

"A copy of the Report of the Study Committee on System of Departmentally related Standing Committees in Parliament and State Legislatures."

MR CHAIRMAN: Committee Report presented. Now, I will take up Government Bills.

శ్రీ కొంపల్లి యాదవ రెడ్డి (అసెంబ్లీ) : అధ్యక్షా, 13 మార్చి 2009 నాడు ఈ సభలో మన లీడర్ ఆఫ్ ది అపోజిషన్ గారు ఒక అంశాన్ని హౌజ్ దృష్టికి తీసుకొచ్చారు. దానికి అనుగుణంగా 16-4-2010 నాడు బులెటిన్ 18 ద్వారా గౌరవ ఛైర్మన్ గారి అధ్యక్షతన ఒక కమిటీని కాన్స్టిట్యూట్ చేసారు. ఆ కమిటీకి పార్లమెంటులోను, మరియు ఇతర రాష్ట్రాలలో వున్న సబ్జెక్ట్ రిలేటెడ్ స్టాండింగ్ కమిటీల గురించి చర్చించడానికి అప్పగించడం జరిగింది. కొంత సమయం స్పేర్ చేసి ఛైర్మన్ గారు స్వయంగా 2, 3 స్టేట్స్ తిరిగి అధ్యయనం చేయడం జరిగింది. ఆ కమిటీ రీసెంట్‌గా రిపోర్టును తయారు చేయడం జరిగింది. ఆ రిపోర్టును మీ ముందు వుంచుతున్నాను.

శ్రీ బి. చంగల్ రాయుడు : సర్, మాకు కాపీలు రాలేదు.

MR.CHAIRMAN: It is on the Table of the House.

**ప్రభుత్వబిల్లు - 2010, ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ సంస్థ (సవరణ) బిల్లు (కొనసాగింపు)**

శ్రీ సి. శిల్పామోహన్‌రెడ్డి : అధ్యక్షా, నిన్న సభలో చాలా మంది పెద్దలు మాట్లాడుతూ వివిధ అభిప్రాయాలను వ్యక్తపరచడం జరిగింది. వారి అభిప్రాయయాలకు తగినట్లుగా, ముఖ్యమంత్రి గారు వున్నపుడు వారి సలహాలూ, సూచనల మేరకు అందరూ పోదామని పెద్దలు దాడి వీరభద్రరావు గారు చెప్పడం వల్ల దీనిని ఈ రోజుకు వాయిదా వేయడం జరిగింది. నిన్న జరిగిన డిస్కషన్‌లో అన్ని విషయాలూ పూర్తిగా చెప్పడం జరిగింది. మరొకసారి నేను సభకు స్పష్టం చేయదలచుకున్నాను.

సెక్షన్ 4(1) క్రింద మొట్టమొదట మేము తీసుకొస్తున్న అమెండ్‌మెంట్‌లో ప్రభుత్వ శాఖల నామినక్లేచర్, అధికారుల డెజిగ్నేషన్స్‌లో వచ్చిన మార్పుల గురించి అమెండ్‌మెంట్ . సెక్షన్ 14లో ఆర్థిక పరిమితుల పెంపు వున్నది. ఇక్కడ వైస్ ఛైర్మన్‌కు, 1956లో ఈ బోర్డు ఏర్పడినపుడు రూ.3000 కంటే ఎక్కువ అమౌంట్‌ను వినియోగించేందుకు బోర్డు పర్మిషన్ తీసుకోవాలని వుండేది. అదే విధంగా బోర్డుకు రూ.15 లక్షల కంటే ఎక్కువ నిధులు కావాలనుకుంటే, గవర్నమెంటుకు వెళ్లవలసిన పరిస్థితి వుండేది. ఇటువంటి పరిస్థితులలో ఆర్థిక పరిమితుల పెంపు అధికారాన్ని కోరుతూ ఒక అమెండ్‌మెంట్ తీసుకొస్తున్నాము. ఇక సెక్షన్ 26లో ఎపిహెచ్‌బి ప్రోగ్రామ్ ప్రతులను శాసన సభలో ప్రతిసారి వుంచవలసి వస్తోంది. అటువంటి సెక్షన్‌ను తొలగించాలని కోరుతున్నాము. సెక్షన్ 29లో ప్రభుత్వం ఆమోదించిన పథకాలలో మార్పులు అన్నాము. ఏ పర్పస్‌కు అయితే ల్యాండ్ అక్విజిషన్ చేసామో, ఆ పర్పస్‌ను డీవియేట్ చేయకుండా, ఆ ఉద్దేశ్యాన్ని మార్చకుండా ప్రభుత్వం ఆమోదం తీసుకుని చేయాలని సెక్షన్ 29లో తెలియపరచడం జరిగింది.

సెక్షన్ 40కు సంబంధించి ప్రభుత్వ భూములను జాయింట్ వెంచర్ల నిమిత్తం బదలాయించినపుడు దాని సేల్ ప్రొసీడ్స్ ద్వారా వచ్చిన ఆదాయం నుంచి బోర్డు ఖర్చులను మినహాయించుకుని మిగిలిన మొత్తం క్వార్టర్లీ కన్‌సాలిడేటెడ్ ఫండ్‌లో జమ చేయడం గురించి పెట్టుకున్నాము. ఈ నిధులను వివిధ సంక్షేమ పథకాలకు వినియోగించడానికి ప్రభుత్వం ఆలోచిస్తుంది.

ఈ విధంగా అమెండ్‌మెంట్లను తీసుకురావడం జరిగింది. వీటిని గౌరవ సభ్యులు ఆలోచించి వారి అభిప్రాయాలను చెప్పడం జరిగింది ఆ అభిప్రాయాలకు అనుగుణంగా నిన్న వాయిదా వేసాము. తిరిగి ఈ రోజు చాలా మంది పెద్దలతో మాట్లాడడం జరిగింది. దయచేసి ఈ బిల్లును యాజిటీజ్ ఆమోదించాలని గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, ఇప్పటికే ప్రభుత్వ భూములను అమ్మడానికి ఎపిఐఐసి, అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీలు ఆ పనిలో వున్నాయి. ఇప్పుడు మరొక సంస్థకు అవకాశం ఇస్తున్నారు. ప్రజా ప్రయోజనాల నిమిత్తం పనిచేయవలసిన హౌజింగ్ బోర్డును తన ముఖ్య ఉద్దేశ్యాల నుంచి డైవర్ట్ చేయడం అభ్యంతరకరం. ప్రభుత్వ భూములు కాని ప్రైవేటు భూములు కాని సేకరించి అమ్మే విధానానికి అమెండ్‌మెంట్‌ను సూచించడం జరుగుతోంది. దానికి మా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాము. ఇన్‌కమ్ టాక్స్ కింద రూ.900 కోట్లు చెల్లించే పరిస్థితి వస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి గారు కేంద్ర ఆర్థిక మంత్రి గారితో మాట్లాడి, ఇది ప్రభుత్వానికి వచ్చే డబ్బు కాబట్టి, ప్రభుత్వానికి వచ్చే డబ్బుల మీద ఇన్‌కమ్ టాక్స్ విధించకుండా వుండేలా చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

మ. 12.20

అధ్యక్షా, దీనిని లోకల్ బాడీ క్రింద డిక్లేర్ చేయలేదు. కాబట్టి కేంద్ర ప్రభుత్వం హౌజింగ్ బోర్డ్‌ని లోకల్ బాడీగా డిక్లేర్ చేసే చర్యలు తీసుకుంటే సమస్య పరిష్కారం అవుతుంది. బిల్లు పెట్టాలంటే అమ్మే అధికారం, ఈ సంస్థని పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ క్రింద, బిఓటి క్రింద జాయింట్ వెంచర్‌లో ఇతర ప్రైవేట్ వారికి ఇచ్చి ప్రైవేటీకరణ చేసే రెండు క్లాజులు తొలగించి ఈ బిల్లు పెట్టాలని కోరుతున్నాను.

డా. కె. రోశయ్య: అధ్యక్షా, దీని మీద ఎవరికీ సందేహం ఉండనవసరం లేదు. జరిగిపోన దాని మీద ఒక అనామలీ ఏర్పడింది. ఇన్‌కమ్‌టాక్స్ లా క్రింద టాక్స్ వేస్తారు. రూ.1.00 కోటి, రూ.2.00 కోట్లయితే బిల్లుకి సంబంధించి అమెండ్‌మెంట్ అవసరం లేదు. కానీ చాలా ఎక్కువ మొత్తాన్ని ఇంపోజ్ చేసే కార్యక్రమాలు మొదలుపెట్టారు. కాబట్టి ఇది అవసరమయిందే. ఇదివరలో ఫలానా పిరియడ్‌అని కాదు. 2002–3వ సంవత్సరంలో కూడా రిసోర్సెస్ మోబిలైజ్ కోసం జరిగింది. భూములు అమ్మే విధానాన్ని కూడా ప్రభుత్వం పెట్టుకోవడం లేదు. మన దగ్గర ఉన్న భూములు అనేక చోట్ల అనేక జిల్లాల్లో అన్యాక్రాంతం అవుతున్న సందర్భాలు ఉన్నాయి. ప్రభుత్వం ఇదివరలో ఏడెనిమిది సంవత్సరాల క్రిందట నిర్ణయం తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడడం అవసరమని భూములను ప్రొటెక్ట్ చేయడం కోసం వాటిని కాపాడాలి, వీలుంటే ఫెన్సింగ్ వేయాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. రిసోర్సెస్ మొబిలైజేషన్‌కి కలిసి వస్తుందని గతంలో అలా చేయడం జరిగింది. ముందు ముందు ప్రొవిజన్ ఉంటే అమ్మడానికి అమలుచేస్తారేమో? అమ్మడం వాంఛనీయమైనది కాదు, అనివార్యమయితే చేయవలసి వస్తుంది. రెండు ఈ రోజు వెంటనే కేంద్ర ప్రభుత్వం ఇన్‌కమ్‌టాక్స్ శాఖ వారి డిమాండ్‌ని దృష్టిలో పెట్టుకొంటే, రాష్ట్ర ప్రభుత్వ ఇంట్రస్ట్‌ని కాపాడాలి. ఈ అమెండ్‌మెంట్ అవసరం. దయచేసి దీని మీద చర్చ అవసరం లేదు. సభ్యులందరూ కోఆపరేట్ చేసి ఆమోదిస్తే రూ.900 కోట్ల భారం పడకుండా రాష్ట్రాన్ని కొంత కాపాడగలము. జరిగిన కార్యక్రమాలను కూడా మనం చట్టబద్ధం చేసినట్లవుతుంది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావుః రోశయ్యగారు మాట్లాడిన తరువాత నాలాంటి వారు ఏది పడితే అది మాట్లాడడం న్యాయం కాదు. కానీ ఒక కోర్కె కోరుతున్నాను. అయితే ప్రభుత్వానికి ఏ ఏ ఇబ్బందులు వచ్చాయి? సరిచేసుకోమనండి, మేము మధ్యలో రాము. స్టేట్‌మెంట్ ఆఫ్ అబ్జెక్ట్స్ అండ్ రీజన్స్ క్రింద బిల్లులో పేజి నెంః6లో పొందుపరచిన ఈ వాక్యాన్ని చదివి వినిపిస్తాను. భవిష్యత్తు తరాల వారికి మేలు చేసిన వారమవుతాము. కాబట్టి మరొకసారి నెమ్మదిగా ఆలోచించి సరి చేయమనండి.

"The proposed amendments also seek to provide for sale of developed land outside schemes to assist the Government in Resource Mobilization for development related infrastructure. It seeks to remove certain difficulties that the Board is facing in achieving its objectives arising out of change in other statutes."

ఏ ప్రభుత్వానికి కూడా ఇటువంటి స్వీపింగ్ పవర్స్ వద్దు. ఇప్పటికి జరిగింది చాలు. మన పూర్వులు ఏదో ఆస్తులు సంపాదించారు. అదృష్టవశాత్తు భారతదేశంలో ప్రణాళికాబద్ద ఆర్థిక విధానంలో కీలక పరిశ్రమలు, చాలా పబ్లిక్ రంగ సంస్థలు ప్రభుత్వ రంగంలో ఇమిడి ఉన్నాయి, వాటన్నింటిని నెమ్మదిగా అమ్ముతున్నారనే అభిప్రాయం అందరిలో వచ్చింది. వారికి ఏదో ఇబ్బంది వచ్చింది నేను ఒప్పుకుంటున్నాను. కాబట్టి ఈ వాక్యాన్ని ఒక్కటే వదిలివేయండి.

డా. కె. రోశయ్య ః విత్ రెట్రాస్‌పెక్టివ్ ఎఫెక్ట్ ఉన్న అమెండ్‌మెంట్...... రెట్రాస్‌పెక్టివ్ ఎఫెక్ట్, ఆనాటి నుండి జరిగిన వాటికి ఎఫెక్ట్ ఉండడానికి చెప్పింది. మీ అందరి భావంతో ఏకీభవిస్తున్నాను. అన్యాక్రాంతమయితే తప్ప భూమిని అమ్మడం మంచి నిర్ణయం కాదు. వీలైనంతవరకూ ఆ చర్యకు ప్రభుత్వం ఆలోచించడం లేదు. అవును, ఇదివరలో కొన్ని సందర్భాలలో చేశాము. అది కూడా ఉన్నటువంటి భూమిని అమ్ముతూపోతుంటే ఎక్స్‌టెంట్ తగ్గుతోంది. దీని అర్థం ఇది భవిష్యత్తులో పనికి వస్తుందని కాదు. రెట్రాస్‌పెక్టివ్ ఎఫెక్ట్‌గా ఆ నాటి నుండి ఇప్పటి వరకూ చేసిన కార్యక్రమాలకు వర్తిస్తుంది.

శ్రీ దాచూరి రామిరెడ్డిః ముఖ్యమంత్రిగారు మంచి ఉద్దేశ్యంతో ఆస్తులు దుర్వినియోగం చేయము అన్నందుకు వారిని అభినందిస్తున్నాను. కానీ డెమాక్రసీలో ఏ ప్రభుత్వం ఎంత కాలం ఉంటుందో తెలియదు. ఎవరు అధికారంలోకి వస్తారో తెలియదు. అందర్ని కట్టడి చేయాలి. వారికి మంచి ఉద్దేశ్యం ఉంది. భవిష్యత్తులో వచ్చే వారికి ఆ ఉద్దేశ్యం ఉంటుందని కాదు.

శ్రీ దాడి వీరభద్రరావుః ముఖ్యమంత్రిగారి ముఖ్య అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. కేవలం మనకున్న టాక్స్ ఇబ్బందుల వల్ల ఎక్కువ అమౌంట్‌లోంచి బయట పడేందుకు చేయడానికి రెట్రాస్‌పెక్టివ్ ఎఫెక్ట్‌అని అన్నారు. కాబట్టి కనీసం ఇక నుండి అయినా ఈ క్లాజెస్‌ని అమలు జరపములని హామీ ఇస్తే మాకు అభ్యంతరం లేదు. ముఖ్యమంత్రిగారు ఆ హామీ ఇస్తే మాకు అభ్యంతరం లేదు. మీ పర్పస్ సర్వ్ అయిన తరువాత కేంద్ర ప్రభుత్వంతో మనం అనుకొన్న టాక్సేషన్ పూర్తి అయిన తరువాత ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేసే చర్య, భూములు అమ్మడం అనేది చేయము, చేయబోమని ముఖ్యమంత్రిగారు ఈ హౌజ్ ద్వారా హామీ ఇవ్వమనండి. వేరే సంస్థలు ఎలాగూ ఉన్నాయి.

డా. కె. రోశయ్యః అసలు మామూలుగా పర్పస్ కూడా క్లియర్‌గా ఇవ్వడం జరిగింది. అమెండ్‌మెంట్ టు. In section 29 of the principal Act, for the words "included in the programme sanctioned by the Government", the words sanctioned by the Government, without deviating from the very purpose for which it is sanctioned." కాబట్టి దీని మీద సందేహం అవసరం లేదు.

మిస్టర్ ఛైర్మన్ః క్లియర్‌గా చెప్పారు.

శ్రీ దాడి వీరభద్రరావుః అందులో మళ్లీ

6. "(1-A) The Government may also transfer land to the Board for development under Public Private Participation as a Joint Venutre or for sale."

7. "(1) (b) The Government may transfer any land to the Housing Board for development under Public Private Participation as a Joint Venture or sale." రెండు క్లాజులు ఇందులో పెట్టారు.

శ్రీ కె. రోశయ్యః సేల్ అనే మాట లేకుంటే 2002వ సంవత్సరం నుండి ఇప్పటివరకూ జరిగిన ట్రాన్జాక్షన్‌లు ఎలా జస్టిఫై చేస్తారు? యాక్ట్‌ని అమెండ్‌మెంట్ చేసేటప్పుడు మనం చేసిన యాక్టివిటిస్‌ని క్రమబద్ధీకరణ చేయడం కాబట్టి ఆ పదం తప్పదు. ముఖ్యమంత్రిగా నేను అష్యూర్ చేస్తున్నాను. ప్రభుత్వం ఏ విధమైన ఆతృత, తొందరపాటు లేకుండా, అప్పుడు ఆ భూములు అమ్మడం జరిగింది. రిసోర్సెస్ మొబిలైజ్ చేద్దాము. ఆ రోజు అవసరమయింది. చాలా పెద్ద కార్యక్రమం పెట్టుకున్నాము. రిసోర్సెస్ ఉన్నవి చాలడం లేదు. ప్రజల మీద పన్నుల భారం మోపడం ఇష్టం లేదు. కేంద్రం నుండి సహాయం పరిమితంగా వస్తోంది.

మ.12.30

అధ్యక్షా, అప్పులు చేయడానికి కూడా పరిమితి ఉందనే మాట సభ్యులకు తెలుసు. ఇన్ని అవాంతరాల మధ్య నడవ వలసి వచ్చినప్పుడు అనివార్యమైతే తప్ప.. otherwise, ఆ భూములు కూడా అన్యాక్రాంతమవుతున్నాయి. ఎవరో ఏదో పేరు పెట్టుకొని ఆక్రమించుకుంటారనే ఉద్దేశ్యంతో అలాంటివి చేశాం. ముందు, ముందు అలాంటి ఆలోచన ప్రభుత్వానికి లేదు. సభ్యులందరూ భావిస్తున్నట్లుగానే ప్రభుత్వానికి ఉన్న భూమిని జాగ్రత్తగా ప్రిజర్వ్ చేసుకోవడానికి ప్రయత్నం చేస్తాం. అనివార్యం అనుకుంటే.. ఉదాహరణకు ఒక చోట 400 గజాల స్థలము ఉంటుంది. దాని ప్రక్కనే భవనం ఉన్నటువంటి వ్యక్తి ఆక్రమిస్తానంటాడు. ఆలా కుదరదు, ప్రభుత్వం నిర్ణయించిన ధర చెల్లించి తీసుకోవచ్చు అని చెప్పడానికి అవకాశం ఉంటుంది. ఆ 400 గజాల స్థలంలో పరిశ్రమను పెట్టడం కుదరదు. గృహ సముదాయాన్ని కూడా నిర్మించలేము. కాబట్టి పర్పస్‌ను జాగ్రత్తగా చూచి చిన్న చిన్న ముక్కలున్న భూములు ఏమైనా ఉంటే అమ్మవలసి వస్తుంది. అమ్మితే అన్న మాటను తప్పుతున్నారని అంటారు. అనివార్యమైనప్పుడు తప్ప నార్మల్ వే లో రిసోర్స్ మొబలైజేషన్ కోసం భూములను అమ్మే ప్రక్రియ గురించి ఆలోచించే ప్రయత్నంలో ఈ ప్రభుత్వం లేదు. చాలా జాగ్రత్తగా ఉంటామనే మాటను మనవి చేస్తూ ఈ బిల్లు సవరణను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షద్వానాలు)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, పూర్తి స్థాయిలో భవిష్యత్తులో అనివార్యమైతే తప్ప అని కొంతవరకు ఒప్పుకున్నారు. అనివార్యమైతే తప్ప అని కూడా అనకుండా ఉంటే బాగుండేది. ఏదేమైనా, ఈ విధానానికి,

హౌసింగ్ బోర్డును కేవలం హౌసింగ్ పర్పస్‌కు కాకుండా ఇతర ప్రయోజనాల కోసం గతంలో ఉపయోగించడం జరిగింది. ఆ రకంగా ఇతర ప్రయోజనాలకోసం వాడారు. భవిష్యత్తులో కూడా ఆ విధంగానే జరుగుతుందనేది మా భయం. కాబట్టి దీనిని పూర్తి స్థాయిలో ఏకీభవించలేకపోతున్నాం. ఈ షరతులను తొలగించాలని కోరుతున్నాం. షరతులను తొలగించడానికి ప్రభుత్వం సుముఖంగా లేదు కాబట్టి మా పార్టీ తరపున వాకౌట్ చేస్తున్నాం.

(తెలుగుదేశం సభ్యులు సభ నుండి వెళ్లిపోయారు)

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు ః అధ్యక్షా, ఎవరి పాలసీలు వారికి స్పష్టంగా ఉన్నాయి. రోశయ్య గారికి నేను చదివి వినిపించాను. Please understand our intention. ప్రభుత్వ భూములైనా, ఎవరి భూములైనా సరే హౌసింగ్ బోర్డు పేరు మీద తీసుకొని అభివృద్ధి చేసి మరల దానిని సొమ్ము చేసుకోవడానికి చేసే ప్రయత్నం ఇది. ఇటువంటి వ్యాపార సంబంధమైన లేక డబ్బు సంపాదించే దానిలో హౌసింగ్ బోర్డును ఇన్‌వాల్వు చేయవద్దు. హౌసింగ్ బోర్డు ఇళ్లను కట్టడానికే ఉపయోగపడాలి. ఏ ఉద్దేశ్యం కోసం హౌసింగ్ బోర్డు 1956 వ సంవత్సరంలో స్థాపించబడిందో దాని కోసమే ఉపయోగపడాలి. కాని దురదృష్ట వశాత్తు వేరే ఉద్దేశ్యం కోసం ఉపయోగించడానికి ప్రయత్నం చేస్తున్నారు. దయచేసి, మా ఇంటెన్షను అర్థం చేసుకోండి. మా పార్టీ తరపున మేము ప్రొటెస్ట్ చేస్తూ వాకౌట్ చేస్తున్నాం.

(సిపిఐ సభ్యులు సభ నుండి బయటకు వెళ్లారు)

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, వాకౌట్ కాదు కాని, దీని మీద శర్మగారు సవరణను ఇచ్చారు. భూములకు సంబంధించి నిన్ననే మాట్లాడం జరిగింది. ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోవాలని నా అభిప్రాయం. ఇప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు కొన్ని విషయాలు చెప్పారు. ఇన్‌కం ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు రూ.900కోట్లు కట్టాలి కాబట్టి సహకరించండని కోరడం జరిగింది. ఇప్పుడేమో ఇన్‌కం ట్యాక్స్ పేరుతో భూములు అమ్మాలని, క్రితంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి కాబట్టి వాటిని రక్షించడం కష్టంగా ఉంది కనుక అమ్మాలని అన్నారు. ఏదో ఒక రకంగా ప్రభుత్వ భూములను అమ్మే విధానాన్ని ఈ ప్రభుత్వం అనుసరిస్తుంది కాబట్టి ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోమని డిమాండ్ చేస్తున్నాను. ఓటింగ్ పెట్టాలని కోరుతున్నాను.

**L.C.BILL NO.2 OF 2010**

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 2010" be taken into consideration?"

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 5:**

MR. CHAIRMAN: The question is:

“That Clauses 2 to 5 do stand part of the Bill?“

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 5 were added to the Bill.

**NON-OFFICIAL AMENDMENT TO CLAUSE 6 IN SUB-SECTION (1-A)**

SRI M.V.S. SARMA: Chairman Sir, I beg to move that:

**Insert** the following in Clause 6 (1-A):

"The Government may also transfer land to the Board for development and the developmental activity shall be undertaken by the Board only for the welfare of People, and such land shall not be sold or handed over to any private party under any form."

MR. CHAIRMAN: Non-Official Amendment moved. The question is that:

**Insert** the following in Clause 6 (1-A):

"The Government may also transfer land to the Board for development and the developmental activity shall be undertaken by the Board only for the welfare of People, and such land shall not be sold or handed over to any private party under any form."

(PAUSE)

The amendment is lost.

**Clause 6:**

MR. CHAIRMAN: The question is:

"That Clause 6 do stand part of the Bill? "

(PAUSE)

The motion was carried and the Clause 6 was added to the Bill.

**NON-OFFICIAL AMENDMENT TO CLAUSE 7 IN SUB-SECTION (1-b)**

SRI M.V.S. SARMA: Chairman Sir, I beg to move that:

**Insert** the following in Clause 7 (1-b):

"The Government may transfer any land to the Housing Board for development and the developmental activity shall be undertaken by the Board only for the welfare of People, and such land shall not be sold or handed over to any private party under any form."

(Interruption from Sri Dachuri Rami Reddy and Dr K. Nageshwar)

(గౌరవ సభ్యులు సర్వశ్రీ దాచూరి రామిరెడ్డి, ఎం.వి.యస్. శర్మ, చేరుపల్లి సీతారాములు తమ తమ స్థానాలలో నిలబడి ఓటింగ్ పెట్టాలని కోరసాగారు)

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, ఓటింగ్ పెడితే ఎవరికి ఎన్ని వస్తాయో తెలుస్తుంది. మూడు, నాలుగు వస్తాయి వాళ్లకు.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) ః అధ్యక్షా, మేము సభ్యులం కాదా.

MR. CHAIRMAN: Dr Nageshwar, please take your seat. Please resume your seat.

డా. కె. నాగేశ్వర్ ః మా బ్రతుకు ఏమిటి సార్. ప్రతిదానికి మమ్ములను తక్కువ చేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ ః నాగేశ్వర్ గారూ, ఎందుకండీ ఇదంతా. మీరు ఫీల్ అవుతున్నారు. దయచేసి కూర్చోండి.

డా. కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, నాలుగు వస్తాయి, మూడు వస్తాయని అనడం దేనికి. ఓటింగ్‌లో మూడు రానివ్వండి, రెండు రానివ్వండి.

మిస్టర్ ఛైర్మన్ ః నాగేశ్వర్ గారు దయచేసి కూర్చోండి.

డా.కె. నాగేశ్వర్ ః అధ్యక్షా, మీరు ఒక వైపే ఉండకూడదు.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

MR. CHAIRMAN: Dr Nageshwar, please withdraw that first. You are talking too much. I am going to give the Bell. You are talking non-sense, though I said I am going to give the bell. Please resume your seat. You are disturbing the entire proceedings....Please resume your seat. You are talking too much.....I have conceded to the requests of the Members and I have ordered the Office to give a Bell for voting. Before giving the Bell, you are talking too many things....

(The House then divided thus)

| | | |
|---|---|---|
| Ayes | = | 05 |
| Noes | = | 43 |
| Neutrals | = | -- |

MR. CHAIRMAN: Non-Official Amendment moved. The question is that:

**Insert** the following in Clause 7 (1-b):

"The Government may transfer any land to the Housing Board for development and the developmental activity shall be undertaken by the Board only for the welfare of People, and such land shall not be sold or handed over to any private party under any form."

(PAUSE)

The amendment is lost.

**Clause 7:**

MR. CHAIRMAN: The question is:

"That Clause 7 do stand part of the Bill? "

(PAUSE)

The motion was carried and the Clause 7 was added to the Bill.

**Clauses 8 to 11, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 8 to 11, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clauses 8 to 11, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI C. SILPA MOHAN REDDY (HON'BLE MINISTER FOR HOUSING): Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 2010 passed".

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Housing Board (Amendment) Bill, 2010 be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

మ. 12.40

MR. CHAIRMAN: Now item No.V of Agenda.

**లఘుచర్చ**

**సేవా టికెట్ల అమ్మకం, స్థిర చరాస్తుల రక్షణ, నిధుల వినియోగం, ప్రోటోకాలును పాటించుట, యాత్రికులకు అందిస్తున సౌకర్యాలను సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానముల విధానంపై చర్చ**

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య ః సాధారణంగా మనందరికీ తెలుసు దిక్కు లేనివాళ్లకి దేవుడే దిక్కు అని. ఏ మనిషైనా కష్టాలలో ఉన్నప్పుడు, బాధలు అనుభవిస్తున్నప్పుడు గుర్తు వచ్చేది భగవంతుడే. ఆ భగవంతుని సేవలో తరించుటకు గాను ప్రపంచ వ్యాప్తంగా భక్తులు తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించి పునీతులవుతున్నారు. టిటిడి యాజమాన్యం ఎంతో శ్రమకోర్చి ఎన్నో సేవలను ప్రారంభించి చాలా పకడ్బందీగా వాటిని నడుపుతూ ప్రజారంజకంగా భక్తులకు సేవచేస్తున్నందుకుగాను వారిని నేను అభినందిస్తున్నాను. మహా ఉద్యమంగా నడుస్తున్న తిరుపతి సేవలలో ఎప్పుడో, ఎక్కడో ఒక చోట చిన్న పొరపాటు జరిగితే టిటిడి అంతా అక్రమంగా ఉన్నది, అన్యాయంగా ఉన్నది అని పత్రికలలో వచ్చే వార్తలను ప్రతి ఒక్కరు ఖండించవలసిన అవసరమున్నది. తిరుపతి యొక్క పవిత్రతను కాపాడడానికి అందరూ దోహదపడాలి గానీ, ఏదో ఘోరం జరిగినట్లుగా విమర్శలు గుప్పించడం సరికాదు. టిటిడి యాజమాన్యాన్ని, దేవాదాయ శాఖను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. దాదాపు అన్ని సేవలూ బాగానే ఉన్నాయిగానీ, వస్త్రం సేవ విషయంలో మాత్రం దాదాపు 70,80 సంవత్సరాల వరకూ రిజర్వ్ చేయడం అనేది ఇబ్బందికరమైన విషయం. ఏ మాత్రం అవకాశమున్నా వస్త్రం సేవను 5,6 సంవత్సరాలకు లిమిట్ చేసి, అంతవరకే దానిని బుక్ చేసి మళ్లీ అయిదు సంవత్సరాల తరువాత ఆ సేవకు బుకింగ్ ప్రారంభిస్తే బాగుంటుందని నా అభిప్రాయం. ఓవరాల్‌గా సేవా కార్యక్రమాలను అభినందిస్తున్నాను.

టిటిడిలో పని చేసే ఉద్యోగస్థులకు సంబంధించి అనేక సమస్యలు ఉన్నాయి. దాదాపు 20 వేల మంది ఉద్యోగస్థులు కాంట్రాక్ట్ ఎంప్లాయిస్‌గా, ఔట్‌సోర్సింగ్ విధానం ద్వారా పనిచేస్తున్నారు. అయితే ఔట్ సోర్సింగ్‌గా పనిచేస్తున్న కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ లేదు, కనీస వేతనాలు లేవు, సెలవులు లేవు, వాళ్లకు ఉండవలసిన సర్వీసు సౌకర్యాలు ఏమీలేవు. భగవంతుని సేవ చేస్తూ, భగవంతుని దగ్గర పురోహితులు గానీ, ఉద్యోగస్థులను గానీ ఎక్కడ పనిచేస్తున్నారంటే వాళ్లు చెప్పే సమాధానం బట్టి వారి పట్ల ప్రజలకు ఒక గౌరవ భావం ఏర్పడుతుంది. ఎందుకంటే భగవంతుని సన్నిధిలో ప్రజాసేవ చేస్తుంటారు కాబట్టి వారిపట్ల అంత గౌరవ భావం ప్రజలకుంది. కాబట్టి వీరిపై టిటిడి యాజమాన్యం దృష్టి పెట్టాలి. కానీ, ఔట్ సోర్సింగ్ కాంట్రాక్టు తీసుకునే వ్యక్తి కాంట్రాక్టులో అన్ని వివరాలు పొందుపరుస్తున్నా, వాటిని అమలు జరపకుండా ఉద్యోగస్తులకు తక్కువ వేతనాలు ఇవ్వడం జరుగుతోంది. అంటే, కాంట్రాక్టులో ఉన్న విధంగా అమలు జరపకుండా లేబరును దోచుకుంటున్నారు. దానిమీద ప్రత్యేక దృష్టి పెట్టి లేడీ వెల్ఫేర్ ఆఫీసరును ప్రత్యేకంగా నియమించారు గానీ, ఆవిడకు అంతగా అనుభవం లేదు. యాక్టుల గురించి చెప్పినప్పుడు సదరు అధికారి వాటి గురించి స్టడీ చెయ్యలేదు. అందుకని దానిపై దృష్టి పెట్టవలసిందిగా కోరుతున్నాను.

దేవుని సేవ మొట్టమొదటగా మంగళ వాయిద్యంతో మొదలవుతుంది. మంగళ వాయిద్యాలు వాయించే నాయి బ్రాహ్మణుడే మొదటి వ్యక్తి, తరువాతే పురోహితులు వస్తారు. వీరిద్దరితోనే దేవుని సేవ ప్రారంభిస్తారు. స్వామివారి సేవలో పురోహితులకు, నాయిబ్రాహ్మణులకు అంత ప్రాముఖ్యత ఉన్నది. అటువంటప్పుడు నాయిబ్రాహ్మల పట్ల వివక్షత చూపించకూడదు. పురోహితులకు ఏ విధమైనటువంటి సౌకర్యాలు కల్పిస్తున్నారో, వారి పిల్లలకు ఏ విధమైన క్యాడర్‌లో ఉద్యోగాలు కల్పిస్తున్నారో అదే విధమైన సౌకర్యాలను నాయిబ్రాహ్మణులకు కూడా కల్పించాలని, ఇటువంటి విషయాలలో ప్రత్యేకంగా దృష్టి పెట్టవలసిందిగా మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ : చిన్న సబ్‌మిషన్ సార్. దీని తరువాత మరొక డిస్కషన్ ఎక్సైజ్ పాలసీ పై ఉంది. మా చిన్ననాటి స్నేహితుని తండ్రిగారు చనిపోయారు. అందుకని ఈ రోజు డిస్కషన్ అయితే సరే, లేకపోతే ఎల్లుండికి ఆ డిస్కషన్‌ను పోస్టు చేయవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN : We will take the day after tomorrow.

శ్రీ కె. ఆర్. ఆమోస్ (అసెంబ్లీ) : అధ్యక్షా, ఈ మధ్యనే ఆవునెయ్యి విషయమై టెండర్లు దాఖలు చెయ్యడంపై ప్రశ్న వచ్చింది. దానిపై నన్ను ఈ రోజు జరిగే డిబేట్‌లో అడగమన్నారు. మంత్రిగారు ఎక్స్‌ప్లనేషన్‌లో 'నో' అని అన్నారు. కానీ, అసలు విషయానికి వస్తే, సదరు పార్టీ కండిషన్లు ఫుల్‌ఫిల్ చేసి ఉండవచ్చు. కానీ, వారు టెండర్లు ఫైల్ చేసినప్పుడే అగ్‌మార్క్ కొరకు అప్లికేషన్ ఇచ్చాము, అలాగే బ్యాంకు గ్యారంటీ ఇచ్చామన్నారు. అయితే అగ్‌మార్క్ లేని కంపెనీ ఆ రోజు ఏ విధంగా అప్లై చేసింది?

మ. 12.50

అగ్ మార్కు లేకుండా ఉన్న కంపెనీకి ఎలిజిబిలిటీ ఎట్లా వుంటుంది సార్? ఎలిజిబిలిటీ లేని కంపెనీకి ఇచ్చినపుడు దానిని పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉండదు.ఈ టెండర్సు క్లియర్ చేసిన ఇండస్ట్రీ ఢిల్లీ ప్రాంతానికి చెందినది. ఈ ఇండస్ట్రీ డెయిరీ ఇండస్ట్రీ కాదు. డెయిరీ ప్రాంతం కూడా కాదు. ఆవులుండే ప్రాం తం కాదు. అక్కడ బఫెలోస్ ఎక్కువగా ఉండే ప్రాంతం. ఈ ప్రాంతం నుంచి వచ్చే నెయ్యి స్వచ్ఛమైనది అనే

నమ్మకం ఉండదు. దానిని కూడా దృష్టిలో పెట్టుకుని ఆ టెండర్లును ఫైనలైజ్ చేసుకోవలసి ఉండాల్సింది. ఈ రెండూ చేసినట్లు కనిపించడం లేదు కాబట్టి, దీనిని మళ్లీ ఎగ్జామిన్ చేస్తే బాగుంటుందని మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

ఇంకొకటి, పలమనేరులోని 700 ఎకరాల్ని వెటర్నరీ రీసెర్చి కొరకు తిరుపతి దేవస్థానం వారు తీసుకున్నారు. అక్కడ మనమే ఒక డెయిరీని పెట్టి, తప్పకుండా పాలు గాని, నెయ్యి గాని ఉత్పత్తి చేయడానికి వీలుంటుంది కాబట్టి, ఆ డెయిరీని మనం పెట్టుకునే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. మరి ఈ ఇండస్ట్రీకి ఇచ్చే బదులు ఎ.పి. డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషనుకు ఇస్తే బాగుండేది. వాళ్లు ఇంతకు ముందు కూడా సప్లయి చేశారు. ఈ స్వచ్ఛమైన నెయ్యి విషయంలో వీరిని టెండర్ల విషయంలో ఇన్‌వాల్వ్ చేయకుండా వేరే వారికి ఇచ్చారు. ఇక్కడ డెయిరీ పెట్టుకుంటే బాగుంటుంది. ఈ డెయిరీ పెట్టుకోడానికి కావలసిన డబ్బు కూడా డొనేషన్ల రూపకంగా ప్రతి ఆవుకు ఇంత డొనేషన్ అంటే ఎంతోమంది భక్తులు ముందుకు వస్తారు. కాబట్టి ఎన్ని వందల ఆవులైనా ఏర్పాటు చేసుకోడానికి అవకాశం ఉంటుంది.

ఇక ఈ డిబేట్ విషయానికి వస్తే మంత్రి గారు ఈ దేవాదాయ శాఖలో చాలా మంచి చర్యలు టేకప్ చేస్తున్నారు. మన కౌన్సిల్ మెం బ ర్లు కూడా టిటిడి కమిటీలో ఉన్నందు వల్ల ఎన్నో విషయాలు ఆ కమిటీ మీటింగులో అడిగేము. దానివల్లనే అకౌంట్సు కూడా అసెంబ్లీలో గాని, కౌన్సిల్‌లో గాని పెట్టే పరిస్థితి వచ్చింది. టిటిడి యాక్టు అసెంబ్లీ పరిధిలో లేదు అని వారు అపోహ పడితే దానిని సరిదిద్దే పరిస్థితి వచ్చింది. ఆడిట్ అకౌంట్సు కూడా మన గవర్నమెంటు ఆడిటర్ల ద్వారా చేస్తారని మన కమిటీల ద్వారా చెప్పిన తర్వాతే అయింది. ఆడిట్ గురించి వారొక డిఫికల్టీ చెప్పేరు. ఆడిట్ స్టాఫ్ తగినంతగా అక్కడకు రాలేకపోతున్నారని అన్నారు. ఆడిట్ డిలే అవుతోంది, ఆడిట్ డిపార్టుమెంటు వారు గవర్నమెంటుకు పంపలేకపోతున్నారని అన్నారు. అందరినీ మీరు డెప్యుటేషను మీద తీసుకున్నపుడు ఈ ఆడిట్ డిపార్టుమెంటు కూడా టిటిడి నుంచి తీసుకుని, వారిని ఆన్ డెప్యుటేషన్ పెట్టుకుంటే బాగుంటుంది. ఎందుకంటే ప్రైవేట్ ఆడిట్ చేసినపుడు మనం డబ్బు ఖర్చు పెడుతున్నాం, వారికి ఫీజు ఇస్తున్నాం. అదే మాదిరిగా మనం గవర్నమెంటు ఆడిట్‌ను అక్కడకు తీసుకువస్తే బాగుంటుంది.

ఇక ఫంక్షనింగ్ ఆఫ్ ద బోర్డుకు సంబంధించి ఒక విషయం మీ ద్వారా మంత్రి గారి దృష్టికి తేవాలి. ఇంతకు ముందు ఒక బోర్డు డైరెక్టరు ఒక ఎక్స్ అఫీషియో బోర్డు డైరెక్టరుకు వారి ప్రైవేట్ టెంపుల్‌కు కావలసిన ఎరేంజ్‌మెంటు చేసుకోవడానికి రిజల్యూషన్ ఇచ్చి, ఆ టెంపుల్‌ను తిరుపతి దేవస్థానం ఎడాప్టు చేసుకునేట్లు ఆ దేవాలయానికి కావలసిన పువ్వులు గాని, ప్రసాదం గాని, అర్చకులు గాని  వీళ్లందరినీ పంపడానికి రిజల్యూషన్ తీసుకున్నారు. ఆ రిజల్యూషను ఆ రోజు బోర్డు నుంచి తీసుకున్నారు. మీ దృష్టికి తేవలసిన విషయం ఏమిటంటే, ఈ బోర్డులో గవర్నమెంటు రిప్రజెంటేటివ్లు ఎవరైతే ఉన్నారో – ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గాని, కమిషనరు గాని బోర్డులో ఉండి బోర్డు నిబంధనలకు వ్యతిరేకంగా డెసిషన్ తీసుకుని ఒక ప్రైవేట్ టెంపుల్‌ను ఎడాప్టు చేసుకుని దానికి కావలసిన అన్ని హంగులూ దేవస్థానం డబ్బుతో ఇల్లీగల్‌గా చేస్తూ వుంటే వారు దానిని అబ్జెక్టు చేయకపోవడం శోచనీయం. ప్రభుత్వానికి చెందిన డైరెక్టర్లు ఇందులో ఉన్నపుడు వారు సరిగా ఫంక్షనింగ్ చేస్తే ఇటువంటి తప్పులు జరగవు. ఇంత ఘోరంగా ఒక బోర్డాఫ్ డైరెక్టరు తన ప్రైవేట్ టెంపుల్‌ను టిటిడి ఎక్స్‌పెండిచర్‌తో నడపాలనుకోవడం శోచనీయం. ఎవరో కోర్టుకు పోతే అది కేన్సిల్ అయిందనుకోండి. వీళ్లు మాత్రం రిజల్యూషనును క్యాన్సిల్ చేయలేదు. అందు వల్ల ఆ రిజల్యూషనును తొలగించవలసిన అవసరం ఉంది.

ఈ రోజు మన ముందు మూడు ఇష్యూస్ ఉన్నాయి. ఈ బొక్కసం గురించి, గోల్డు జివిలరీ గురించి. వీటిని బొక్కసంలో పెట్టడానికి రెండు వేర్వేరు తాళాలతో బాటు తాళం చెవులు ఉండాలి. కాని గత పది సంవత్సరాలుగా ఈ రెండు తాళాలూ ఒకే మనిషి అధీనంలో పెట్టి అకౌంటింగ్ గాని, వేరేవి గాని ఎవరూ సూపర్‌వైజ్ చేయని పరిస్థితి ఉంది. ఎంత బైటికి పోయింది, ఎంత మిస్ అయింది, గోల్డ్ జివిలరి ఎంత పోయింది, ఇతర వస్తువులు ఏం పోయాయి అనేది తెలుసుకోవడం చాలా కష్టంగా వుంటుంది కాబట్టి, దానిని దృష్టిలో పెట్టుకుని రెండు తాళం చెవులుంటే ఒకటి తప్పకుండా సిఇఓ వద్దనైనా వుండా లేదా ఇఓ వద్దనైనా వుండాలి. అక్కడున్న అధికారులు దానిని పట్టించుకోకుండా ఒక రిటైర్ అయిన ఉద్యోగి వద్ద ఆ ఇరెండు తాళాలు పెట్టి, లక్షలాది రూపాయల విలువైన స్వామి నగలను రక్షించుకోలేని స్థితిలోకి వచ్చింది.

తర్వాత సేవా టికెట్ల విషయంలో తప్పులు జరిగేయని బహిరంగంగా తెలిసేక, ఒక ఆఫీసరు ఆ క్రైమ్‌లో ఇన్‌వాల్వు అయినట్లు కోర్టు డెసిషన్ ఇచ్చేక, ఆ ఆఫీసరును సేవ్ చేయడానికి a person not less than Law Secretary ఇక్కడ నుంచి పోయి, అక్కడి ఏపివోను ఇన్‌ఫ్లుయెన్సు చేసే పరిస్థితి వచ్చిందంటే ఈ దేవస్థానంలో ఎక్కడ నుంచి ఎవరిని ప్రొటెక్టు చేసే పరిస్థితి వచ్చిందో గమనించాలని కోరుతున్నాను అధ్యక్షా.

రాయలవారి నగలను కరగబెట్టారని డిక్లేర్ చేశారు అధ్యక్షా. ఎవరి అథారిటీతో కరగబెట్టారు? ఏ విధంగా దానిని కన్వర్టు చేశారు? దానిలో ఉన్న డైమండ్సు ఏమయినాయి? ఇవే కాక దేవాలయంలో ఉండే వేరే డైమండ్సు లెక్కలు ఎక్కడ ఉన్నాయి అనేది కూడా సరైన పద్ధతిలో రావడం లేదు. అక్కడ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ మూడు రిపోర్టులు ఇచ్చేక ఆ రిపోర్ట్సును ఇక్కడ వేరే మెంబరుకు కూడా రిఫర్ చేశాక ఆ రిపోర్టు ఆధారంగా చర్య తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంటుంది. అయితే డైమండ్సు అయినా,గోల్డు అయినా అక్కడ టెక్నికల్ ఎక్స్‌పర్ట్సు ఉండాలి. డైమండ్సును చూసి గుర్తు పట్టగలిగిన వాళ్లు ఎవరుంటారు అధ్యక్షా? డైమండ్సును నేను చూసినా, మంత్రి గారు చూసినా, మీరు చూసినా దాని విలువ, స్ట్రెంగ్త్, పవర్ మనకు ఎలా తెలుస్తాయి? అవి తెలియాలంటే టెక్నికల్ ఎక్స్‌పర్ట్సు ఉండాలి. కాబట్టి ఏ ఎంక్వయిరీ చేసినా, కౌంటింగ్ చేసినా, ఆ నగల బదులు డూప్లికేట్సు పెట్టినా ఎక్స్‌పర్ట్సు అక్కడ లేకపోతే తెలియడానికి వీలుండదు.

మ.1.00

లెక్కలు మాత్రమే పెడతారు. కాబట్టి, దీనిని సరైన పద్ధతిలోచూడాల్సిన బాధ్యత ఉంది. నా సబ్మిషన్ ఏమంటే, ఏ పద్ధతిలో ఎంక్వైరీ చేసినా నిజాలు బయటకు రావు. కాబట్టి, నా దృష్టిలో మీ పార్టీ, మా పార్టీ అన్న విషయం కాకుండా, పవిత్రమైన స్థలం గురించి, భగవంతుని గురించి ఈ రోజు మాట్లాడుతున్నాం. కాబట్టి, మనం అదే పద్ధతిలో మనం ఆలోచించి, ఈ రోజు ఒక నిర్ణయం తీసుకోవాలి. పోలీసు ఎంక్వైరీలు చేయించి మీరు పట్టుకొంటామంటే అది దొరకదు. రెండు కీ లు ఒకరి వద్దే ఉన్నాయంటే, ఎంత బంగారం పోయింది, ఏ గోల్డ్ ఎక్కడికి పోయింది, ఏ జిల్లాకి ట్రాన్స్‌ఫర్ అయింది వంటి విషయాలు తెలియడం కష్టం. కాబట్టి, వీటి విషయంలో సమగ్రమైన దర్యాప్తు చేయడానికి సి.బి.ఐ.ఎంక్వైరీకి ఆర్డర్ వేస్తే నిజాలు బయటకు వస్తాయి. దీనికి సుముఖంగా ఉండాలి. రాష్ట్ర, దేశ, ప్రపంచ ప్రజలందరకూ ప్రభుత్వం మంచి ఉద్దేశ్యంతో ఉందన్న నమ్మకం కలిగించాల్సిన బాధ్యత మనపై ఉంది. కాబట్టి, ఎవరో ముగ్గురు, నలుగురుచేసిన తప్పుల వల్ల, వారు చేసిన కుంభకోణాలవల్ల ఈ మొత్తం తిరుమల తిరుపతి దేవస్థానానికే చెడ్డ పేరు వస్తోంది. ఇది రాకుండా ఉండాలంటే సి.బి.ఐ. ఎంక్వైరీ తప్ప ఏ ఇతర ఎంక్వైరీ అయిన సరిపోదని, వివరాలు బయటకు రావని తెలియజేస్తున్నాను. వివిధ దేశాల వారు డొనేషన్స్, గోల్డ్ ఆర్నమెంట్స్ వంటివి ఇచ్చారు. వాటన్నిటి రికార్డులు చూసుకోవాలన్నప్పుడు,

సి.బి.ఐ. ద్వారానే సాధ్యమౌతుంది అని తెలియజేస్తున్నాను.. స్టేట్ ఎంక్వైరీ, పోలీసు ఎంక్వైరీ అయితే వారి దగ్గర కేవలం రిపోర్టు మాత్రమే తీసుకొంటారని చెపుతున్నాను. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డులో ఎం.ఎల్.సి. లను కూడా నియమిస్తే బాగుంటుంది. లాస్ట్ సబ్మిషన్ ఏమంటే, యాక్ట్ ప్రకారం ఉన్న రూల్స్‌ని మరో మారు ఎగ్జామిన్ చేసి మార్చడానికి గవర్నమెంట్ తరఫునుండి ఒక కమిటిని వేసి, అవసరమైతే యాక్ట్‌కి అమెండ్‌మెంట్స్ చేస్తే నిజమైన న్యాయం చేసిన వారమౌతామని తెలియజేస్తున్నాను. నాకు మాట్లాడ్డానికి సమయం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకొంటున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఇప్పుడు సమయం సరిపోదని అనుకొంటే సాయంత్రమైన చర్చిద్దాం. సభ్యులందరికి మాట్లాడ్డానికి అవకాశం కల్పిస్తే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : చాలా మంది సభ్యులు మాట్లాడారు. అనేక విషయాలు బయటకు వచ్చాయి. మంత్రి గారి నుండి సమాధానం వచ్చిన తరువాత మళ్లీ మీరు క్లారిఫికేషన్ అడగవచ్చు.

(అంతరాయం)

మీ అందరి తరఫున ఈ వైపు నుండి లీడర్ ఆఫ్ అపోజిషన్ వారికి మాట్లాడ్డానికి అవకాశం ఇస్తాను.

(అంతరాయం)

మీరు మాట్లాడతామంటే మాట్లాడండి. మ.1.30 గంటలకు క్లోజ్ చేద్దాం.

శ్రీమతి సిహెచ్. గంగా భవాని (పశ్చిమగోదావరి) :అధ్యక్షా, వేంకటాద్రి సంస్థానం బ్రహ్మాండే నాస్తికించన, వేంకటేశ సమో దేవో నభూతో నభవిష్యతిః. తిరుపతి లాంటి దేవస్థానం అండ పిండ బ్రహ్మాండంలో ఎక్కడా లేదు. వేంకటేశ్వర స్వామి లాంటి దేవుడు నభూతో నభవిష్యతిః భూతకాలంలో లేడు, భవిష్యత్ కాలంలో రాడు. వేంకటేశ్వరస్వామి విష్ణుమూర్తి అవతారం. విష్ణుమూర్తి వైకుంఠంలో ఉంటాడు. కానీ, శ్రీవైంకుంఠ విరక్తాయ స్వామి పుష్కరిణీ తటే, రమయా.... వైకుఠంలో విరక్తి పుట్టి మానవులందర్ని ఉద్ధరించడానికి స్వామి తిరుమలకు వచ్చారు. అంటే, సాక్షాత్తు శ్రీమన్నారాయణుడు మన తిరుపతికి వచ్చారు. కలియుగ ప్రత్యక్ష దైవంగా ఉన్న వేంకటేశ్వరస్వామి వారు పరమ పవిత్రమైన దైవము. తిరుమల తిరుపతి దేవస్థానం ఆంధ్ర ప్రదేశ్‌కి మాత్రమే సంబంధించింది కాదు. యావత్ భారతదేశానికే కాదు, విదేశాల్లో ఉన్న హిందువులు,కొంతమంది హిందునేతరులు కూడా వచ్చి ఆ స్వామిపై నమ్మకం ఉంచి ఎంతో ఇష్టంగా నిష్టగా కొలుచుకొంటున్నారు. అలాంటిది, ఈనాడు కొన్ని మీడియా ఛానళ్లు ఈనాడు చూపించిందంతా వాస్తవం అని నేను అనను. అవాస్తవాలు కూడా ఉన్నాయి. అంతమాత్రాన వాస్తం లేదని కూడా అనను. వాస్తవ అవాస్తవాలకు మధ్య టి.టి.డి బోర్డు నలిగిపోతోంది. నేను కంబాల కృష్ణమూర్తి కూతుర్ని అని మీకందరకూ తెలుసు. మా నాన్న భగవద్గీత వ్రాశారు. వేదాలు, ఉపనిషత్తులు వ్రాశారు. నేను నిత్యం భగవద్గీత, విష్ణు సహస్రనామాలు చదువుకొనేదాన్ని. భక్తురాల్ని. కాబట్టి నాలాంటి మనోభావాలు ఉన్న మహిళలు ఎక్కువగా ఉంటారు. మేము ప్రొద్దున లేవగానే భగవంతుని దగ్గర దీపం వెలిగించుకొంటాము. మీరంతా ఇంత బాగా ఉన్నారంటే, మీ ఇంట్లో ఉన్న మహిళలు చక్కగా పూజలు పునస్కారాలు చేశారు కాబట్టే అని తెలియజేస్తున్నాను. మహిళగా నేను కొన్ని సూచనలు చేస్తున్నాను. రోజూ టి.వి. 9 ఛానల్ చూస్తుంటే చాలు తిరుమలలో ఏదో జరిగిపోతోంది, అక్కడేదో జరిగిపోతోంది అని ప్రజలు అనుకొంటున్నారు. వాస్తవాలు ప్రజలకు తెలియాలి. వాస్తవాలు తెలియాలంటే నాకు తోచిన రెండు, మూడు పాయింట్స్ చెపుతాను. నేను భగవంతుణ్ణి ఎప్పుడూ తిరుమలలో దర్శనం చేసుకొంటుంటాను. స్వామి నాకు సంవత్సరానికి ఎన్ని మార్లు అవకాశం ఇస్తే అన్ని సార్లు దర్శనం

చేసుకొంటుంటాను. నా ఇష్టదైవం ఖూడా వెంకటేశ్వర స్వామే. శ్రీకృష్ణ దేవరాయల వారు కూడా ఎన్నో పర్యాయాలు తిరుమలకు వచ్చి, ఎన్నో విలువైన కానుకలను ఇచ్చారు. ఆ కానుకలను కరిగించారంటే మాకు ఎంతో బాధ వేసింది. నిజంగా కరింగించారా? కరిగించాల్సిన అవసరం ఏమి వచ్చింది? పురాతన వస్తువుల్ని కరిగించబానికి అనుమతించే చట్టం ఉందా? అన్న విషయం మాకు తెలియాలి. టీవీల్లో వస్తున్న కొన్ని విషయాల్లో నిజం ఉందా లేదా అని తెలుసుకోడానికి మా కజిన్ ఒకర్ని తిరుమలకు మంత్రి వెంకటరెడ్డి గారి లెటర్ కూడా ఇప్పించి పంపించాను. టి.విలో చూపించినట్లు వి.ఐ.పి.లకు ఎక్స్‌ట్రా దర్శనాలు ఏవీ కల్పించలేదు. రెండురోజుల దర్శనానికి లెటర్‌లో సిఫార్సు ఉంటే, కేవలం ఒక్క రోజే దర్శనానికి అనుమతించారు. చాలా సిస్టమ్యాటిక్‌గా వెళుతోంది. అక్కడ కొన్ని అన్యాయపు పనులు జరిగితే జరిగి ఉండవచ్చు. కానీ, మొత్తం అన్యాయంగా చూపిస్తున్నారు. కాబట్టి మన ప్రభుత్వం తప్పకుండా దీని విషయంలో చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కౌన్సిల్ నుండి కూడా టి.టి.డి. బోర్డులో మెంబర్స్‌ని వేయాలని మీ ద్వారా మంత్రి గార్కి చెపుతున్నాను. మహిళా ప్రాతినిధ్యం పెట్టండి. మహిళలకు సముచిత స్థానం ఇవ్వండి. మహిళలకు 33% అంటున్నారు, ఒకటి,రెండు సీట్లు అయితే సరిపోదు. అసలు టి.టి.డి. బోర్డు ఛైర్మన్‌గా మహిళకు ఎందుకు అవకాశం ఇవ్వరని నేను అడుగుతున్నాను. ఇప్పటి వరకు ఛైర్మన్ పదవి పురుషులకే ఇచ్చారు. మహిళలు భక్తులు కారా? మహిళలకు బోర్డు ఛైర్మన్‌గా ఇచ్చి చూడండి. వారు చాలా సమర్థవంతంగా నడుపుతారు. ఈ దేశానికి రాష్ట్రపతి మహిళ, లోక్ సభ స్పీకర్‌గా మహిళ ఉంది. మహిళకి ఇస్తే టి.టి.డి. బోర్డుని చాలా చక్కగా నడుపుతాం. మగవాళ్లకన్నా మేము చాలా చక్కగా నడిపి చూపుతాం. మీ ద్వారా మంత్రి గార్ని, ముఖ్యమంత్రి గార్ని అడుగుతున్నాం. మేము దైవ భక్తి కలవారం. ప్రతి రోజూ ముహూర్తం చూసి పూజ చేసుకొనే వాళ్లం. ప్రొద్దున లేచి పూజ చేయనిదే ఏ పనులు చేయని మహిళలు చాలా ఎక్కువ మంది ఉంటారు. ఈ విషయంలో మీరు ఆలోచించాలని మీ ద్వారా మంత్రిగార్ని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. చంగల్‌రాయుడు : అధ్యక్షా, ఓం నమో వేంకటేశాయ నమః పూజా గదిలో కొంత నూనె పెడతాము. ఆ నూనెను దీపాల్లోకి వేసినప్పుడు వేలుతో పెట్టం, పుల్లతో తీస్తాము. వేలితో పెడితే, గోటి లోనికి నూనె వెళ్లి పొరపాటున అది నోట్లోకి వెళితే వచ్చే జన్మలో కుక్కై పుడతారని మన సాంప్రదాయం చెపుతోంది. అందుకని దైన సొత్తుని.....

మిస్టర్ ఛైర్మన్ : ఈ సభను ఏ విధంగా నడపాలో నాకు అర్థం కావడం లేదు. తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు మూడు రోజుల నుండి వచ్చి వెళుతున్నారు. అక్కడ దైవ భక్తులు ఎంతో మంది ఉంటారు.

మ. 1.10

శ్రీ బి. చెంగల్ రాయుడు ః అధ్యక్షా, రూ.1500కోట్లు ఉన్న బడ్జెట్‌లో దేవునికి దైవ సన్నిధిలో ఏ విధంగా ఖర్చు పెట్టాలి అన్న వాటిని మొదటగా చెబుతున్నాను. లేబర్ కోర్టు 10 సంవత్సరముల క్రితం ఇచ్చిన తీర్పుననుసరించి దాదాపు 100, 150 మందిని రూ.600 నుంచి రూ.2,250లు ఇంట్లోనే కూర్చోబెట్టి వారికి జీతాలు ఇస్తున్నారు. 10 సంవత్సరముల క్రితం లేబర్ కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ ప్రకారం జరుగుతోంది కాబట్టి దానిని రెక్టిఫై చేసి, వారి సేవలను కూడా వినియోగించుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. రెండవది – శ్రీ వెంకటేశ్వర భక్తి ఛానల్‌లో చాలా ఆధ్యాత్మికమైన కార్యక్రమాలు వస్తున్నాయి, అందులో రాత్రి హారతి ఇచ్చిన తరువాతనే దాదాపు దేశం మొత్తం మీద 30 శాతం మంది భోజనం చేస్తున్నారు. అందులో

250 మంది ఉద్యోగుల వరకూ ఉన్నారు, అయితే వారికి రూల్ ఆఫ్ రిజర్వేషన్ లేదు. ఆ రిజర్వేషన్ తీసుకువచ్చి, వాళ్లని రెగ్యులరైజ్ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను. ఇంతకు ముందే కొంతమంది మిత్రులు కూడా చెప్పారు, కొండమీద అవినీతి కార్యకలాపాలు జరుగుతున్నాయని, వాటిని భూతద్దంలో చూపించవలసిన పని లేదు. దయ ఉంచి మీడియాను అప్పీల్ చేస్తూ, ఈ సభ ఒక రిజల్యూషన్ పాస్ చెయ్యాలి. ఈ మీడియాను నేను కోరేదేమిటంటే భూతద్దంలో ఏదీ చూపించవద్దని, సభ ద్వారా మీడియాకు అప్పీల్ చేయవలసిందిగా తమరిని కోరుతున్నాను. దేవస్థానానికి వచ్చే హుండీ ఆదాయం గురించి చెప్పారు, విరాళాల గురించి మీకు ఒక విషయం చెప్పాలి. షిరిడీకి వెళ్ళి 10 రూపాయలు ఇచ్చినా, దానికి సంబంధించి రశీదు ఇస్తారు. ఇక్కడ దీక్షితుల దగ్గర ఉన్న పరిచారకులు 2002 సం. నుంచి, ఎవరైనా ఇస్తున్న కానుకలకు సంబంధించి ఉదాహరణకు ఎవరైనా పెద్ద నగలు ఇస్తూ ఉంటే, కొలతలు ఇస్తారు, ఆ కొలతల ప్రకారం దేవుడికి నగలు చేయిస్తూ ఉంటారు. ఈ పరిచారకులు దేవుడికి ఇచ్చినటువంటి నగలకు సంబంధించి రశీదులు ఇవ్వరు. 2002 సం. నుంచి ఇప్పటివరకూ అదేవిధంగా జరుగుతున్నాయి. ఏదో కొన్ని కేసులలో తప్పించి, సాధారణంగా ఈ విధంగా జరుగుతూనే ఉంటోంది. ఎవరన్నా రశీదు అడిగితే, మీకు ఏమన్నా ఇన్‌కంటాక్స్ ప్రాబ్లం ఉందా, ఇదేమన్నా బయట పెడితే మీకు ఇబ్బంది వస్తుందని అంటున్నారు. ఇక్కడ మా డిమాండ్ ఏమిటంటే 2002 సం. నుంచి దేవుడికి ఇచ్చిన నగలలో అప్పర్ క్లాసు నుంచి లోయర్ క్లాసు వరకు, మధ్య తరగతి వారు ఇచ్చిన డొనేషన్లు ఎన్ని వచ్చాయి, ఇంకా ఇచ్చినటువంటి వారి లిస్టును పత్రికలో వేయించవలసిందిగా కోరుతున్నాను. మిగిలిన వారు ఎవరైనా స్వామికి ఆ విధమైన కానుకలు ఇచ్చినా వారికి ఏ విధమైన రశీదు ఇవ్వనటువంటి వారు కూడా ముందుకు వచ్చి స్వామికి మేము ఇచ్చామని వారి వివరాలు కూడా తరువాత తెలియడానికి అవకాశం ఉంటుంది. అదేవిధంగా శ్రవణం ప్రాజెక్టుకు సంబంధించి, 5 వ తరగతి వరకు ఉన్న డెఫ్ అండ్ డమ్ పిల్లలకు విద్య నేర్పే విషయంలో వాళ్లు చాలా శ్రద్ధగా నేర్చుకుంటున్నారు. దానికోసం టిటిడి డబ్బులు ఇస్తున్నది, అక్కడ సూపరింటెండెంట్ టిటిడికి చెందినవాడే. అయితే దానిని మద్రాసులో ఉండే ప్రైవేటు వారికి ఇచ్చారు. అది అంతా నడుస్తున్నది టిటిడి డబ్బుతోనే. ఆ స్థలం కూడా టిటిడి స్థలమే. మేనేజిమెంట్ ఎక్కడో మద్రాసులో ఉంటున్నది. కాబట్టి నా అభిప్రాయం ఏమిటంటే, దానిని వెంటనే రద్దు చేసి, టిటిడి ద్వారా మెయిన్‌టైన్ చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. మరొక అంశం ఏమిటంటే తిరుమల తిరుపతి దేవస్థానం పేరు మీద మద్రాసులో ఒక అకౌంట్ ఓపెన్ చేశారు, ఇది నగ్న సత్యం. దాని మీద ఒక ఎన్‌క్వైరీ చేయించాలి. టిటిడి అంటే, తిరుమల, తిరుమలకుంట్ల అని దేవస్థానం పేరు మీద అకౌంట్ ఓపెన్ చేశారు. ఆ అకౌంట్ పేరు మీద ఇతర దేశాలకు వెళ్ళి డబ్బులు తెచ్చుకుని, వాళ్ళ అకౌంట్‌లో వేసుకుని, వాళ్లు వాడుకుంటున్నారు. దీనివలన టిటిడికి చాలా పెద్ద నష్టం జరుగుతోందని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. సేవా టిక్కట్లకి సంబంధించి కూడా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. అదేమిటంటే 2039వ సంవత్సరం వరకు వస్త్రాలంకరణ సేవ టిక్కెట్లు అమ్ముడయిపోయాయి, 2055 వరకు కొన్ని పార్టీలకు కొన్ని సేవలు అమ్ముడయిపోయాయి. కాబట్టి ఇప్పటికైనా మేల్కొని వాటన్నింటిని రద్దు చేసి, డబ్బులు కట్టిన వాళ్ళందరిని పిలిచి, ఆ డబ్బులు తిరిగి ఇవ్వాలని, కొన్ని రోజుల ముందుగానే ఈ టికెట్లను లిమిట్ చేస్తే బాగుంటుందని మా అభిప్రాయం. అంతేకాకుండా ఈ సేవా టికెట్లను లక్ష రూపాయల వరకూ చేసినా, నష్టం ఏమీ లేదని, కానీ దీనిని 90 రోజులకు కుదిస్తేనే గానీ ఈ స్కాం నుంచి బయటపడలేము, కాబట్టి దీని అమలుకై చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను. అంతేకాకుండా దేవస్థానానికి వచ్చే ఆదాయంలో లడ్డూల విక్రయం ద్వారా కూడా ఎక్కువ ఆదాయం వస్తోంది. అక్కడ కోకొల్లలుగా భక్తులు వస్తూ ఉంటారు. టిటిడి బోర్డు ప్రసాదాలతో వ్యాపారం చేయవద్దని మీ ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, గోశాల గురించి సభ్యులు శ్రీ కె.ఆర్. అమోస్ గారు చెప్పారు. పలమనేరులో 700 ఎకరాల భూమిని ఇవ్వడం జరిగింది. పురాణ కాలంలో స్వయంగా ఆవు, దూడలే శ్రీ వెంకటేశ్వర స్వామికి పాలు ఇచ్చాయి. అలాంటి గోవుల కోసం, గోశాలను అభివృద్ధి చేసి, అక్కడ ఉండే గోవుల పాలనే స్వామి అభిషేకానికి ఉపయోగిస్తే బాగుంటుందని మా ఆలోచన. అంతేగాకుండా గోశాల అభివృద్ధికోసం డొనేషన్ల కొరకు ప్రకటన చేయడం, అందుకు సంబంధించి ఒక ట్రస్టును ఏర్పాటు చేసినట్లయితే ఒక సంవత్సరం పాటు గోవులకు సరిపడ మేతకు కావలసిన డొనేషన్లు వస్తాయని, అందుకు సంబంధించి దాతలు కూడా ముందరకు వస్తారని, వాటి వలన దీనిని అభివృద్ధి చేయడానికి మరింత అవకాశం ఉంటుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను. అంతేకాకుండా తిరుమలలో పవర్ సప్లై విషయానికి వస్తే కొన్ని కాటేజీలను సందర్శిస్తే వాటిల్లో ఫాన్లు, లైట్లు తిరుగుతూనే ఉన్నాయి. ఏమంటే మేము లోపల బట్టలు ఆరేసుకుని, దర్శనానికి వెళ్లామని వాళ్లు సమాధానం చెప్పారు. కాబట్టి బయట ఒక మెయిన్ స్విచ్‌ని ఏర్పాటు చేసినట్లయితే ఎవరైనా గమనించిన వాళ్లు దానిని ఆఫ్ చెయ్యడానికి అవకాశం ఉంటుంది, అంతేకాకుండా, అక్కడ ఎటువంటి సూపర్‌విజన్ కూడా జరగడం లేదు, దీని మీద తగిన చర్యలు తీసుకోవల్సిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

అధ్యక్షా, మరొక ముఖ్య విషయం ఏమిటంటే తుడా ఛైర్మన్ ఏ మతస్థులు అయినా అవకాశాలు ఉన్నాయి, కానీ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫీషియో మెంబర్ అయితే, మస్ట్ అండ్ షుడ్‌గా హిందూగానే ఉండాలి. కాబట్టి తుడా సభ్యునికి ఎక్స్ అఫీషియో మెంబర్‌ను రద్దు చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వెంకట శివారెడ్డి గారు చెప్పిన స్కాంలో ఎవరెవరి పేర్లు ఉన్నాయో, వాళ్ళ మీద తక్షణమే చర్యలు తీసుకోవాలి, దానికి టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టండి, లేకపోతే చాలా అన్యాయం జరగడానికి ఎక్కువ అవకాశం ఉంది. ఇప్పుడు క్రొత్తగా వచ్చిన బోర్డు తీసుకున్న నిర్ణయాలు కంటిన్యూ కావాలని మీ ద్వారా కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (అసెంబ్లీ) : అధ్యక్షా, టిటిడి దేవస్థానం మీద జరుగుతున్న ఈ షార్ట్ డిస్కషన్‌లో నేను పాల్గొనే అవకాశం ఇచ్చినందుకు మొదటగా మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఆదిదేవుడు, కలియుగ దైవం అయిన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ప్రపంచ వ్యాప్తంగా ప్రాముఖ్యం కలిగినది. ఈ నేపథ్యంలో అనవసరమైన చర్చ ఈ రోజు జరగడం దురదృష్టకరం. మీడియాలో పవిత్ర స్థలం గురించి రాజకీయంగా కూడా చర్చ జరుగుతున్న నేపథ్యంలో అలాంటివి జరగకుండా, అక్రమ కార్యకలాపాలు చేసే వాళ్లు కూడా అటువంటివి చేయకూడదని ఈ సభ ద్వారా నేను అప్పీల్ చేస్తున్నాను. వేలాది మంది భక్తులు వస్తున్న నేపథ్యంలో ప్రతి విషయాన్ని భూతద్దంలో చూసి, మీడియా ముందుకు వెళ్లి చెప్పకుండా, ఇప్పుడు ఉన్న మెకానిజాన్ని మరింత స్ట్రెంగ్థెన్ చెయ్యాలని కోరుతున్నాను. అదేవిధంగా కొండపైన పవిత్రతని కాపాడేందుకు గాను, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై తగిన విధంగా శిక్షలు అమలు చేయడం, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పెద్ద ఎత్తున విజిలెన్స్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ప్రస్తుతం కోర్టులో ఉన్నటువంటి అనంత స్వర్ణమయి ప్రాజెక్టుకు సంబంధించి గోడల మీద ఉన్నటువంటి సూక్తులు, శాసనాల యొక్క ప్రాధాన్యతను, పవిత్రతను కాపాడవలసిన బాధ్యత అందరి మీదా ఉంది. ఒక వేళ స్వర్ణమయం చేసినట్లయితే, దానిని ఫ్రేంలో చేసే విధంగా ఉంచాలి తప్ప, ఆ శాసనాలు చెరిగిపోయేటట్టు కార్యక్రమాలు చేయవద్దని కోరుతున్నాను.

మ.1.20

ఈ రోజు దురదృష్టవశాత్తు, ప్రధాన ప్రతిపక్షనాయకుడు వారి హయాములో అపాయింట్ చేసిన అప్పటి ఛైర్మన్, అప్పుడు ఎక్స్‌ట్రార్డనరీ, వజ్రం అయ్యారు . ఇపుడు ఆయనే ఇనుము అయ్యారని ప్రచారం జరుగుతోంది . తప్పులుంటే చెప్పండి తప్పు , ఆదికేశవులు నాయుడుగారి మీద టార్గెట్ పెడుతున్నారు . ఇది మంచిది కాదు . పవిత్రతకు గట్టిచర్యలు తీసుకోండి . భక్తులకు అసౌకర్యం కలిగినట్లు కంప్లయింట్స్ వస్తే వెంటనే వాటిని దానిని ఎప్పటికప్పుడు మానీటర్ చేయండి . అయితే మీడియాను రెస్ట్రిక్ట్ చేయాల్సిన అవసరం ఉంది . కేవలం రాష్ట్రపతిగారు, గవర్నరు, ముఖ్యమంత్రిగారు వచ్చినపుడు, ముఖ్యమైన ఉత్సవాలకు తప్ప అలాంటి పవిత్రస్థలాల్లో పెద్దఎత్తున మీడియా ఉండడం వలన భక్తిభావన తగ్గి, మీడియాభావన ఎక్కువవుతోందనే కోణంలో ఆలోచించాలి . ప్రజాస్వామ్యంలో హక్కు ఉన్నా , మీడియా ఒక ఛానెల్‌లో ఎనౌన్స్‌మెంట్ వస్తుంటుంది . ఫలానావారిని ఎన్నిక చేయండి, ఫలానా ఆయనను గెలిపించవద్దు అని చెప్పే పరిస్థితి చాలా శోచనీయం, అది రాకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ, పవిత్రతను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

శ్రీ రుద్రరాజు పద్మరాజు (అసెంబ్లీ) : అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం మీద జరుగుతున్న లఘుచర్చలో నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈరోజు కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వెలసిన తిరుమల, ఎంతో పవిత్రమైనది, ప్రాశస్త్యం కలిగింది, యావత్ హిందూ సమాజం కొలిచే అత్యంత మహత్తర పుణ్యక్షేత్రం, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రిగారి పేరు కూడా గాదె వెంకటరెడ్డిగారు. వారు మంత్రిగా చేస్తున్న ప్రక్రియలు కళ్లారా చూస్తున్న మేము, టిటిడికి మంచి పేరు ప్రఖ్యాతులు తేవడానికి ఆయన చేస్తున్న కృషి, , దేవాలయానికి ఉన్న వేలాది ఎకరాలు భూమి పరిరక్షణలో అవినీతికి తావులేకుండా చేస్తున్న విధానం పూర్తిగా ప్రశంసించదగినదని చూచినవ్యక్తిగా చెబుతున్నాను . శ్రీ వేంకటేశ్వర స్వామికి భక్తులైన ఎంతోమంది అపారమైన ................

మిస్టర్ ఛైర్మన్ : కోర్టులో ఒకటి ప్రవేశపెట్టారు . The parties will present in the Bench. అలాగే మీరు రాసినవి పోస్టు చేయండి, నాకు కాపీ ఇవ్వండి రాసి ఇస్తే ఎజెండా కంప్లీట్ చేసుకోగలుగుతాము.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : ఈ రోజు టిటిడి కల్పిస్తున్న అనేక సేవా కార్యక్రమాలు, సౌకర్యాలు విద్యా, వైద్యరంగాలలో చేస్తున్నకృషి ప్రశంసనీయం. సామాన్యరోజులలో 30, 40 వేల మంది వస్తుంటారు. ఉత్సవాలు, బ్రహ్మోత్సవాల సమయంలో భక్తులు ఒక లక్ష దాటిన పరిస్థితులలో వారికి కావలసిన వసరుల అవసరం కొంత గుర్తు చేస్తున్నాను. అక్కడి ఎకామడేషన్ మాత్రం మరింత పెంచుకోవలసిన ఆవశ్యకత ఉందని గుర్తు చేస్తున్నాను. అక్కడి పరిశుభ్రత చూస్తే అక్కడి వాతావరణం గానీ, అక్కడ ఉన్న వృక్ష సంపదగానీ మనసును రజింపజేసే విధంగా, చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది . అయితే ప్రైవేటువ్యక్తులకు గెస్ట్‌హౌస్‌లకు ఇవ్వాలనే ప్రక్రియ తో కాంక్రీట్ జంగల్‌గా చేయవద్దని చెబుతున్నాను . రాబోయే రోజులలో ఇప్పుడు ఇచ్చినవరకు సరిపెట్టి ఇకముందు ప్రైవేటు గెస్ట్‌హౌస్‌లను నిర్మించేందుకు అనుమతి ఇవ్వడంతో మరింత కాంక్రీట్ జంగల్‌గా మార్చవద్దని తమద్వారా దేవాదాయ శాఖ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆడిటింగ్ విషయంలో ఇదివరలో పిఏసితో వెళ్లినపుడు గమనించడం జరిగింది . గత అనేక సంవత్సరాలుగా

ఆడిట్ లేదు, కాబట్టి ఆడిటింగ్‌కు చర్యలు తీసుకోవాలి. తిరుమలపైన వాతావరణం, రక్షణ, అక్కడ వాతావరణం మానసికంగా దైవంపై కేంద్రీకరించే విధంగా చేయాలి . రమణకుమార్ అనే విజిలెన్స్ ఆఫీసర్ మూడు రిపోర్టులు ఇచ్చారని పేపర్లో చూశాను . దానిని ఆధారం చేసుకుని సెక్యూరిటీ చర్యలు చేపట్టాలని కోరుతున్నాను . ట్రస్ట్ బోర్డుకు మధ్య సంబంధించి సమన్వయం లోపించింది . ఉద్యోగస్తులకు, ట్రస్ట్‌బోర్డుకు సమన్వయం లేదు . ట్రస్ట్ బోర్డు మెంబర్లుగా ఉన్నవ్యక్తులు దైవంపైన అపారమైన నమ్మకం, విశ్వాసం ఉన్నవారినే నియమించాలని నొక్కి వక్కాణిస్తున్నాను . నాకు ఎవరిపైన ద్వేషంగానీ, విరోధభావం గానీ లేవు . ప్రత్యక్షంగాగాని, పరోక్షంగా గానీ ఆత్మవిశ్వాసం ఉండి, దైవకార్యం కోసం తాము నియమింపబడ్డామనే భావనతో, పవిత్రతతో ముందుకు వెళితే తప్ప లేకపోతే ఇబ్బంది ఉంటుంది . ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలని చెబుతున్నాను . తిరుమలలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రో యాక్టివ్‌గా ఉండడం గురించి చెప్పదలిస్తే, గోరంత జరిగితే కొండంత చూపించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులు ఆత్మవిశ్వాసం కోల్పోయే విధంగా చేస్తున్న ఈ ఎలక్ట్రానిక్ మీడియాను బ్యాన్ చేయాలి . ప్రింట్ మీడియా అయితే అభ్యంతరం లేదుగానీ, ఎలక్ట్రానిక్ మీడియాను బ్యాన్ చేయాల్సిన అవసరం ఉంది .

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి : మీడియామీద ఇక్కడ మాట్లాడడం ఏమిటి సార్? దీనిని రెగ్యులేట్ చేయాలి .

మిస్టర్ ఛైర్మన్ : లోకో భిన్న రుచి . వారు సూచన చేశారు .

శ్రీ రుద్రరాజు పద్మరాజు : శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఇచ్చిన కానుకలు, ఆభరణాలు, వజ్ర వైఢూర్యాలు మొదలైన వాటిని ఒక మ్యూజియంగా పెట్టి ఎవరు ఇచ్చారో ఆ హిస్టరీకి సంబంధించి రాసి, భక్తులకు అక్కడవున్న ఆభరణాల చరిత్ర తెలిసేవిధంగా తెలియజేయాలని ఈ సందర్భంగా కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ వై వి బి రాజేంద్ర ప్రసాద్ (కృష్ణా) : అధ్యక్షా, తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సంబంధించిన చ ర్చలో పాల్గొనే అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. చాలా విచారకరం. తిరుమల ఎంతో పవిత్రమైన ప్రదేశం, వాటికన్ సిటీలాగా, మక్కామసీదులాగా పవిత్రమైన ఆ క్షేత్రానికి సంబంధించి కౌన్సిల్‌లో చర్చించడం చాలా విచారకరం . కానీ తప్పడంలేదు . తిరుమలలో ధర్మో రక్షతి రక్షితః అని వ్రాసి వుంటుంది . అంటే ధర్మాన్ని రక్షించితే అది నిన్ను రక్షిస్తుంది . కానీ ఇక్కడ గోవిందో రక్షతి రక్షితః, అనేవిధంగా అంటే గోవిందుడిని మనం రక్షిస్తే ఆయన మనలను రక్షిస్తాడు అనే పరిస్థితి వచ్చింది ఈవిధంగా మాట్లాడుకుంటున్నాము . పూజారుల మధ్య ఆధిపత్యపోరు . బోర్డు సభ్యుల మధ్య ఆధిపత్య పోరు . ఉద్యోగులు, అధికారుల మధ్య ఆధిపత్య పోరు . శ్రీ వేంకటేశ్వర స్వామి , బీబి నాంచారి, పద్మావతిల మధ్య ఆధిపత్యపోరు జరిగితే శిల అయ్యారు. మరి ఇప్పటి ఈ ఆధిపత్య పోరు చూచి ఆయనను ఎక్కడకు వెళ్లి పొమ్మంటారు ? ఇల్లు, గూడా లేకుండా చేస్తారా ? ఎంత దారుణంగా ఉందంటే దేవుడు మన మంచిచెడుల గురించి చూడాలి . కాని ఆయన మంచి చెడులు గురించి మనం చర్చించుకునే పద్ధతి చాలా సిగ్గుచేటు. అక్కడ జరుగుతున్న అవినీతి, అక్రమాలపైన మీడియా ఫోకస్‌చేసి ప్రతి పేపర్లో డైలీ ఒక కాలమ్, క్వార్టరు పేజీ, అరపేజి టిటిడికి కేటాయిస్తున్నారు . టివి 9

అయితే తిరుమలను కాపాడండి అని స్లోగన్ ఇస్తున్నది. మీడియాను బ్యాన్ చేయాలనే బదులుగా, ఏమేమి లోపాలు, అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయనే దానిపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

మ.1.30

ఈ రోజున టిటిడి ప్రైవేటు లిమిటెడ్‌గా మారిపోయింది కాబట్టి టివి-9 లాంటి ఒక ప్రముఖ ఛానెల్ పుంఖానుపుంఖాలుగా స్టోరీలను చూపించడం జరుగుతోంది. చివరకు అన్నమయ్య కీర్తనలు ఆలపించే జ్యోతిర్మయి గారు హైదరాబాదు నుంచి నిన్న పాదయాత్ర మొదలు పెట్టారు. రోశయ్య గారి లాంటి పెద్దలు స్పందించకపోతే, ప్రభుత్వం అసలు పనిచేస్తోందా లేదా, మీ చెవులు వినపడుతున్నాయా, మీ కళ్లు కనపడుతున్నాయా లేదా అనే అనుమానాలు వస్తున్నాయి. వెంకటరెడ్డి గారు చాలా సీనియర్ మినిస్టర్. మరి ఎందుకు స్పందించరు ?

ఇటువంటి అవినీతి అక్రమాల ఆరోపణలు ఎప్పుడైనా ఏ దేవస్థానం బోర్డు మీదనైనా, ఏ ప్రభుత్వంలోనైనా, ఏ పార్టీ వున్నపుడైనా వచ్చాయా ? మరి అంత తీవ్రమైన ఆరోపణలు వచ్చినపుడు మీరు ఎందుకు స్పందించరు ? ఇటువంటి ఆరోపణలు సాక్ష్యాధారాలతోసహా వస్తున్నాయి. అట్లా వస్తుంటే చర్యలు తీసుకునేది పోయి, పైగా మీడియాను బ్యాన్ చేయమంటున్నారు. టివి 9 చూపించేది తప్పయితే మీరు తప్పని నిరూపించండి. అక్కడ క్యూలలో భక్తులు నిలబడి చెబుతున్నారు. మీరు ఇటువంటి అక్రమాలను, అవినీతిని ప్రోత్సహిస్తే, దేవుడు శపిస్తాడు. ఒక ఎంఎల్‌సిగా నేను తిరుమల వెళ్లినపుడు నాకు జరిగిన అవమానం గురించి చెప్పుకోవాలంటే చాలా సిగ్గుచేటనిపిస్తుంది. అదే బ్రాందీ తయారు చేసే విజయమాల్యా గారికో, లేక సినీ నటి ఐశ్వర్యారాయ్ గారికో అయితే మహాద్వార ప్రవేశం, దర్శనం జరుగుతాయి. ఎవరండీ వారు ? ఇక్కడ చట్టం చేసే ఎంఎల్ఎలకు, ఎంఎల్‌సిలకూ లేని గౌరవం పారిశ్రామికవేత్తలకు, సినీనటులకు ఇస్తారా?

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : విజయ మాల్యా గారు ఒక ఎంపి.

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : ఆయన మన రాష్ట్ర ఎంపి కాదు. ఎంఎల్ఎలకు, ఎంఎల్‌సిలకూ లేని గౌరవం సారా కంపెనీల వారికి ఇస్తున్నారు. క్యూలను బ్రేక్ చేసి వారికి దర్శనం చేయిస్తారు.

MR.CHAIRMAN: Don't take anybody's name.

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : మన గౌరవ శాసన సభలోని ఎంఎల్ఎలు క్రిందటి సారి జరిగిన బ్రహ్మోత్సవాలలో దర్శనం జరగకపోతే వారు ధర్నా చేసారు. అప్పుడు వెళ్లి వారికి అధికారులు దర్శనం చేయించారు. సామాన్యులు సరే, ఎంఎల్ఎలకు, ఎంఎల్‌సిలకూ ఏదో అధికారాలున్నాయనుకొని మా దగ్గరకు లెటర్స్ కోసం వస్తున్నారు. మాకు వున్న గౌరవం ఏమిటో, మాకున్న ప్రోటోకాల్ ఏమిటో చెప్పమనండి. నేను స్పష్టంగా ఒక సూచన చేస్తున్నాను. దేవుడి ముందు అందరూ సమానులే. అవతలి వారు ఎవరైనా సరే, వారికి మహాద్వార దర్శనాన్ని రద్దు చేయండి.

టిటిడి బోర్డును వెంటనే రద్దు చేసి సిబిఐ ఎంక్వైరీ వెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అదే రకంగా ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలూ పైరవీకారుల పరిస్థితికి వెళ్లి దేవుడిని దర్శించుకునే పరిస్థితికి దిగజార వద్దని విజ్ఞప్తి

చేస్తున్నాను. మనం టివి 9, ఇతర పేపర్లను విమర్శించే ముందు జరుగుతున్న తప్పులను సరిదిద్దగలమా అనేది ఆలోచించాలి. వెంకటరెడ్డి గారూ, వెంకటేశ్వర స్వామి సాక్ష్యంగా చెప్పండి, లేకపోతే ఆ పాపం, పుణ్యం అంతా మీ ఖాతాలో పడిపోతుందని తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, నేను సూచనలు మాత్రమే చేస్తాను. ఈ అవకాశం ఇచ్చిన తమకు ముందుగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. టిటిడి బోర్డు అనేది స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థా లేక ప్రభుత్వ ఆధీనంలో వున్న సంస్థా ? పలమనేరు ప్రాంతంలో గోశాల కోసం 700 ఎకరాల భూమిని ఇస్తే, ఎందుకు గోశాలను నిర్మించుకోలేకపోతున్నారు ? ఇందుగలడందు లేడు అన్నట్లుగా అన్ని చోట్లా అవినీతి చోటు చేసుకుంటోంది. మనం మీడియాలో చూస్తున్నాము. భక్తులు బాధపడుతున్న నేపధ్యంలో దీనిపైన సమగ్రమైన విచారణ జరపడానికి సిబిఐ ఎంక్వైరీ వేయాలని కోరుతున్నాను.

ఒక సామెత చెబుతారు, కోర్టుకు కళ్లు వుండవు, చెవులు మాత్రమే వుంటాయని. దేవుడు అవినీతిని చూడలేక కళ్లు, చెవులు, నోరు అన్నీ మూసుకున్న పరిస్థితులలో భక్తులైన మా లాంటి వారికి చాలా బాధగా వుంది. అందుకని దేవుడ్ని కాపాడాలి, దేవుడి పవిత్రతను కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. దీనికి ఒక ప్రత్యేకమైన కమిటీని వేసి పరిశీలన చేయాలని కోరుతున్నాను. టిటిడి ఆధ్వర్యంలో నడిచే ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్లలోని ఉద్యోగాల విషయంలో జరుగుతున్న కుంభకోణాలను కూడా పరిశీలించాలని కోరుతున్నాను. అట్లాగే కాటేజీలను క్లీన్ చేయడం లేదు, దొంగతనాలు కూడా జరుగుతున్నాయి. దీనిపైన శ్రద్ధ పెట్టాలని కోరుతున్నాను. గతంలో ఈ విషయాన్ని టిటిడిపై ఇక్కడ చర్చ జరిగినపుడు చెప్పాను.

చిన్న పిల్లలను తూకం వేసినపుడు, ఎంత బరువు తూగుతారో, అంత డబ్బుహుండీలో వెయ్యాలి. ఇప్పుడు హుండీలో వేయడం లేదు. అక్కడే తూకం వేసే వారు డబ్బులు తీసుకుంటున్నారు, ఆ మొత్తానికి రెసీట్ ఇవ్వడం లేదు కూడా. ఈ విషయం గతంలో తమరికి చెప్పాను కూడా. మేము పిఏసితో తిరుమలకు వెళ్లినపుడు టిటిడిలో జరుగుతున్న అవకతవకల మీద ఫోకస్ చేసాను, పత్రికలలో కూడా వచ్చింది. అట్లాగే తల నీలాల విషయంలోనూ, వివాహాలకు ఉపయోగించే తాళిబొట్ల విషయంలోనూ అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నట్లుగా పత్రికలలో వచ్చింది. వీటి అన్నిటి మీదా సిబిఐ ఎంక్వైరీ వేసి, టిటిడి పవిత్రతను కాపాడాలని తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర్లు (అసెంబ్లీ) : అధ్యక్షా, నేను 9వ తారీఖు నాడు క్వశ్చన్ వేయడం జరిగింది. టిటిడిలో జరుగుతున్న అవినీతిపైన డిస్కషన్ వుంది కాబట్టి ఆ ప్రశ్నను ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది. ప్రధానంగా టిటిడిలో జరుగుతున్న అవినీతి గురించి పుంఖానుపుంఖాలుగా స్టోరీలు వచ్చిన నేపథ్యంలో చాలా మంది మాట్లాడుతూ వాటి గురించి చెబుతున్నారు. కొందరు టివి చానెళ్లను బ్యాన్ చేయాలని చెబుతున్నారు. టివి చానెళ్లను బ్యాన్ చేస్తే, ఇంకా ఎంత పెద్ద ఎత్తున దందాలు జరుగుతాయో అర్థం కాకుండా పోతుంది.

ఎంఎల్ఏలకు, ఎంఎల్సిలకూ ప్రోటోకాల్ వుండదు. పెద్ద పెద్ద ఇండస్ట్రియలిస్టులైతే వారిని మహాద్వారం నుంచి దర్శనానికి పంపిస్తారు. వేలాది మంది భక్తులు లైన్లలో అవస్థలు పడుతున్న పరిస్థితిని మనం చూస్తున్నాము. తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. టిటిడి అకౌంట్స్ వున్నాయి. As per the Constitution, the audited statement should be laid on the Table of the august House. Accordingly, the Endowments Act and the Tirumala Tirupati Devasthanams Act

should be amended for streamlining the Act. ఈ రకంగా గతంలో పేపర్స్ లెయిడ్ కమిటీ వెళ్లినపుడు వారి అకౌంట్స్ గురించి అడిగితే, కౌన్సిల్‌కు మేము జవాబుదారీ కాదు, మా అకౌంట్స్ అక్కడ పెట్టనక్కర లేదని వారు చెప్పారు. గౌరవ మంత్రి గారు దానిపైన తగిన చర్యలు తీసుకుని, మన కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ ప్రకారం దానిపైన సమగ్రంగా రిపోర్టు పంపించాల్సిందిగా వారిని ఆదేశించాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మ.1.40

అదే విధంగా టిటిడి విషయంలో కొన్ని సంస్కరణలు తీసుకుని రావలసిన అవసరం ఉంది. ఐఏఎస్., అధికారులు ఎవరికయితే భక్తి భావన ఉందో, అటువంటి వారిని ఇక్కడ వేయాలి. ఐపిఎస్., వివిధ విభాగాలకు తగిన అధికారులను వేసి తిరుమల పవిత్రతను కాపాడవలసిన పరిస్థితి ఉంది. ప్రపంచంలో ఎవరయినా, ఒక మంచి దేవాలయంగా తిరుమలలోని శ్రీవేంకటేశ్వరస్వామివారంటే ఎంతో భక్తితో, ఈ రోజు అక్కడ దర్శించుకోవాలనే ఆలోచనతో ఉన్నప్పుడు ప్రభుత్వపరంగా తగు చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది. బోర్డులో సభ్యులకు ఛైర్మన్‌గారికి గొడవలు, అదే విధంగా అధికారులకు సిబ్బందికి మధ్యన గొడవలు ఇవన్నీ తలెత్తుతున్నాయి. దీనినిబట్టే తిరుమల అపవిత్రం అవుతోందని అర్థమవుతోంది. టివి.9.,వారి ఆధ్వర్యంలో శ్రీమతి కొండవీటి జ్యోతిర్మయి , రంగారెడ్డి జిల్లా చిలుకూరు బాలాజి దేవాలయం నుండి సుందర రాజన్‌గారు , మరి కొందరు కళాకారులు ఈ రోజు నుండి కొండవరకూ పాదయాత్ర చేస్తున్నారు. వారంతా పాదయాత్ర చేస్తున్నారంటే అర్థం ఏమిటి? వారి లక్ష్యం అంతా ఏ విధంగా అయినా దేవాలయ పవిత్రతను కాపాడాలని ప్రజల అందరి దృష్టికి ఇదంతా తీసుకురావాలని వారంతా ప్రయత్నం చేస్తున్నారు. పెద్దలు వెంకటరెడ్డిగారంటే నాకు గౌరవం. భక్తి. వారు భక్తిభావన ఉన్న వారు. మంచి వారు కాబట్టి వారి పీరియడ్‌లో అయినా టిటిడి పవిత్రతను కాపాడేందుకు కృషి చేస్తారని ఆశిస్తున్నాను.

ఏవయితే అవినీతి, అక్రమాలు జరిగాయో వాటి మీద సిబిఐ ఎంక్వయిరీ జరపాలని డిమాండ్ చేస్తున్నాము. టిటిడి బోర్డు సభ్యులుగా ఎంఎల్ఏలను నియమించడం జరిగింది . అదే విధంగా ఎంఎల్‌సిలను కూడా నియమించాలని, అప్పుడయినా ఎంఎల్‌సిలు. కూడా ఉన్నారని వారందరికి తెలుస్తుంది. రాబోయే వచ్చే ట్రస్ట్ బోర్డులో అధికార పార్టీ ఎంఎల్‌సిలను కూడా సభ్యులుగా తీసుకోవాలనీ, ప్రొటోకాల్ పాటించాలనీ, బిజినెస్‌మెన్‌కే కాకుండా ప్రొటోకాల్ ఉన్న వారిని కూడా ప్రాధాన్యతా క్రమంలో చూడాలని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, చర్చ తీవ్రతనుబట్టి నేను మాట్లాడదలచాను. మన సభ్యుల ఆవేదన అంతా ప్రజల నుండి వచ్చిందిగా భావిస్తున్నాను. ప్రజలలో అంత స్పందన ఉంది కాబట్టి సభ్యులు స్పందన తెలుపుతున్నారు. ఈ విషయాలు చర్చకు రావడానికి ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా కారణం. అక్కడ జరుగుతున్న వాస్తవాలను ప్రజల, ప్రభుత్వ దృష్టికి తేవడం వల్ల మనం చర్చించడానికి అవకాశం కలిగింది. ఎక్కడ ఏమయినా అవకతవకలు ఉంటే, సవరించవచ్చు. అయితే, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా లను నిషేధించాలనే వైఖరి సరైనది కాదు. దానిని విత్‌డ్రా చేసుకోవాలని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. మామూలుగా దైవ దర్శనం వద్దనే కాకుండా అనేక విధాలుగా యాత్రికులు ఇబ్బందులను అక్కడ ఎదుర్కోవలసి వస్తోంది. దైవ దర్శనం, తలనీలాల అర్పణ, ప్రసాద పంపిణీ, గదుల కేటాయింపు మొదలైన ప్రతీ విషయంలో కూడా అవినీతి అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. వాటిని అరికట్టకపోతే టిటిడి పవిత్రతకు భంగం కలిగే అవకాశం ఉంది.

ఈ విషయాలను మంత్రిగారు రెండు, మూడు రోజుల నుండి వివరంగా వింటున్నారు. వారి ఉపన్యాసం మామూలు ఉపన్యాసం మాదిరిగా కాకుండా సభ్యుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని పాయింట్ ప్రకారంగా నిర్దిష్టమైన పరిష్కారాన్ని సభ్యులకు చెప్పాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. సభ్యులు అమోస్‌గారు మాట్లాడుతూ, సిబిఐ ఎంక్వయిరీ చేయాలని అన్నారు. నేను కూడా దానితో ఏకీభవిస్తున్నాను. స్వామి వారి ఆభరణాల, ఆస్తుల మీద సిబిఐ ఎంక్వయిరీని వేయమనండి. మిగతా విధి విధానాల నిర్ణయంలో సభా సంఘాన్ని వేయమనండి. అప్పుడు అన్నింటిని పరిశీలించి తగిన సూచనలు, సలహాలు సభకు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది. దాని మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. టిటిడి ఉద్యోగులకు సంబంధించిన సమస్య చాలా తీవ్రంగా ఉంది. వారు కూడా ఉద్యమాలు చేస్తున్నారు. దేవుని వద్ద ఉన్న పూజారులు ఉద్యమాల్లో పాల్గొంటున్నారు. దేవుడికి సేవ చేసే వారి సమస్యలే పరిష్కారం కాకుంటే ఇక ఎవరి సమస్యలు పరిష్కారం అవుతాయి? వారి సమస్యలు పరిష్కారం చేసే అవకాశం ఇవ్వాలి.

క్షవర కార్మికుల సమస్య తీవ్రంగా ఉంది. వారు భక్తుల వెంట్రుకలు తీస్తారు. దేవాలయాలనికి తద్వారా దాదాపు రూ.200 కోట్లు ఆదాయం వస్తోంది. అయితే ఈ క్షవర కార్మికుల ఫెడరేషన్‌కి సంబంధించి బడ్జెట్‌లో కేవలం రూ.25.00 లక్షలు మాత్రమే కేటాయించారు. ఇది చాలా ఆశ్చర్యాన్ని కలిగించే విధంగా ఉంది. దాదాపు రూ.200 కోట్లు వచ్చినప్పుడు అందులో సగం మాత్రమే వారు వారి ఫెడరేషన్‌కి, వారి సంక్షేమానికి కేటాయించాలని అడుగుతున్నారు. క్షవరం చేసిన వారికే పరిమితం కాదు. క్షవర వృత్తిదార్లందరికి , వారి సంక్షేమానికి సంబంధించింది. వారు గొరిగిన వెంట్రుకల ఆదాయంలో సగ భాగమయినా, బడ్జెట్‌లో తమ ఫెడరేషన్‌కి కేటాయించాలని వారంతా అడుగుతున్నారు. అలా చేయమనండి.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, కళ్యాణకట్టలో ఉన్న క్షవర వృత్తిదార్లకు అటువంటి సభ్యులు ఇచ్చే రూ.10, రూ.20 వ ల్లనే వారందరూ తమ ఉద్యోగాలను కోల్పోయారు, సూపర్‌వైజర్‌తోసహా అక్కడి వారందరిని ఉద్యోగాల నుండి తీసివేసారు.

శ్రీ చేరుపల్లి సీతారాములుః చిన్న చిన్న ఉద్యోగులను ఉద్యోగాల నుండి తీసివేస్తారు. కానీ ఆభరణాలు తులాలు, తులాలు కొట్టేసిన వారి మీద చర్య తీసుకోరు. గుడి, గుడి లింగాలను తిన్న వారి మీద చర్య తీసుకోరు. కార్మికులు, పేదవారి మీద చర్యలు తీసుకుంటారు. ఈ పాపాలు అరికడితే ఈ సమస్యలు పరిష్కారం కావడానికి అవకాశం ఉంది. దాతలు ఇచ్చే కానుకలు మొదలైన వాటికి అకౌంటబిలిటి కావాలి. పెద్దలు చాలా మంది చెప్పారు. వీటికి సంబంధించి రశీదులు ఇవ్వడం లేదన్నారు. సదరు అధికారులు బాధ్యత వహించి రశీదులు ఇవ్వాలి. కాబట్టి వారే బాధ్యులు. ప్రభుత్వమే ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఈ సందర్భంగా మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పాలడుగు వెంకటరావు (అసెంబ్లీ) : అధ్యక్షా, మంత్రిగారు బయట ఉన్నారు. రెండు, మూడు విషయాలు చెప్పదలచాను. ఈ దేవాలయాన్ని నడుపుతున్న పరిస్థితిని నేను 1958వ సంవత్సరం నుండి చూస్తున్నాను. మన భారతదేశంలో ఎన్ని దేవాలయాలు ఉన్నాయో వాటన్నింటిని నేను చూశాను. కానీ ఇంత గొప్పగా నడిచే పరిస్థితి అంటే ఇంత శుభ్రంగా మెయిన్‌టైన్ చేసి, ఇంత పవిత్రంగా ఉండే దేవాలయాన్ని భారతదేశంలో నేను ఎక్కడా చూడలేదు. కొంత మంది ఈ విషయాన్ని ఒప్పుకోకపోవచ్చు. దాంతో నాకు సంబంధం లేదు. నేను సంవత్సరానికి ఒకసారి స్వామివారి దర్శనానికి వెళ్లి ఒకటేసారి అర నిమిషమో,

నిమిషమో మాత్రమే దర్శనం చేసుకుంటాను. కొంత మంది ప్రొటోకాల్ పేరుతో ఐదారు సార్లు దర్శనం చేసుకుంటారు. నేను అలా చేసుకోను.

భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొట్టమొదటిసారిగా, పి.వి. నరసింహారావుగారు ఎండోమెంట్ యాక్ట్‌ను తీసుకువచ్చారు. అప్పుడు ఒకసారి ప్రణబ్ ముఖర్జీగారు తిరుమల స్వామివారి దర్శనానికి వెళ్లినప్పుడు, అక్కడ అంతా చాలా బాగా ఉంది, మా కలకత్తా కాళికా మాతా దేవాలయంలో మెయిన్‌టెనెన్స్ సరిగ్గా లేదు. మీ ఎండోమెంట్స్ యాక్ట్ ఏమిటని అడిగారు. అప్పుడు వారికి నేను ఆ యాక్ట్‌ని ఇచ్చాను. ఈనాటికి 15 సంవత్సరాలు అయింది. అక్కడ ఇంత వరకూ ఆ యాక్ట్ లేదు. బెంగాల్‌లోకానీ, కేరళలోకాని ఎండోమెంట్ యాక్ట్ లేదు. ఈ యాక్ట్ ద్వారా ప్రతీదీ మనం ఇంటర్‌ఫియర్ కావాలంటే కష్టం. మనది నాన్ సెక్యూలర్ కాదు. దేవాలయం ఒక మతానికి సంబంధించింది. మనం కొంతవరకూ ఇంటర్‌ఫియర్ కావాలి. కొంత వరకూ అవుతాము. సభాసంఘం వెళ్లి చూడాలన్నారు. అభ్యంతరం లేదు. ఆభరణాల విషయం అంటున్నారు. ఈ విషయంలో చర్యలు అవసరమే. దేవాలయానికి సంబంధించి చూస్తే, తప్పులు జరుగుతున్నాయని మిత్రులు అంటున్నారు. ఆ తప్పులు చేసిన వారి బ్రతుకులు ఏమి అయ్యాయో నాకు తెలుసు. చూస్తున్నాము. వారికి శాపాలు పెట్టవలసిన అవసరం లేదు. వారు ఏమవుతారో నాకు తెలుసు. వందల కేసులు ఉన్నాయి. ఈ దేవుడికి సంబంధించినంతవరకూ మంత్రిగారిని కోరేదేమంటే, ఓవర్‌హెడ్స్ ఎక్కువగా అడుగుతున్నారు. రూ.50,000 కోట్లు పెట్టారు. అది రూ.10.00 లక్షల కోట్లకు ఎదగాలని కోరుతున్నాను. ఓవర్‌హెడ్స్‌ని పెంచరాదు. అసలు అడ్మినిస్ట్రేషన్ అంతా ఇక్కడే కనిపిస్తుంది. ప్రభుత్వానికి ఎంత అడ్మినిస్ట్రేషన్ ఉందో ఆ అడ్మినిస్ట్రేషన్ అంతా అక్కడే కనిపిస్తుంది. 'లా అండ్ ఆర్డర్' ,పూజారులు చేసే పని, అతిథి గృహాల మెయిన్‌టెనెన్స్ ఇవన్నీ చూస్తే నాకు భయంగా ఉంది.

మ. 1.50

అధ్యక్షా, ఒక లెవల్‌కు మించి శాంక్షన్ చేయడం మంచిది కాదు. ఇంతకు ముందు ఇచ్చిన కమిట్‌మెంట్స్‌ను పూర్తి చేసి ఫుల్ షేప్‌లో పెట్టాలి తప్ప వాటిని పొడిగిస్తూ పోవడం కరెక్ట్ కాదు. దేవాలయాలకు సంబంధించి అంత లోతుగా వెళ్లడం కూడా మంచిది కాదు. దేవాలయాల తరపున విద్యాలయాలు ఉండవచ్చు. ఇంకా ఏదైనా మంచి కార్యక్రమాలను చేసుకోవచ్చు. దానిలో తప్పు లేదు. ఆ విధమైన పరిపాలనతో దేవుని కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లండి. అనవసరంగా ఓవర్ హెడ్స్ పెంచుకుంటూ పోతే ఇబ్బందులు వస్తాయి. ప్రొటోకాల్ విషయానికి వస్తే.. His Excellency President of India is the first citizen of the country. అలాగే మిగిలిన పెద్దలు, ముఖ్యమంత్రి గారు మొదలైన పెద్దవాళ్లు తిరుమలకు వెళుతుంటారు. మొన్న సెలబ్రిటీగా సెలెక్ట్ అయిన ప్రైనా తిరుమలకు వెళ్లింది. ఆమె సెలబ్రిటీగా సెలక్ట్ కావడం భారతదేశానికే గర్వ కారణం. ఆమె తిరుమలకు మామూలు స్త్రీగా వెళ్లలేదు. సెలబ్రిటీ హోదాలో వెళ్లింది. అలాగే, విజయ మాలవ్య వెళ్లారు. ఎవరో వెళ్లారనీ, వాళ్ల పేర్లను తీసుకొని రాద్ధాంతం సృష్టించడం మంచిది కాదు. మనం కూడా వెళ్లి దేవుని దర్శించుకొని వస్తున్నాం. మాకు ఏ ప్రొటోకాల్ అవసరం లేదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. దేవుని దగ్గర కూడా ప్రొటోకాల్ కావాలనుకుంటే అపవిత్రులుగానే మిగిలిపోతాం. మాకు ఏ ప్రొటోకాల్ వద్దు. వెళతాం, దేవుని దర్శించుకుంటాం, తిరిగి వస్తాం. అంతవరకు చాలు. కాని, దేవుని విషయంలో మాత్రం ఎక్కడెక్కడ తప్పులు జరుగుతున్నాయో వాటిని సరిదిద్దాల్సిన అవసరం ఉంది కాబట్టి గౌరవ సభ్యులు అడిగినట్లు సభా సంఘాన్ని తీసుకువెళ్లండి. సీబీఐ విచారణ అక్కరలేదు. టీటీడీ ఆస్తులు ఎక్కడ ఉన్నాయో మాత్రం ప్రభుత్వానికి ఇంకా తెలియదు. వెంకటేశ్వర స్వామికి ఉన్న భూములు, ఆస్తులు ప్రభుత్వానికి ఇంకా తెలియదు. నాకు తెలిసిన

మేరకు అయినా బయటకు తీస్తే దేవాలయానికి ఉన్న భూములు కాని, బంగారం కాని కొన్ని లక్షల కోట్లు విలువ దాటుతుంది. దానితో ఇంకా మంచి కార్యక్రమాలను చేపట్టవచ్చు. అనవసరంగా ఓవర్‌హెడ్స్‌ను పెట్టుకోవద్దని మనవి చేస్తున్నాను. వెంకటేశ్వర స్వామిని ఎవరూ రక్షించాల్సిన అవసరం లేదు. టీవీ-9 గురించి కొంతమంది సభ్యులు మాట్లాడారు. మీడియాలో ప్రచారం చేసుకోమనివ్వండి. తప్పు లేదు. కాని అదే మీడియాలో వచ్చేటటువంటి.. ఆంజనేయ స్వామి తాయత్తును మీరు కట్టుకోకపోతే ప్రమాదం జరుగుతుందనే అడ్వర్‌టైజ్‌మెంట్ మీడియాలో ప్రతి పది నిమిషాలకు ఒకసారి స్క్రోలింగ్ అవుతుంది. దీనిని అందరు గమనించే ఉంటారు. తాయత్తు కట్టుకోకపోతే ఫలాన వ్యక్తి జబ్బు పడ్డాడని, లేక ప్రమాదానికి గురయ్యాడని చెబుతూ ఉంటే ఇది భారతదేశమేనా అని అడుగుతున్నాను. మనం ఈ దేశ పౌరులమా అనే అనుమానం వస్తుంది. మీడియాలో యాడ్ రావడంలో నాకు అభ్యంతరం లేదు కాని అటువంటి యాడ్ మీడియాలో వస్తుంటే.. ఎక్కడ ప్రమాదం జరుగుతుందో అని భయమేస్తుంది. ఇప్పుడు నేను తాయత్తును కొనాలా? వద్దా? ప్రతి పది నిమిషాలకు ఒకసారి మీడియాలో స్క్రోలింగ్ వస్తుంది. మీడియా మన మౌఢ్యాన్ని అడ్డం పెట్టుకొని కొన్ని వందల కోట్ల రూపాయల విలువ చేసే తాయత్తులు మనకు కట్టబెట్టే ప్రయత్నంచేస్తూ ఉంటే దీనిని సెక్యులరిజం అంటారా? వీటన్నింటిని గమనించాల్సిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం.ఎస్. ప్రభాకరరావు (హైదరాబాద్) : అధ్యక్షా, తిరుమలలో రెండు, మూడు షాపింగ్ కాంప్లెక్స్‌లు ఉన్నాయి. గుడికి చుట్టు ప్రక్కల భవిష్యత్తులో ఇంకా షాపింగ్ కాంప్లెక్సులు నిర్మించబోతున్నారు. షాపులను కేటాయించడంలో ఉన్న పద్ధతిని సరిగా ఫాలో అవడం లేదని ఈ సందర్భంగా ప్రత్యేకంగా తెలియచేస్తున్నాను. ఎవరికైతే మజిల్ పవర్, మనీ పవర్ ఉందో వాళ్లే బినామీ పేర్లతో దాదాపు 20, 30 షాపులను తీసుకొని వాళ్లు అక్కడ చాలా పెద్ద మాఫియాగా వ్యవహరిస్తున్నారు. అదే అక్కడున్న ఒక పేదవాడు 6 సంవత్సరాల క్రితం షాపును కేటాయించమని దరఖాస్తు చేసుకుంటే, టీటీడి ఆఫీసు చుట్టూ తిరిగి, తిరిగినా షాపు కేటాయించలేదు ఆ వ్యక్తి ఈ మధ్యనే చనిపోవడం జరిగింది. వీళ్లంతా ఒక రింగ్ అయి ఎక్కడెక్కడైతే వ్యాపారం బాగా జరుగుతుందో అక్కడున్న షాపులను వాళ్లు తీసేసుకుంటుంటారు. షాపుల కేటాయింపు అనేది ఒక పద్ధతి ప్రకారం చేయాలని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, సమయం చాలా అయింది. మంత్రి గారు సమాధానం కూడా ఇవ్వాలి. సాయంత్రం పెడతారా లేక రేపు ఉదయం మంత్రి గారి సమాధానం ఉంటుందా?

MR. CHAIRMAN : At any rate I want to close this issue.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, నన్ను తొందరపెట్టకుండా సహకరించవలసిందిగా కోరుతున్నాను. ఇప్పుడు నెలకు సుమారుగా 25 లక్షల మంది భక్తులు సేవ చేసుకునేటటువంటి దేవాలయం తిరుమల తిరుపతి దేవస్థానం. ఇందులో జరిగేటటువంటి ప్రతి విషయాన్ని ప్రజలు గమనిస్తూనే ఉంటారు. ప్రజల మీద ప్రభావం కూడా ఉంటుంది. దీని మీద ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని తిరుపతిని ప్రజలకు..

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, సభలో ఇంత ప్రాముఖ్యం కల్గిన అంశంపై చర్చ జరుగుతుంటే సభలో ముగ్గురే ముగ్గురు మంత్రులు ఉన్నారు. 'A' Group, 'B' Group Ministers అని ఎందుకు పెట్టారు? మీరే ఆలోచించండి.

మిస్టర్ ఛైర్మన్ : మోహన్‌రెడ్డి గారూ, మీరు సభ ప్రారంభమైనప్పుడే తెలియచేస్తే బాగుండేది. ఇప్పుడు జనగణమణ పాడేటప్పుడు చెబితే ఏమి ఉపయోగం?

(సభలో నవ్వులు)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఏది ఏమైనప్పటికీ, టీటీడి వ్యవహారాలలో ప్రభుత్వం తగినంత శ్రద్ధ చూపించాల్సిన అవసరం ఉంది. మీడియాలో వస్తున్న దానిని బట్టి ప్రజలలో కూడా ఆందోళన ఉంది. తిరుమలకు ప్రతి వారు వెళతారు కాబట్టి అందరికీ ఆందోళన ఉంటుంది. సభలో తిరుమల తిరుపతి దేవస్థానం గురించి చర్చిస్తున్నారంటేనే ఆ విషయాన్ని అడగండి, ఈ విషయాన్ని అడగడంటూ మాకు ఫోనులు వస్తున్నాయి. సహజంగా ఏమైనా తప్పులు జరిగినప్పుడు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వ ఆధీనంలో ఉన్నటువంటి దేవస్థానం కాబట్టి దేవస్థానంలో జరిగే అవకతవకలను సరి చేస్తారనే నమ్మకం ప్రజలలో ఉంది. మొన్న ముఖ్యమంత్రి గారు కూడా తిరుమల వెళ్లినప్పుడు ప్రజల సంక్షేమం కోసం భగవంతుని ప్రార్థించానని చెప్పడం జరిగింది. ప్రజల సంక్షేమం కావాలంటే, భగవంతుని దగ్గర ఉండే వాతావరణం కూడా సరిగా ఉండాల్సిన అవసరం ఉంది. ఇక్కడ ముఖ్యంగా మాట్లాడేది ఏమిటంటే.. తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టు బోర్డును ప్రభుత్వం నియమిస్తుంది. అక్కడ ఉండే అధికారులను కూడా ప్రభుత్వం నియమిస్తుంది. అదే విధంగా, తిరుమల తిరుపతి దేవస్థానం వద్ద ఉన్న డబ్బు కూడా ప్రజల సొమ్ము. ప్రజల తాలూకు డబ్బు అది. ప్రజల డబ్బును సద్వినియోగం చేస్తున్నారా లేదా? అనే విషయాన్ని చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. The Government is accountable to the Assembly and to the Council. చట్ట సభలకు సమాధానం చెప్పాల్సిన అవసరం కూడా ప్రభుత్వానికి ఉంది.

శ్రీ పాలడగు వెంకట్రావు : అధ్యక్షా..

మిస్టర్ ఛైర్మన్ : వెంకట్రావు గారూ, పాయింట్ ఆఫ్ ఆర్డరా? You can't intervene.

శ్రీ పాలడగు వెంకట్రావు : అధ్యక్షా, కాదు సార్. వీరభద్రరావు ఒక మాట అన్నారు. ఇది ప్రజల డబ్బు అని అంటున్నారు. ఒకసారి హుండీకి వెళ్లిన తరువాత అది ప్రభుత్వ డబ్బు కాని, ప్రజల డబ్బు కాని కాదు. అది దేవునికి సంబంధించిన డబ్బు అవుతుంది.

మిస్టర్ ఛైర్మన్ : ఇది క్లారిఫికేషనా? జడ్జిమెంటా? వెంకట్రావు గారూ, మీరు కూడా ఇలా ప్రతి దానికి అడ్డం పడితే ఎలా? సభ్యులు వారి అభిప్రాయాన్ని చెప్పారు. ప్రజల డబ్బు అని వారు చెప్పారు. మంత్రి గారి సమాధానంలో తెలియజేస్తారు. దీని మీద వ్యాఖ్య అవసరమా? దీనికేమైనా డిక్షనరీ ఉందా? ప్రజలు హుండీలో వేశారు కాబట్టి ప్రజల డబ్బు అని వారి అభిప్రాయం.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, హుండీ ద్వారా కాని, సేవల ద్వారా కాని ప్రజలంతా తమ డబ్బును తీసుకువచ్చి భగవంతునికి సమర్పిస్తున్నారు కాబట్టి ఇది ప్రజల డబ్బు. పబ్లిక్ మనీ అవుతుంది. ఈ పబ్లిక్ మనీ ఏ విధంగా ఖర్చు అవుతుందనే విషయాన్ని చట్ట సభలలో చెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ప్రభుత్వానికి చెప్పాల్సిన బాధ్యత టీటీడి దేవస్థానానికి ఉంది. అన్ని ప్రభుత్వ సంస్థలకు సంబంధించిన ఆడిట్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ నివేదికలు సభకు ఆమోదం కోసం వస్తుంటాయి. కాని, టీటీడీకి సంబంధించిన ఆడిట్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ నివేదికలు మాత్రం రావడం లేదు. అవి ఏమైనా రహస్యమా అంటే అదీ కాదు. టీటీడీ తాలూకు

ఆడిట్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టులను టీటీడి మేనేజ్‌మెంట్ కమిటీ చూస్తుంది. మేనేజ్‌మెంట్ కమిటీ ఈ రిపోర్టును టీటీడి బోర్డుకు సమర్పిస్తుంది. మరల బోర్డు ఆఫ్ డైరక్టర్లు ఆ రిపోర్టును ప్రభుత్వానికి సబ్‌మిట్ చేస్తుంది. అందుచేత కాన్ఫిడెన్షియల్ కాదనేది నా అభిప్రాయం. ప్రభుత్వానికి కూడా సబ్‌మిట్ చేయడం జరుగుతోంది. దానిని ప్రభుత్వం వద్ద ఆగిపోయే పరిస్థితి లేకుండా సభకు ఎందుకు సబ్‌మిట్ చేయడం లేదని అడుగుతున్నాను. ప్రజాప్రతినిధులతో కూడిన సభ కాబట్టి యంత్రాంగానికి అకౌంట్‌బిలిటీ ఉంది. మనం కూడా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. నిధులు దుర్వినియోగం అయిపోతుంటే మీరంతా సభలో కూర్చొని చేసే పని ఏమిటని అడిగితే మనం కూడా ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది కాబట్టి దానిని గమనించాల్సిన అవసరం ఉంది. అదే విధంగా, ఆస్తుల వివరాలు, ఆభరణాల వివరాలను టీటీడి వెబ్‌సైట్‌లో పెడుతున్నామని గతంలో మంత్రి గారు సభలో చెప్పారు.

మ. 2.00

మొన్న హైకోర్టులో టిటిడి తరఫున అధికారులు కౌంటరు దాఖలు చేశారు. ఇది స్ట్రిక్ట్‌లీ కాన్ఫిడెన్షియల్ సమాచారం, సెక్యూరిటీ పరంగా దీనిని మేము వెబ్‌సైట్‌లో పెట్టము అని చెప్పడం జరిగింది. ఇదెక్కడి అన్యాయమండీ? మంత్రిగారు ఇచ్చిన హామీకి విలువ లేకుండా అధికారులు కౌంటరు దాఖలు చెయ్యడం సవ్యమైనటువంటి విధానం కాదు. ప్రతిదీ పారదర్శకంగా ఉండాలి. సెక్యూరిటీ పరంగా నగల వివరాలన్నీ ప్రజలకు తెలిస్తే మేము కాపాడలేము అనడం సరైన విధానం కాదు. The Government is competent and it is powerful too. మాకు చేతకాదు, సెక్యూరిటీ చూడలేము, అందుకని ప్రజలకు చెప్పము అంటే ఎలా? మంత్రిగారు కౌంటరును సరిచేయవలసిందిగా కోరుతున్నాము. అదే విధంగా టిటిడి ఆస్తుల విషయంలో కూడా పారదర్శకత ఉండాలి. వీటన్నింటినీ సభ దృష్టికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాము. సభకు ఆడిట్ రిపోర్టులు వచ్చే విధంగా చూడాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బోర్డ్ మెంబర్ల విషయంలో లిసర తుడా ఛైర్మన్ ను కొత్తగా చేర్పించారు. తుడా ఛైర్మన్ ఉండవలసిన అవసరం లేదు. ఆ పేరును డిలీట్ చేయాలి. లేదంటే తరువాత మునిసిపల్ ఛైర్మన్ కూడా నాపేరును చేర్చమని కోరతారు. అటువంటిది లేకుండా చేయాలి.

బోర్డు మెంబర్లు, లెజిస్లేటర్లు మెంబర్లుగా ఉండాలి. ఒక ఎమ్ఎల్‌సి, ఇద్దరు ఎమ్ఎల్ఏలు మొత్తం ముగ్గురు లెజిస్లేటర్లను తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. ఆ మేరకు టిటిడి యాక్టులో అమెండ్‌మెంట్ తీసుకురావాలని మంత్రిగారిని కోరుతున్నాను. క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్ ఉన్నటువంటి వారిని బోర్డు సభ్యులుగా నియమించడం జరుగుతోంది. ఇది చాలా దురదృష్టకరమైన విషయం. ప్రతి చిన్న పోస్టుకు కూడా పోలీసు వెరిఫికేషన్‌ను తెప్పించుకొని సరిగ్గా ఉన్నదా లేదా అని చూస్తాము, కానీ 60,70 కేసులు ఉన్నవారిని కూడా బోర్డు సభ్యులుగా నియమించడం జరుగుతోంది. అటువంటి వారు ఆ పదవిలో ఉండి ఏమి న్యాయం చెయ్యగలుగుతారు? ఫలానా అని పేరు చెప్పనవసరం లేదు. గతంలోని యాంటిసిడెంట్స్ తెప్పించుకొని కేసులు లేనటువంటివారిని నియమించవలసిందిగా కోరుతున్నాము. యాక్టులో ఒక ప్రొవిజన్ మేనేజింగ్ కమిటీ అని ఒకటి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ అని ఒకటి పెట్టారు. బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో పది మంది నాన్ అఫీషియల్ మెంబర్లను వేశారు. మేనేజ్‌మెంట్ కమిటీలో 5 మంది సభ్యులు నాన్ అఫీషియల్ మెంబర్లుగా ఉంటారని అన్నారు. పోనీ వీళ్లెవరన్నా బయటవాళ్లా అనుకుంటే ఆ పదిమందిలోనే ఈ 5 మంది మెంబర్లను తీసుకుంటారట. అంటే బోర్డ్ ఆఫ్ డైరక్టర్లలో ఉన్న పదిమందిలో నుండి మేనేజ్‌మెంట్ కమిటీకి సంబంధించి 5 మంది సభ్యులని తీసుకుంటారట. ఒక సంవత్సరం వాళ్లు చేస్తారట, తరువాత వీళ్లు పక్కకు వెళ్లిపోతారు, రెండో సంవత్సరం ఈ

అయిదుగురు పక్కకు వెళ్లిపోయి మిగతా అయిదుమంది వచ్చి మేనేజ్‌మెంట్ కమిటీలో పార్టిసిపేట్ చేస్తారట. ఇదెక్కడి పద్ధతి? ఇది సరైన విధానం కాదు. దీనివల్ల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లని డార్క్‌నెస్‌లో ఉంచడమవుతోంది. అందరు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లకి తెలియనటువంటి పరిస్థితి వస్తోంది. ఎవరినైనా ఏ విషయం అడిగితే నాకు తెలియదు అంటారు. కాబట్టి ఈ డూప్లికేషన్‌ని తొలగించాల్సిన అవసరం ఉంది. మేనేజ్‌మెంట్ కమిటీ వేరే, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్సు వేరే అని కాకుండా రెండూ కలిపి వారికి అన్నీ బాధ్యతలు ఇవ్వాలి. పదిమందికి పూర్తి అధికారాలు ఇచ్చి వారిని బాధ్యులను చెయ్యాల్సిన అవసరమున్నది. శ్రీ రాఘవన్ కేసులో హైకోర్టు డివిజన్ బెంచ్ ఒక కామెంట్ చేయడం జరిగింది. In a case between Sri T.K. Raghavan Vs State of Andhra Pradesh, the Division Bench of High Court held thus; "Board of Trustees, the Committee or the Executive Officers are only the administrators of the property and offerings donated. They can have no right of ownership in themselves and they cannot thus, decide or do anything against the interest of the right of the owner i.e. in the instant case, LORD VENKATESHWARA". "No Administrator, whether appointed under the Act or otherwise can take liberty to destroy sanctity and holiness of the Tirumala Tirupati Devasthanams and domain of Lord Venkateshwara, which domain extends to all seven hills called 'TIRUMALA'." తిరుమల యొక్క పవిత్రతను భంగం కలిగించే హక్కు ఏ ఒక్కరికీ లేదు. దానిని కాపాడవలసిన బాధ్యత మనందరిపైన ఉన్నది. ఛైర్మన్ గారికి ఏదైనా కంప్లైంట్ ఇస్తే మీ ఇష్టం వచ్చినట్లు వ్రాసుకోండి అంటే ఎలా? ఛైర్మన్ పదవిలో ఉన్నప్పుడు అన్ని బాధ్యతలు తీసుకోవాలి. పబ్లిక్ గ్రీవెన్సెస్‌కు సంబంధించిన వాటికి సమాధానం చెప్పవలసిన బాధ్యత బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లందరికీ ఉండాలి.

దర్శనం విషయమై రోజుకు 40 Cవేల మందికి అవకాశముంది అని అన్నారు. కానీ, పండుగ రోజుల్లో రమారమి లక్షమంది భక్తులు అక్కడకి వస్తున్నట్లు పత్రికలలో చూస్తున్నాము. మరి లక్షమందికి సరిపడా వసతులు కల్పించడం లేదు. దర్శనానికి కూడా నలభై వేల మందికి మాత్రమే అవకాశం కల్పిస్తున్నారు. దానిని పెంచవలసిన అవసరం ఉంది. ఈ మధ్య ఒక వార్త వచ్చింది. తిరుపతిలో ఒక హాల్ట్ పెట్టి , అక్కడ రెండురోజులు భక్తులను ఉంచి తరువాత తిరుమల స్వామి దర్శనం కల్పించేటువంటి ఆలోచన బోర్డు వారు చేస్తున్నారనే వార్త వచ్చింది. అయితే, దానిని ప్రజలెవరూ అంగీకరించరు. ఎందుకంటే 15,18 గంటలైనా సరే క్యూలో నుంచునైనా స్వామివారిని దర్శించుకుందామని ప్రతివాళ్లు కొండమీదకి వెళ్లిపోదామని ప్రయత్నం చేస్తారు తప్ప, ఒకటి రెండు రోజులు కొండ కింద ఉందామనే ఆలోచన ఉండదు. కాబట్టి, ఈ విషయమై తగు చర్యలు తీసుకొని కొండ మీదనే వసతి సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉన్నది. ఈ మధ్యనే దర్శనం విషయమై సుప్రీంకోర్టు న్యాయవాది మానవ హక్కుల కమీషన్‌కు రిపోర్టు చేయడం జరిగింది. క్యూ కాంప్లెక్స్‌లో మమ్మల్ని బంధించారు, ద ర్శనం చేసుకునేటప్పుడు తోసివేయడం వల్ల మూడడుగుల దూరంలో పడిపోయామని ఆయన తన రిపోర్టులో పేర్కొన్నారు. ఇప్పటికీ క్యూలో ఉన్న భక్తులను తోసివేయడమనే విషయంపై దృష్టి పెట్టవలసిన అవసరమున్నది.

శ్రీ విజయ్‌మాల్యా, అంబానీ వంటి ప్రముఖులను ప్రత్యేకంగా ద ర్శనానికి తీసుకెళ్లమనండి, కానీ ఒక్కొక్కరికీ అరగంటపైన దర్శనం ఇప్పిస్తే దానివల్ల రెండు మూడు గంటలు క్యూని ఆపివేయడం జరుగుతోంది. దీని వల్ల సామాన్య భక్తులకు ఆటంకం కలుగుతోంది. అంతసేపు వారికి VVIP సేవలను ఇవ్వడం, దేవుడి దగ్గర అంతసేపు వారిని ఉంచడమనేది సరైన విధానం కాదు. అందుకు ప్రభుత్వం తగిన ఆదేశాలు ఇవ్వవలసిన అవసరం ఉన్నది.

అధ్యక్షా, సేవా టికెట్ల విషయంలో కంప్యూటర్ల ద్వారా అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి, వాటిని అరికట్టవలసిన అవసరమున్నది. అభిషేకం టికెట్లు చూసినట్లయితే 2032వ సంవత్సరం వరకు రిజర్వేషన్ అయిపోయాయి. సుప్రభాతంకు సంబంధించిన సేవలు 2019వ సంవత్సరం వరకూ రిజర్వ్ చేయబడ్డాయి. అర్చన, తోమాల, తిరుప్పావడ సేవలు 2019 సం. వరకు రిజర్వేషన్ చేయబడింది. వస్త్రాలంకరణ సేవ 2030వ సంవత్సరం వరకు రిజర్వేషన్ చేయబడింది. మరో కుటుంబానికి 2060వ సంవత్సరం వరకూ రిజర్వ్ అయిపోయాయి. ఈ విధంగా కంప్యూటర్‌ని హైజాక్ చేసినటువంటి ఉద్యోగులు 300మంది ఉన్నారని చెప్పడం జరిగింది. దీని మీద బోర్డు వారు ఏ నిర్ణయం తీసుకున్నారు? సంవత్సరానికి ఒక వస్త్రం టికెట్, అయిదు సేవా టికెట్లు అనుమతిస్తున్నామని చెప్పడం జరిగింది. ఎన్నాళ్లు ఇది ఒక వంద రోజులకా? దానికి ఒక లిమిట్ ఉండాలి కదా! ఏదైనా ఒక ఫ్లాప్ సినిమా ఉంటే రేపు ఫ్లాప్ అయిపోతుందేమో అని ముందే రిజర్వేషన్ చేసుకోడానికి తాపత్రయపడతారు. ఇదేమీ ఫ్లాప్ సినిమా కాదు, స్వామి వారు పాప్యులారిటీ తగ్గే దేవుడు అంతకంటే కాదు, వారు ఎప్పుడూ కలకాలం కళకళలాడుతూ ఉండే దేవుడు. కాబట్టి 60 సంవత్సరాల వరకు రిజర్వేషన్ ఇచ్చేటువంటి పరిస్థితి ఉంటే, సామాన్య భక్తుల తాలూకు పరిస్థితి ఏమిటి? కాబట్టి, సంవత్సరమో, రెండు సంవత్సరాలో టైం లిమిట్ పెట్టండి. ఆ టైం లిమిట్ కంటే ఎక్సెస్ ఉన్నవాళ్లని రద్దు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము సార్.

మ.2.10

తర్వాత ప్రధాన అర్చకుల విషయం. దేవుడికి సేవ చేయాల్సిన వాళ్లు అర్చకులు. స్వామికి సేవ చేసే వాళ్లు మానవులకు చేసే సేవలలో పాల్గొన కూడదు. ఇది సర్వీసు రూల్సుకు వ్యతిరేకం. కాని దురదృష్టవశాత్తు ఆలయ ప్రధాన అర్చకులు ఇతర రాష్ట్రాలకు వెళ్లి అక్కడ యజ్ఞాలు, యాగాలు చేసే పరిస్థితి ఏర్పడింది. టిటిడి డ్యూటీలకు వెళ్లకుండా వివాహాలు వంటి వాటికి వెళ్లడం, రాజకీయ నాయకులు అధికారం కోసం చేసే యజ్ఞాలు కూడా వారే నిర్వహించే పరిస్థితి రావడం, మరొక దేవాలయం చేసే యజ్ఞాలలో పాల్గొనడం జరుగుతోంది. తర్వాత, వారి ముగ్గురు పిల్లలను పాత సేవా సర్టిఫికెట్ ఆధారంగా చేసుకుని అర్చకులుగా నియమించింది. ఆ బోర్డు తీర్మానాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. రద్దు చేసిన దానిని తిరిగి ఏ కండిషన్సు మీద రెస్టోర్ చేసారు? మళ్లీ వారిని ఎపాయింట్ చేసి ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. ఇలాంటి అవకతవకలు జరిగేయి.

నేను అడిగేది, స్వామి వారి కైంకర్యం పద్ధతులు ఎంతమంది అర్చకులకు తెలుసు? పవిత్రోత్సవం గాని, పుష్పయాగం గాని, బ్రహ్మోత్సవం గాని ఎంతమంది వీటిలో నిష్ణాతులు ఉన్నారని ప్రశ్నిస్తున్నాను. కేవలం ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వారి మీద ఆధారపడుతున్నాం తప్ప, మనం డెవలప్ చేసుకునే పరిస్థితి లేదు. ఈ రోజు ఐఎఎస్ ఆఫీసర్లకు రిఫ్రెషర్ కోర్సులు పెడుతున్నాం. అలాగే అర్చకులకు కూడా పెట్టండి. పవిత్రోత్సవంలో గాని, బ్రహ్మోత్సవాలలో గాని అన్ని ఉత్సవాలలోనూ వాళ్లంతట వాళ్లు సమర్థత తెచ్చుకునేలా చర్య తీసుకోవాలి.

అలాగే అంబాని గారు గెస్టుహౌసుకు వస్తే దేవాలయ ప్రధాన అర్చకులు అక్కడకు పోయి ఆయనకు ఆశీస్సులు అందించవలసిన ఖర్మ ఏమి వచ్చింది సార్? It is a sort of insult to God. ఇది సరైన విధానం కాదు. ప్రజలు వీటిని హర్షించరు. సర్వీసు రూల్సు ప్రకారం వారి మీద చర్యలు తీసుకోవాలి. చర్యలు తీసుకోకపోవడం వల్లనే ఈ ప్రమాదం వచ్చే పరిస్థితి వుంది. మమ్మల్ని ఎవరూ ఏమీ చెయ్యలేరు. ఏ మంత్రి గారైనా వచ్చినపుడు ఐదు నిమిషాల సేపు హారతిస్తాం, వారు మమ్మల్నేం చెయ్యరు అనే పరిస్థితిలో వారుండటం దురదృష్టకరం. అర్చకులైనా ఎవరైనా ఇన్‌డిసిప్లిన్డ్‌గా వుంటే వారి మీద చర్య తీసుకోవాలి.

అలాగే వసతి. ప్రస్తుతం 50 వేల మందికి అక్కడ వసతి వుంది. మరో 50 వేల మందికి వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలి. అలాగే అక్కడి ప్రైవేటు గెస్టు హౌసులు ఫైవ్ స్టార్ హొటల్సులాగా మారిపోయాయి. అవి విహార కేంద్రాలుగా మారిపోయాయి తప్ప, భక్తి కేంద్రాలుగా వుండటం లేదు. వాటి మీద కూడా టిటిడి వారు అజమాయిషి తీసుకోవాలి. దానికేం చెయ్యాలో చేయండి. వాటి మీద సూపర్‌విజన్ దేవస్థానం తీసుకుని వాటిని సరైన పద్ధతిలోకి తీసుకురావలసిన అవసరం ఉంది. అక్కడ నాన్‌వెజ్‌లను తింటున్నారు. మందు తాగుతున్నారు. ఇటువంటి అవాంఛనీయ కార్యకలాపాలను అరికట్టవలసిన అవసరం ఉంది.

దిగువ తిరుపతిలో 54 బ్రాందీ షాపులున్నాయి. ఇవన్నీ ఎవరి కోసం? పిల్‌గ్రిమ్స్ కోసం. ఇవన్నీ పైకి తెచ్చుకునే పరిస్థితి వుంది. కొండ మీద ఇటువంటి నిషిద్ధమైన కార్యక్రమాలు జరగకుండా చూడాల్సిన అవసరం ఉంది.

అలాగే ఉచిత లడ్డూని రద్దు చేశారు. ఇంత డబ్బు వస్తోంది దేవుడికి. ఉచిత లడ్డూని రద్దు చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? చిన్న లడ్డూని ఇచ్చేవారు, భక్తిపూర్వకంగా వుండేది. దయచేసి దానిని పునరుద్ధరించండి. ఇప్పుడు రెండున్నర లక్షల లడ్డూలు మాత్రమే తయారవుతున్నాయి. 5 లక్షల లడ్డూలకు డిమాండు ఉంది. వాటిని తయారు చేయడానికి ఏ విధమైన యంత్రాంగం కావాలో ఏర్పాటు చేయాలి.

తలనీలాలను ఒకేరోజు 30 వేల మంది సమర్పిస్తున్నారు. వాటికి కావలసిన ఏర్పాట్లు లేవు. కళ్యాణ కట్టలను అదనంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. 6 గంటల సేపు వేచి వుండాల్సిన పరిస్థితి వుంది అక్కడ. మోహనరెడ్డి గారు 3 గంటలు నిలబడ్డారట. వీటి మీద చర్యలు తీసుకోవాలి.

తర్వాత 383 బస్సులున్నాయి. నిజానికి లక్ష మందికి సరిపడా బస్సులు కావాలి. కాబట్టి మరో 200 బస్సులను వేస్తే తప్ప న్యాయం జరిగే పరిస్థితి లేదు. అలాగే పనికిమాలిన బస్సులను నడుపుతున్నారు. బయట మంచి హైటెక్ బస్సులు నడుపుతున్నారు. అది ఇంటర్నేషనల్ పిల్‌గ్రిమ్ సెంటర్. ఫారెనర్సు ఎంతోమంది వస్తున్నారు. కాబట్టి మంచి బస్సులను వేయించండి. కనీసం ఓ 100 మంచి బస్సులనైనా వేయించండి.

శ్రీకృష్ణదేవరాయలు ఇచ్చిన నగల గురించి ఎన్నో కథలు వస్తున్నాయి. ఎవరిచ్చారు? ఇచ్చారా లేదా? ఇస్తే లిస్టు ఉందా? లిస్టు లేదంటారు. అంటే ఇవ్వలేదా? ఇచ్చేవుంటారని ఒక కథనం. రిఫరెన్సులు, రికార్డులు లేవా అని ఒకటి. కరిగించి వుంటారని మరొకటి. ఇటువంటి రకరకాల కథనాలు రావడం నిజంగా దురదృష్టకరం. ఇప్పుడు శ్రీకృష్ణ దేవరాయలు 500 సంవత్సరాల పట్టాభిషేకోత్సవాలు చేస్తున్నారు. అధ్యక్షా, ఈ ఉత్సవాలకు అవసరమైన రూ.5 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదు. టిటిడి వారి నుంచి తీసుకున్నారు. రూ.4 కోట్లు అక్కడ నుంచి తీసుకున్నారు. ఒక కోటి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తామని చెప్పారు. అది కూడా వారి దగ్గర లేక టిటిడి నుండి అడ్వాన్సుగా తీసుకున్నారు. కనీసం ఆ ఉత్సవ కమిటీకి ఎండోమెంట్సు మినిస్టరు ఛైర్మన్‌గా వున్నారా? లేదు. సాంస్కృతిక శాఖ వారు దానికి ఛైర్మన్. ఇది సాంస్కృతిక కార్యక్రమం. ఇది భక్తికి సంబంధించిన కార్యక్రమం కాదు. సాంస్కృతిక కార్యక్రమాలకి తిరుపతి దేవస్థానం నిధులను డైవర్టు చేయడాన్ని మేము అపోజ్ చేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయాలి. జస్టిస్ జగన్నాధరావు కమిషన్ రిపోర్టు

ఇచ్చారు. వాధ్వా కమిషన్ రిపోర్టు ఇచ్చారు. 6 నెలలు దాటిపోయింది ఆ కమిషన్సు రిపోర్టులిచ్చి. వాటిని హౌసులో పెట్టండి సార్.

ఒక నెల క్రితం రూ.300 కోట్ల విలువైన వజ్రాల తాబేలు ఒక రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లో దొరికింది. పోలీసులు, స్టింగ్ ఆపరేటర్స్ పట్టుకున్నారు. అది ఎక్కడ నుంచి వచ్చిందనేది ఎంక్వయిరీ చేస్తున్నారు. గ్రీన్ డైమండ్ స్టింగ్ ఆపరేటర్సు ద్వారా పట్టుకున్నారు.

శ్రీ గాదె వెంకట రెడ్డి : వీరభద్రరావు గారూ, అది నిజం కాదు. దేవస్థానం అధికారులు ఎంక్వయిరీ చేశారు. తాబేలూ లేదు, బంగారమూ లేదు. వజ్రాలూ లేవు.

శ్రీ దాడి వీరభద్రరావు : మీడియాలో వచ్చిన దానిని మీ దృష్టికి తెచ్చాను. But still we are having our own doubts. ఆ మీడియా వారిని మేము పట్టుకుంటాము. స్టింగ్ ఆపరేటర్స్ అంటే అందులో దొరికేవుంటాయి. దొరకకుండా వుండవు. రూ.300 కోట్లు అంటున్నారు కాబట్టి మరొకసారి ఎగ్జామిన్ చేయించండి. మేము చెప్పేది, పరిపాలనని కూడా బాగు చేయించండి సార్.

గౌరవ సభ్యులు ఆవు నెయ్యి గురించి మాట్లాడేరు. ఢిల్లీ తాలూకు వారికి కాంట్రాక్టు ఇచ్చారు. నాకు తెలిసి అక్కడ గేదెలే తప్ప ఆవులు లేవు. తక్కువగా ఆవులున్నాయి. ఆవు నెయ్యిని సరఫరా చెయ్యాలి. అక్కడ ఆవు నెయ్యి దొరికే అవకాశం లేదు, గేదె నెయ్యి తప్ప అని అంటున్నారు. అందుచేత ఎగ్జామిన్ చేయించాలి.

పరిపాలన సక్రమంగా జరగాలి. అలా జరగడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అన్ని విధాలా తగిన చర్యలు తీసుకుని దేవాలయాన్ని ప్రజలకు అందుబాటులో వుండేలాగా తగిన సౌకర్యాలు కల్పించేలాగా, ఎక్కడా అవినీతి లేకుండా, అక్రమాలు జరగకుండా, ఎవరు అవినీతికి పాల్పడినా వారి మీద స్ట్రింజెంట్ యాక్షను తీసుకుని దేవాలయాన్ని బాగు చేయాలని కోరుతున్నాను.

మ. 2.20

తప్పులు ఉంటే దెబ్బతింటాం. ఇంతకు ముందు సోదర సభ్యుడు మాట్లాడుతూ ఒక మాట చెప్పారు. చంద్రబాబునాయుడు గారి హయాంలో కూడా ఈయన ఛైర్మన్‌గా ఉన్నారని చెప్పారు. చంద్రబాబునాయుడు గారి సమయంలో కూడా ఈ ఛైర్మన్ గారు ఉన్నారు నిజమే. ఉన్న తరువాత దాని ఫలితం ఏమైంది. వారు చేసిన పాపాలు మా మీద కూడా పడ్డాయి. ప్రభుత్వంలో మేము లేకుండా వెళ్లిపోయాము. మీరు మళ్లీ అతణ్ణే నియమించారు. ఆయన్నే వేయడం వల్ల ఏమైందో మీకు తెలుసు. మనుషులే లేచిపోయారు. మరో ప్రభుత్వం పడిపోయింది. మళ్లీ ఇంకో ప్రభుత్వం ఏర్పడుతుంది. అందుచేత మంచి వారిని వేయండి సార్.

(అంతరాయం)

SRI GADE VENKATA REDDY: Sir, you want a comprehensive reply or short reply?

MR. CHAIRMAN: You go ahead, no problem

శ్రీ గాదె వెంకటరెడ్డి : తిరుమల తిరుపతి దేవస్థానం విషయాలకు సంబంధించి ఆమోస్ గారు, నెయ్యి గురించి, వెంకటేశ్వరరావు గారు సేవా టికెట్స్ విషయంలో జరిగిన అవకతవకల గురించి మరో ప్రశ్న వేశారు.

మీరు ఈ విషయాలపై షార్ట్ డిస్కషన్‌కి అలౌ చేశారు. షార్ట్ డిస్కషన్‌కి సంబంధించినంత వరకు 20 మంది సభ్యులు పార్టిసిపేట్ చేశారు.

మిస్టర్ ఛైర్మన్ : 24 మంది సభ్యులు మాట్లాడారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి : సారీ. 24 మంది సభ్యులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఒక మాట మనవి చేయాలి. భారత దేశంలో ఉన్న దేవాలయాలన్నింటిలో ఇంత పవిత్రమైన దేవాలయం, పరిశుభ్రమైన దేవాలయం, ఇంత మేనేజ్‌మెంట్ ఉన్న దేవాలయం మన దగ్గర తప్ప మరెక్కడా లేదన్న విషయాన్ని మీకు ఒకసారి జ్ఞాపకం చేస్తున్నాను. సేవా టికెట్స్‌లో కొన్ని పొరపాట్లు జరిగినట్లు చెప్పారు. ఒప్పుకొంటున్నాను. సేవా టికెట్స్‌కి సంబంధించినంత వరకు కొంత మంది ఉద్యోగులు తప్పుడు పనులు చేశారు. దానికి సంబంధించి కొంత మందిపై ఎంక్వైరీ జరిపి యాక్షన్ తీసుకొన్నాము. సస్పెండ్ చేశాము. కొందరిపై క్రిమినల్ కేసులు పెట్టాం అన్న మాట కూడా మనవి చేస్తున్నాను. ఈ 'మేల్‌ఛాట్ వస్త్రాలంకరణ' విషయంలో బల్క్ క్వాంటిటీగా రిజిస్టర్ చేసిన వారందరి టికెట్స్ మేము రద్దు చేశాము. అందుకనే, ఇక 90 రోజుల్లోపల ఈ టికెట్ రిజర్వు చేసిన వారికి ప్రిఫరెన్స్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాము. తిరుమల తిరుపతి దేవస్థానం క్రింద ఈనాడు 74 సేవా కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఆన్‌లైన్‌లో 'సేవా టికెట్స్'ని బుక్ చేసుకోవచ్చు. పద్ధతి ప్రకారంగానే జరుగుతుంది. 'సేవా టికెట్స్' మరియు "డాలర్ శేషాద్రి"కి సంబంధించిన రెండు అంశాలను రమణకుమార్ గారు డీల్ చేశారని మనవి చేస్తున్నాను. తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించిన అంశాలపై కూడా క్రిమినల్ కేసులను నమోదు చేయడం జరిగింది. ఈ కేసులన్నీ మరియు సేవా టికెట్స్‌కి సంబంధించిన అవకతవకలు, రెస్పాన్సిబుల్ పర్సన్ కానీయండి, ఎవరున్నా వారందరిపైన చర్యలు తీసుకోవాల్సిందిగా మేము డి.జీ.పి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. మీరు రెఫర్ చేయబడిన కేసులను తప్పకుండా ఒక మాసంలో One month is the maximum time to finalize the case. ఎవరైతే తప్పు చేశారో, వీరంతా కారకులని అని అన్నప్పుడు తప్పకుండా యాక్షన్ తీసుకోవాల్సిన అవసరం ఉంది. వీరి విషయంలో ఎవరు చెప్పినా మొహమాటమే లేదని మనవి చేస్తున్నాను. తప్పక చర్యలు తీసుకొంటామని మనవి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : ఎవరు చూస్తున్నారండీ.

శ్రీ గాదె వెంకటరెడ్డి : డి.జీ.పి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు.

శ్రీ దాడి వీరభద్రరావు : నాకు తెలిసినంతవరకు నాగేశ్వరరావు అని ఇన్‌స్పెక్టర్ స్థాయి వారే అక్కడ చూస్తున్నారని తెలిసింది. ఈ విషయాన్ని దయచేసి గమనించండి. వారి వల్ల న్యాయం జరుగుతుందా అనేది కూడా ఆలోచన చేయండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి : డి.జీ.పి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారికి ఇచ్చాం. ఇక్కడ ప్రైమాఫేసీ టేకప్ చేశాం. అయినా మేము టి.టి.డి.కి డైరెక్షన్ ఇస్తాం. ఎంక్వైరీ వేశాం, ఎంక్వైరీ పెండింగ్‌లో ఉందన్న సమాధానం కాదు. ఈ అంశాలన్నీ పూర్తి కావాల్సిన బాధ్యత మీపై ఉందని, రెండు నెలల లోపు అన్ని కేసులు పరిష్కారం చేసి, సంబంధిత వ్యక్తులను అవసరమైతే డిస్‌మిస్ చేయమన్నాము. ఉద్యోగస్థులకు సంబంధించిన కరప్షన్ విషయాల్లో మొహమాటం లేదు. ఈ సేవాటికెట్స్‌కి సంబంధించినంతవరకు కూడా దాని విషయం మనవి చేస్తున్నాను.

శ్రీ బి. మోహనరెడ్డి : శేషాద్రి అంటున్నారు. డాలర్ శేషాద్రి అంటున్నారు.

శ్రీ గాదె వెంకటరెడ్డి : డాలర్ శేషాద్రి విషయంలోనే 300 డాలర్లకు సంబంధించి ఒక అభియోగం ఉంది. అతనిని మొదట సస్పెండ్‌చేశారు. తరువాత రీఇన్‌స్టేట్ చేశారు. ఇప్పుడు ఆయనకు 60 సంవత్సరాలు దాటి పోయాయి కాబట్టి ఆయన సర్వీసులో లేరు. దానికి సంబంధించినంతవరకు కూడా కమీషన్ ఆఫ్ ఎంక్వైరీ' ప్రభుత్వం వేసిందన్న మాట మీకు మనవి చేస్తున్నాను. ఈ నాణెములకు సంబంధించినంత వరకు, బంగారానికి సంబంధించినంత వరకు, తిరుమల తిరుపతి దేవస్థానం ఏ విధంగా ఉండాలి అనే విషయమై జస్టిస్ జగన్నాథం కమీషన్ ఏర్పాటు చేయడం జరిగింది. వీరభద్రరావు గారు ఆ రిపోర్టుని ఆరు మాసాల్లో సభలో పెట్టాలని అన్నారు. జగన్నాథరావు గారు రిపోర్టుని గవర్నమెంట్‌కి సబ్మిట్ చేశారు. దాన్ని గతక్యాబినెట్ మీటింగ్‌లో అప్రూవ్ చేశాము. ఈ సభ ముందు పెట్టాలని వారు అడిగారు. కానీ ఒకటి యాక్షన్ టేకెన్ రిపోర్టు తీసుకొన్న తరువాత, దీనిపై ఏమి యాక్షన్ తీసుకొన్నామన్న విషయం తప్పక సభముందు పెడతానని మనవి చేస్తున్నాను. రమణ కుమార్ రిపోర్టుకి సంబంధించినంత వరకు కూడా, మాకు ఎవర్నీ రక్షించాలన్న ఉద్ధేశ్యం లేదని మనవి చేస్తున్నాను. ఈ తిరుమల పవిత్రతను కాపాడాలనే ఉద్ధేశ్యం మాకు ఉందని మనవి చేస్తున్నాను.

యాత్రికులకు సంబంధించిన సౌకర్యాల గురించి చాలా కార్యక్రమాలు చేశాం. ఒక లక్ష మంది యాత్రికులు రోజూ వస్తారని సభ్యులు చెప్పారు. ఒక్కోసారి 40,50 వేల మంది వస్తుంటారు. 50 వేల మందికి మాత్రమే సరిపడ అకామడేషన్ ఉందని అనుకొంటున్నాము. కానీ, భూ భారతి పేర క్రింద ఒక పెద్ద కాంప్లెక్స్ కట్టి వారికి అక్కడే అకామడేషన్ ప్రొవైడ్ చేయాలన్న ఆలోచన ఉంది. పిలిగ్రమ్ సెంటర్లకు సంబంధించినంత వరకు we are doing our best. తిరుమల తిరుపతి దేవస్థానం ట్రాన్స్‌పోర్ట్ విషయంలో, ఉచిత సౌకర్యాలు కల్పించడంలో, తిరుపతి నుండి తిరుమలకు భక్తులను చేరవేసే కార్యక్రమాలు కానీయండి, ఇటువంటి కార్యక్రమాలు అనేకం చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

మూవబుల్, ఇమ్మూవబుల్ ప్రాపర్టీస్ విషయంలో, నేను కూడా ఈ తాళాలు ఇతర వ్యవహారాలను వెళ్లి పరిశీలించాను. ఇద్దరి దగ్గర తాళాలు ఉంటున్నాయి. ఒక్కాయన దగ్గరే తాళాలు ఉండవు. రెండుచోట్ల తాళాలు ఉన్నాయి. భద్రంగా ఉన్నాయి. దీంట్లో పోయేది ఏమీ లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : తాళాలు భద్రంగానే ఉన్నాయి కానీ లోపల నగలు మాత్రం పోయాయి.

శ్రీ గాదె వెంకటరెడ్డి : నేను చూసి వచ్చానని చెప్పాను కదా. ఈ విషయంపై క్లియర్ చేశాను కదా. మళ్లీ వక్రీకరిస్తే ఎట్లా? I also inspected to know as to how the system is working. దాని విషయంలో డౌటే లేదు.

(అంతరాయం)

అయ్యా నాకు ఉన్న సమాచారం ఇది. నీవు ఆ విధంగా చెపితే నేనేమి చెపుతాను. This is the information which I have.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి : డాలర్ శేషాద్రి దగ్గర రెండు తాళాలు ఉన్నాయి.

శ్రీ గాదె వెంకటరెడ్డి : రెండు కీస్ ఉన్నాయండి. నేను విజిట్ చేసి చూశాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : నాకు తెలియక అడుగుతున్నాను. ఇద్దరి దగ్గర ఉన్న రెండు కీస్ ని ఒకే పర్యాయం పెడితే లాకర్ తెరుచుకుంటుందా?

శ్రీ గాదె వెంకటరెడ్డి : జగన్నాథరావు కమీషన్ కూడా చాలా క్లియర్‌గా చెప్పారు. రెండు చోట్ల రెండు తాళాలు ఉంటాయి. దీనికి సేఫ్టీ బాగా ఉంది. దేవస్థానానికి సంబంధించిన నగల విషయంలో అనుమాన పడాల్సిన అవసరం లేదు. శ్రీకృష్ణ దేవరాయలు 1509 సం. నుండి 1529 సం. వరకు పరిపాలించారు. 1512-13లో మొట్టమొదటి సారి ఆయన భార్య తిరుమలాదేవితో కలసి తిరుమల రావడం, కొన్ని నగలను ఇచ్చినట్లు రికార్డులో ఉంది. తరువాత రెండు మూడు పర్యాయాలు కూడా దేవస్థానానికి వచ్చారు. అలాగే కాళహస్తి కూడా ఆయన వచ్చారు. ఆయన వ్యక్తిగతంగా యాత్రలు, యుద్ధాలు జరిగినప్పుడు వచ్చారు. వచ్చినప్పుడల్లా ఏదో బంగారం ఇచ్చారన్న మాట ఉంది. ఇప్పటికి ఐదు వందల సంవత్సరాల క్రింద మాట. దానికి సంబంధించిన శిలా శాసనాలు కూడా ఉన్నాయన్నారు. దీని విషయంలో సమగ్ర విచారణ జరిపించి ఎంత బంగారం ఇచ్చారు, ఏమి ఇచ్చారన్నది కాకుండా, ఈనాడు బయట పడిన విషయమేమంటే, కిరీటాలు, ఇతర ఆభరణాలు శ్రీకృష్ణ దేవరాయలు ఇచ్చినట్లు లెక్కలో కనిపిస్తున్నాయి. అవి కూడా మిస్ కాలేదన్న మాట మీకు మనవి చేస్తున్నాను.

మ. 2.30

గోపురం విషయమై మిగిలిన బంగారంతో విమానం తయారు చేశారు అని ఉన్నది. కానీ రాయలు వారు ఇచ్చిన నగలు దుర్వినియోగం చేశారు, లోపల పెట్టారు అనే మాట అవాస్తవమని చెప్పకతప్పదని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, రాయల వారు స్వామికి ఇచ్చిన నగల తాలూకు లిస్టు మా దగ్గర లేదని చాలా కేటగిరికల్‌గా అన్నారు.

శ్రీ గాదె వెంకట రెడ్డి ః ఒక్క విషయం, సుమారుగా కొన్ని పీసెస్ ఉన్నాయని అన్నారు. ఈ విషయమై పేపర్లో కూడా వచ్చింది. I got it enquired and that there is a proof అని మీకు మనవి చేస్తున్నాను. తరువాత యుటిలైజేషన్ ఆఫ్ ఫండ్స్‌లో కానీ, బడ్జెట్‌లో కానీ చూస్తే, రూ.960 కోట్లు ఏ విధంగా ఖర్చు పెడుతున్నది, హుండీ ఆదాయాన్ని ఖర్చు పెట్టడం, భక్తులు ఇచ్చే వాటిని ఏ విధంగా ఖర్చు పెడుతున్నాము మొదలైనవన్నీ చెప్పమంటే చెబుతాను. ఆ రికార్డులన్నీ నా దగ్గర ఉన్నాయి. కానీ టైం చాలా తక్కువగా ఉన్నది. యుటిలైజేషన్ ఆఫ్ ఫండ్స్ విషయంలో there is no question of misuse. అందులో దీనికి సంబంధించిన బడ్జెట్ విషయమై గవర్నమెంట్ దృష్టికి వస్తుంది. కాబట్టి దీనిని గవర్నమెంట్ అప్రూవ్ చేస్తుందని కూడా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. The Government has got review powers on every issue. ఇందులో పొరబాటు జరిగిందని, తప్పులు జరిగాయని అంటున్నారు. Then we will definitely take action and we will settle the matter. వీటి మీద తప్పకుండా యాక్షన్ తీసుకుంటామని మనవి చేస్తున్నాను. ప్రోటోకాల్ విషయమై మహాద్వారం నుంచి దాదాపు 20 మంది దాకా పంపించడం జరుగుతోంది. అందులో చీఫ్ జస్టిస్, స్టేట్ మినిస్టర్లు, సెంట్రల్ మినిస్టర్లకు ఇవ్వడం జరుగుతోంది. అదేకాకుండా రీసెంట్‌గా

వికలాంగులకు సంబంధించి కూడా మహాద్వారం నుంచి కాకుండా, వారికి కూడా ప్రక్కన వేరేచోట నుంచి పంపించాలని టిటిడి బోర్డు నిర్ణయించింది. I think no body will have objection for it. హైకోర్టు కూడా ప్రభుత్వాన్ని దీనికే పరిమితమై ఉండండని చెప్పడం జరిగింది, దానిని మించి పోయే పరిస్థితి లేదని, మేము దానికే పరిమితమవుతున్నామని మీ అందరికీ మనవి చేస్తున్నాను. ఈ ప్రోటోకాల్ మెంబర్స్ అసెంబ్లీ నుంచి అయినా కావచ్చు, లేకపోతే శాసన మండలి సభ్యులు కావచ్చు, నేను ప్రివిలేజస్ కమిటీ ఛైర్మన్‌గా ఉండగా ఈ అంశాన్ని పరిశీలించి, దీనిపై ఒక జీవోను కూడా 2006లో తీసుకునచ్చాము. ఇందులో ప్రతి ఎం.ఎల్.ఏకు, ఎం.ఎల్.సి.కి తప్పనిసరిగా మర్యాదలు జరగాలి. వారికి తగిన ప్రాతినిధ్యం ఇచ్చి, వెంటనే స్వామి సన్నిధిలో బ్రేక్ దర్శనం ఇప్పించే విధంగా తగిన ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగింది. In addition to that, any recommendation letters given by them should also be honoured. వాళ్ళకు మేము చెప్పినది ఏమిటంటే, శని, ఆది వారాలలో ఒక టిక్కెట్టుకు రికమెండేషన్ ఇవ్వండని, తక్కిన రోజులలో దర్శనం కోసం రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు దానిని రిస్ట్రిక్ట్ చేయమని చెప్పడం కూడా జరిగిందని మనవి చేస్తున్నాను. ఎక్కువమంది సామాన్య భక్తులకు దర్శనం కల్పించాలన్న ఆలోచనతో స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నప్పుడు ఆ విధంగా తీర్మానాలు ఇచ్చారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం కూడా యాత్రికులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని రోశయ్యగారు చెబుతున్నారు. తప్పకుండా సభ్యులు చెప్పిన ఆలోచనలతో మేము ఏకీభవిస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను. నెయ్యికి సంబంధించినంతవరకూ ఢిల్లీలో ఒక కంపెనీ ఉంది, దానికి ఎక్స్‌పీరియన్స్ లేదు, ఎక్కువ గోవులు లేవనే మాటలు కొందరు మాట్లాడుతున్నారు. దీనిమీద ఒక కమిటీని వేయడం జరిగింది. అందుకు సంబంధించిన ఫైనాన్షియల్ ఎడ్వైజర్, డిప్యూటీ ఈ.ఓ. తదితరులు అక్కడకు వెళ్ళి పరిశీలించి వచ్చారు. దానికి సంబంధించి కొన్ని బ్రాంచీలు మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్‌లోనూ ఉన్నాయని, కాబట్టి నెయ్యికి సంబంధించినంతవరకూ తప్పేమి లేదనే అన్నారు. ఈ సప్లైలో కేవలం 3,000 టన్నులు being supplied by the Karnataka Federation Corporation. అందువల్ల దీని విషయంలో కూడా ఏమీ పొరబాటు జరగలేదు. తమిళనాడు కో-ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ నెయ్యిని సప్లై చేస్తుంటే, అందులో పొరబాటు జరిగితే దానిని క్యాన్సిల్ చేయడం జరిగింది. అందువల్ల ఈ విషయంలో అనుమానపడవలసిన అవసరం లేదు. తిరుమల తిరుపతి దేవస్థానంలో సుమారు 2,50,000 లడ్డూలు తయారు చేస్తున్నారు, వాటికి కావలసిన నెయ్యి కూడా అందుబాటులో ఉంటోంది. కానీ ఒక సూచన చేస్తున్నారు, that also we will give to the TTD to examine and to implement. పలమనేరులో గోశాలను ఎందుకు అభివృద్ధి చేయకూడదని గౌరవ సభ్యులు అన్నారు, ఇది చాలా మంచి నిర్ణయం. We will also direct the TTD to look into it. ఈ విషయంలో కూడా అన్ని చర్యలు తీసుకుంటామని మీ ద్వారా మనవి చేస్తున్నాను. అంతేకాదు గౌరవ సభ్యులు చాలా విషయాలు చెప్పారు, లడ్డూ ప్రసాదం చాలా చిన్నది అంటున్నారు. నాకు తెలిసినంతవరకూ లోపల దద్ధోజనం, చిన్న లడ్డూ ప్రసాదంగా అందరికీ పెడుతున్నారు. దేవుడి దర్శనం చేసుకుని, బయటకు వచ్చిన వెంటనే చిన్న లడ్డూని ఇస్తున్నారు...

(అంతరాయం)

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : ఒక్కోసారి లడ్డూ, పొంగలి, దద్ధోజనం కూడా పెడుతున్నారు.

శ్రీ గాదె వెంకట రెడ్డి : నేను మరొక మాట కూడా చెబుతున్నాను. Suppose if they do it, we will direct the TTD to issue some prasadam. అనే మాట కూడా చెప్పాను. ప్రసాదం దర్శనం తరువాత ఇస్తున్నారు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా చిన్న లడ్డూ అనే మాటను కూడా తప్పకుండా టిటిడి బోర్డుకు తెలియజేస్తానని మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

ప్రతి వాళ్ళకి చిన్న లడ్డూని ఇవ్వండి. రూ.10లు పెట్టి అమ్మే దానికన్న చిన్న లడ్డూ ఇస్తేనన్నా సంతోషపడతారు. ఈ సందర్భంలో మరొక విషయం గమనించవలసి ఉంది. అదేమిటంటే రూ.22లకు ఒక లడ్డూ తయారీకి సంబంధించి సబ్సిడీ ఇస్తున్నాము, కావున దీనిని కూడా దృష్టిలోపెట్టుకోవలసి ఉంది. వాటర్ వర్క్సుకి, ఎలక్ట్రిసిటీ, మొదలైన వాటికి సంబంధించి కూడా ఆలోచన చెయ్యవలసి ఉంది. ఇక కాంప్లెక్సులకు సంబంధించి కొండమీద ఎటువంటి కన్‌స్ట్రక్షన్స్ జరగకూడదనే మాట చెప్పారు. దాని విషయంలో కూడా పరిశీలన చేస్తున్నాము. కొన్ని భవనాలకు సంబంధించి ఇంతకు ముందే పర్మిషన్లు ఇవ్వడం జరిగింది, వాటి విషయమై పునరాలోచన చేస్తున్నాము. వాటి మీద ఇంతకు ముందే రాజశేఖర్ రెడ్డి గారు చెప్పారు, there is no question of further giving permission for constructions on the Tirumala hills. కానీ, ప్రైవేటు గెస్ట్ హౌస్‌లకు సంబంధించి కూడా ఏ విధంగా చెయ్యాలి, ఎట్లా చేస్తే బాగుంటుందని, వాళ్ళ హక్కులకు సంబంధించి కూడా తగిన విధంగా చెయ్యడానికి ఆలోచన చేస్తున్నాము. గౌరవ సభ్యులు చెప్పిన విషయం, I will keep in mind. అందుకనే we will take all necessary steps to protect the interests of both the TTD and the piligrims and devotees. అనే విషయాన్ని కూడా తమ దృష్టికి తీసుకువస్తున్నాను. తరువాత 60 సంవత్సరములు నిండిన వయస్సు గల వారందరి సర్వీసులను టెర్మినేట్ చేయడం జరిగింది. ఇంతకుముందు వెంకట శివారెడ్డిగారు అన్నట్లుగా, we want to treat them on par with Archakas అనేదాని గురించి కూడా మీకు మనవి చేస్తున్నాను. దాని గురించి కూడా ఎవరూ బాధపడవలసిన అవసరం లేదు.

మ. 2.40

అలాగే డోలు వాయించే నాయీ బ్రాహ్మణులు ఉన్నారు, అందులో టెంపరరీ, పర్మినెంట్ వారు కూడా ఉన్నారు . We want to treat them on par with Archakas. అనే ఆలోచన ఉంది . అర్చకులకు సంబంధించి చర్చలు జరుగుతున్నాయి, సంభావన అర్చకులు, కాంట్రాక్టు అర్చకులు, ప్రధాన అర్చకుల కుటుంబాలు ఉన్నాయి. మంగళవాయిద్యాలు , అర్చకులు లేకపోతే దేవాలయం లేదు . వారి విషయం చూడాల్సిన బాధ్యత టిటిడి మీద , ప్రభుత్వం మీద ఉందనే మాట మనవిచేస్తున్నాను . క్షౌరం చేసేవారి వేకెన్సీలు భర్తీ చేయడానికి, ఉన్నవి పర్మినెంట్ చేయడానికి , వాటిని పెన్షనబుల్ జాబ్స్‌గా చేయడానికి దశలవారీగా 350 ఖాళీలభర్తీ చేస్తామనే మాట మనవిచేస్తున్నాను .

శ్రీ బి . మోహన్ రెడ్డి : మూడు షిఫ్టులలో 24 గంటలు క్షురకులు అందుబాటులో ఉండేవిధంగా ఆలోచన చేయండి . సౌకర్యంగా ఉంటుంది .

శ్రీ గాదె వెంకట రెడ్డి : క్షురకుల విషయంలో కూడా There are 660 cadre strength. దీంట్లో క్యాడర్ స్ట్రెంగ్త్ , రూ. 5400/- గ్రేడ్ వన్ పేస్కేలుగా ఉండి టోటల్‌గా he will get about Rs. 12,255/- per month. వేకెన్సీలు 347 ఉన్నాయి . గ్రేడ్ వన్, టూ, త్రీ అని మూడు రకాలుగా ఉంది . గ్రేడ్ త్రీకి సర్వీస్ రూల్స్ వర్తిస్తాయి . వారికి వయో పరిమితి 58 సంవత్సరాలుగా ఇచ్చాము . వాళ్ల పిల్లలకు కూడా, అర్చకుల పిల్లలకు ఏ విధంగా మిరాశీదారు వ్యవస్థ రద్దయినా, ఇస్తున్నామో ఆ విధంగా ఇవ్వాలనే ఆలోచన ఉంది . ఆ విధంగా టిటిడికి డైరెక్షన్ ఇస్తామని మనవిచేస్తున్నాను . వీరు కాక రూ. 5లు తీసుకుని గుండుకొట్టే వర్కర్లు వున్నారు. We will examine that issue and we will do justice to them.

శ్రీ బి. చెంగల్‌రాయుడు : అధ్యక్షా, దేవుడు నిద్ర పోయేప్పుడు గుండు చేయించుకోకూడదు. అది చూడండి .

శ్రీ గాదె వెంకట రెడ్డి : అధ్యక్షా, డోలు వాయిద్యకారుల శాంక్షన్డ్ స్ట్రెంగ్త్ 83 ఉంటే రు . 4093 బేసిక్‌గా రూ. 10280 జీతం పొందుతున్నారు, నాదస్వరం, శృతి టెంపరరీ వర్కర్లు గా వున్నవారికి అర్చకులకు ఇస్తున్న ప్రయోజనాలే వారికి కూడా ఇవ్వాలనే అభిప్రాయం ఉంది . We will do justice to them. వారిని కూడా కన్సిడర్ చేస్తామని మనవిచేస్తున్నాను . ఇకపోతే గొల్లమండపం కుటుంబాలు కూడా మూడు ఉన్నాయి . వారికి కూడా మంచి సదుపాయాలు ఏర్పాటుచేసి, వారి కుటుంబాలకు సహాయం చేసి, మిరాసీదారుల మాదిరిగా కంటిన్యూ చేయాలనే ఆలోచన ఉంది . దానికి సంబంధించి 24 గంటలు క్షౌరం అనేమాట చెప్పారు . ఇందులో రెండురకాల అభిప్రాయాలు ఉన్నాయి . దేవుడు నిద్రించేప్పుడు ఏ కార్యక్రమం చేయవద్దని ఉంది . దీని విషయంలో ఆగమ శాస్త్ర పండితుల సలహాలు కూడా తీసుకుని తగినచర్యలు తీసుకుంటామని మనవిచేస్తున్నాను . మహిళా క్షురకులు 350 మంది ఉన్నారు, వారిని పర్మినెంట్ చేయడానికి ఆలోచన చేస్తాము . ఇది కాక ఇతర రకాల ఉద్యోగులు రెండు వేలమంది ఫారెస్ట్, ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్లకు సంబంధించి ఉన్నారు . Present practice is to take on out-sourcing basis. ఔట్‌సోర్సింగ్ ద్వారా రెండువేల మందిని తీసుకోవాలనే ఆలోచన ఉందని మనవిచేస్తున్నాను .

శ్రీ దాచూరి రామిరెడ్డి : టీ అమ్ముకునేవారు 11 వందల మంది ఉన్నారు . అది కాంట్రాక్టుకు ఇవ్వడం వలన వారి వృత్తి నాశనం అయింది .

శ్రీ గాదె వెంకట రెడ్డి : అధ్యక్షా, టి, కాఫీ టెండరు సిస్టం పెట్టారు . రెండు మూడు కంపెనీలు ముందుకు వచ్చాయి . ఎంప్లాయిమెంట్‌కు సంబంధించి వారు డిసైడ్ చేస్తారు . షాప్స్ విషయంలో రెగ్యులేట్ చేయాలనే ఆలోచన ఉంది .

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం : పారిశుధ్య కార్మికులు అక్కడ ఎన్నో తంటాలు పడుతున్నారు . నా దగ్గర ఆ రిపోర్టు కూడా ఉంది . నేను కళ్లారా చూచాను . వారు చాలా దయనీయమైన పరిస్థితిలో ఉన్నారు .

శ్రీ గాదె . వెంకట రెడ్డి : ఆడిట్‌కు సంబంధించి, ఎడ్మినిస్ట్రేటివ్ రిపోర్టు ................

శ్రీ బి. చెంగల్రాయుడు : వారికి రు . 600 నుండి రు . 2200 ల వరకు జీతాలు ఇస్తున్నారు . లేబర్‌కోర్టులో జడ్జిమెంట్ ఇంకా రానందున ....................

శ్రీ గాదె వెంకట రెడ్డి : నోట్ చేసుకున్నాను . We will get it examined.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : సార్, ఔట్ సోర్సింగ్‌లో కూడా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని జివో ఉంది . అది చూడండి .

శ్రీ గాదె వెంకట రెడ్డి ః ఔట్ సోర్సింగ్‌లో already the Government has issued a G.O. and it is under implementation. లోయర్ క్యాడర్‌కు సంబంధించి ఔట్ సోర్సింగ్ తీసుకోవాలని చంద్రబాబు నాయుడుగారు కూడా అపుడు అన్నారు . as per the world bank conditions, he had taken a decision. ఛానెల్స్ విషయం ఉంది . అది ప్రెజెంట్ చేయాలా వద్దా అనేది ప్రధానమైనది. కౌన్సిల్‌కు ఎడ్మినిస్ట్రేటివ్ report cum ఆడిట్ రిపోర్టు will be submitted to both the Houses of Legislature. Further, some members have suggested that the said statement of accounts/audited reports are not coming every year. We will give directions to the appropriate authorities in TTD to take steps in this regard. Even the Government is not getting the said reports every year. Whatever little possibility is there, I shall do my level best to place such records before both the Houses of Legislature. ఎస్యూరెన్స్ ఇస్తే రేపు ఇక్కడ పట్టుకుంటారు . ఈ టిటిడి విషయంలో పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత మన అందరిపైన ఉంది . ఎలక్ట్రానిక్ మీడియా పరిస్థితి , శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు ఏ కామెంట్ చేసినా రాజకీయాలు దృష్టిలో పెట్టుకోవద్దని మనవిచేస్తున్నాను . రాజకీయాలు దృష్టిలో పెట్టుకుని కామెంట్ చేస్తే పవిత్రమైన, ప్రపంచ ప్రసిద్ధగాంచిన శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయని కొందరు కావాలని ప్రచారం చేసేవారున్నారు. Some members have suggested that CBI enquiry should be conducted.

మ.2.50

ఎందుకండీ, we have got sufficient administrative powers. If any mal-practices are there, we will get them examined and as I have assured earlier, the Government would take necessary action against the erring officials within one month. We will not spare anybody. నా గొప్పతనం గురించి చెప్పుకోవడం కాదు కాని, ఎవరు చెప్పినా వినేవాడిని కాదు. వాడిని రక్షించు, వీడిని రక్షించు అంటే నా దగ్గర నడవదు బండి. అందుకని ఖచ్చితంగా టిటిడి పవిత్రతను, ఆలయ పవిత్రను కాపాడవలసిన బాధ్యత మీమీద కూడా వుంది.

ఎలక్ట్రానిక్ మీడియా గురించి కొంతమంది సజెస్ట్ చేసారు. ప్రైమ్ మినిస్టర్ వచ్చినపుడో లేక ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా వచ్చినపుడో ఎలక్ట్రానిక్ మీడియాను అలౌ చేయండి, బ్రహ్మోత్సవాలు జరిగేటపుడు అలౌ చేయండి. ఇప్పుడు మనకు ఒకటీ రెండు చానెల్స్ కాదు, మొత్తం 14 చానెల్స్ వున్నాయి. ప్రతి రోజూ ఇంతమందీ వెళ్లి తీయడానికి ఏముంటుంది ? ఇప్పుడు కూడా విగ్రహాలను ఫొటోలు తీయకూడదు. మనం, రాజకీయ నాయకులం దేవాలయానికి వెళ్లినపుడు ఏమి చేస్తామంటే, దేవుడికి దండం పెట్టుకుంటాం, మీరు ఫొటోలు తీసుకోండని చెబుతాము.

( ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అంతరాయం )

నేను చెప్పేది ముందు వినండి. That suggestion has been given by some Members. నన్ను పూర్తి చేయనివ్వండి.

( తిరిగి అంతరాయం )

ఇవన్నీ ఆర్గుమెంట్లు వున్నాయి. We will take appropriate steps. I also appeal to the electronic media not to create confusion in the minds of the devotees and pilgrims. నేను ఒకటే చెబుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : ఎలక్ట్రానిక్ మీడియా వల్ల అనవసరమైన ప్రాబ్లమ్స్ కొన్ని వస్తున్నాయి.

( తిరిగి అంతరాయం )

శ్రీ గాదె వెంకటరెడ్డి : ఇంకొకటి ఏమిటంటే, కొంత మంది ఉద్యోగస్తులలో తగాదాలు వున్నాయని, బోర్డు మెంబర్ల మధ్య తగాదాలు వున్నాయి అని, వారికీ వీరికీ పడడం లేదని చెబుతున్నారు. నాకు తెలిసినంత వరకూ బోర్డు అంటూ వున్నపుడు బోర్డు మెంబర్లు ఇలా చేయాలి, అలా చేయాలి అని అనుకోవడంలో తప్పులేదు, మంచయితే చేస్తారు, చెడ్డయితే వదిలిపెడతారు. అది పట్టుకుని ఇది చేయడానికి వీలు లేదని చెప్పడం కరెక్ట్ కాదు. అట్లాగే 97 (ఎ) క్రింద మేనేజ్‌మెంట్ కమిటీ వుంది. వీరభద్రరావు గారు మాట్లాడుతూ చెప్పారు, బోర్డు వుండగా మేనేజ్ కమిటీ ఎందుకని. I also feel the same thing. Therefore, we will take steps to delete the Section 97 (a) of TTD Act, 1987 i.e. constitution of TTD Management Committee

( ట్రెజరీ బెంచెస్ నుంచి చప్పట్లు )

ఇవన్నీ కూడా చట్ట ప్రకారం, చట్టానికి లోబడి చేయాలనే కోరిక వుంది. తిరుమల తిరుపతి దేవస్థానం కూడా ప్రభుత్వం పరిధిలోనే నడుస్తోందనే మాట మనవి చేస్తున్నాను. అపాయింట్‌మెంట్ చేసేది మేమే, ఉద్యోగస్తులను వేసేది మేమే, క్యాడర్ స్ట్రెంగ్త్ శాంక్షన్ చేసేది మేమే, బడ్జెట్ అప్రూవ్ చేసేది మేమే. గవర్నమెంటుకు పవర్ లేదనే మాట ఎవరైనా మాట్లాడితే అది తప్పని మనవి చేస్తున్నాను. ప్రజాప్రతినిధులు వెళ్లినపుడు కూడా రాజకీయాలను దృష్టిలో పెట్టుకుని మాట్లాడకుండా ఎక్కడ తప్పు జరిగిందో చెప్పమనండి. పవిత్రతను కాపాడడానికి స్పెసిఫిక్‌గా అతను పనికి రాడు, ఇతను పనికి రాడు, ఇతను అవసరం లేదు అనే వార్తలు ఎలక్ట్రానిక్ మీడియాలో రావడం మనం చూస్తున్నాము. ఇది ఎంత వరకూ ధర్మం, ఎంత వరకూ న్యాయమని అడుగుతున్నాను.

టివిలు ఎప్పుడూ ప్రజల సమస్యలు పరిష్కారం చెయ్యడానికి వుండాలి కాని, వ్యక్తిగతమైన ప్రయోజనాలు దృష్టిలో వుంచుకుని కార్యక్రమాలు చెయ్యడం ధర్మం కాదు. టివిలలో ప్రసారం చేసేటపుడు వెరిఫై చేసుకుని, కాంటాక్ట్ చేసుకుని వేస్తే చాలా సంతోషం. ఉన్న ఫాక్ట్ చెబితే మంచిదే. ఏదో రేటింగ్ కోసమని ఆ మాటా, ఈ మాటా చెబుతూ, ప్రజల మనోభావాలను దెబ్బ తీసే విధంగా చేస్తూ వుంటే మీరు సమర్థిస్తారా ?

( టిడిపి సభ్యుల నుంచి అంతరాయం )

మనకు 14 టివి చానెల్స్ వున్నాయి. ఎక్కడ చూడమంటారు. పనిగట్టుకుని ఇద్దరో, ముగ్గురో చేస్తూ వుంటారు. ఏది ఏమైనా, I am appealing to all the Electronic Media to be restraint and without finding the facts, don't try to inject ideas in a wrong way into the minds of the devotees. దానికి మనమందరం కూడా on behalf of the House, I am appealing to the media to exhibit restraint. అనే మాట, అంతవరకూ చెబుతున్నాను. అంత వరకూ మనం రెస్ట్రిక్ట్ చేయలేకపోతే కొంచం బాధగా వుంటుంది.

మిస్టర్ చైర్మన్ : గవర్నమెంటుకు ఆర్థికపరమైన నియంత్రణా, అన్ని నియంత్రణలూ బోర్డు మీద వున్నాయని అన్నారు కాబట్టి ఆ వచ్చే రిపోర్టులను గవర్నమెంటు తెప్పించుకుని మీరు అకౌంటబిలిటీ చేయడం ఒకటి. రెండోది, తిరుమల పరిసర ప్రాంతాలలో పవిత్రత అనే మాట అందరూ వాడుతున్నారు, మీరు కూడా వాడుతున్నారు. కొంతమంది సభ్యులు చెప్పారు, అక్కడ లిక్కర్ షాపులు, బార్లు ఎక్కువగా వున్నాయి కాబట్టి వాటిని నియంత్రించి, పరిశుభ్రతను కాపాడితే బాగుంటుందని. ఈ రెండు విషయాలూ చేస్తే, మీరు ఎంతో పుణ్యం చేసినట్లవుతుంది.

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ ః తిరుపతిలో లిక్కర్ బ్యాన్ పెట్టమనండి.

శ్రీ గాదె వెంకటరెడ్డి ః తిరుమల వేరు, తిరుపతి వేరు. తిరుమలకు సంబంధించినంత వరకూ అన్ని రెస్ట్రిక్షన్లు వున్నాయి. Nobody is allowed. తిరుపతికి సంబంధించినంత వరకూ, షాపులను బ్యాన్ చేయాలంటే, it is a policy matter. మీరు చెబుతున్నది క్రింద నుంచి పైకి సీసాలు పోతున్నాయని. ఇక్కడ నుంచే కాదు, తెచ్చుకునే వారు ఎక్కడ నుంచయినా తెచ్చుకుంటారు. Therefore, I am appealing to the Hon'ble Members that whatever the suggestions and insights given by them, will be taken into consideration. మీరు కూడా ఇనీషియేటివ్ తీసుకుంటే, I will also suggest to the Government.

( అంతరాయం )

తరువాత, స్టేట్ లెజిస్లేచర్ అంటే ఎంఎల్ఏలూ, ఎంఎల్సీలూ అని అర్థం . అందువల్ల ఎంఎల్సీలు కూడా వుండవచ్చు. దాంట్లో రెస్ట్రిక్షన్ లేదు. We have already issued clarifications to the authorities that State Legislature means both MLCs and MLAs. Regarding nominating the MLCs as Members of TTD Board, the Government will examine.

( అంతరాయం )

అందువల్ల, I think, I have replied to all the points raised by the Members.

శ్రీ బి. వెంకటేశ్వర్లు ః టిటిడి అకౌంట్స్ ఆడిట్ చేయడం గురించి మరియు మన హౌజ్‌లో రిపోర్టు ప్లేస్ చేయడం గురించి అడిగాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి ః దాని గురించి నేను చెప్పాను కదా.

మ. 3.00

( అంతరాయం )

శ్రీ దాడి వీరభద్రరావుః మంత్రిగారు చాలా ఎలాబరేట్‌గా జవాబు చెప్పారు. ఛైర్మన్‌గారు మంచి సలహాలు ఇచ్చారు. అకామడేషన్ విషయంలో మంత్రిగారు చెప్పారు. కొండ మీద భవిష్యత్తులో అతిథి గృహాల నిర్మాణాలు లేకుండా చేస్తామని అన్నారు. అయితే ఆ ఆంక్షలు ప్రైవేట్ అతిథి గృహాలకు సంబంధించి పెట్టండి. పైన 40,000 మందికి ప్రొవిజన్ ఉంది. లక్షలాది మంది జనాభా ఉంటారు. స్వామివారి దర్శనానికి ఎవరు వెళ్లినా ఒక రాత్రి అక్కడ బస చేయవలసినదే. 1 ప్లస్ 1 అంటే రెండు లక్షల మంది అక్కడ ఉండే పరిస్థితి ఉంది. ఒక లక్ష మందికి అయినా అకామడేషన్ ఫర్‌దర్‌గా పెంచేందుకు చర్యలు తీసుకోవాలి. రెండవ ప్రశ్న సేవా టిక్కెట్ల రిజర్వేషన్ల విషయంలో దాదాపు 2030, 2060వ సంవత్సరం వరకూ అయిపోయాయని అన్నారు. దానిని ఒకటి లేక రెండు సంవత్సరాల వరకూ నియంత్రించి మిగతా వాటిని రద్దు చేస్తారా? ముఖ్యంగా ఒక మనిషికి ఒక టికెట్టే ఇస్తారనేది మాత్రమే చెప్పారు. నేను అడిగినది మంత్రిగారు చెప్పలేదు.

శ్రీ గాదె వెంకటరెడ్డిః ఉన్న వాటికి డబ్బు కట్టారు. Bulk booking we are not allowing anybody. We are allowing only one person. There is no question of giving further vastrams. కాబట్టి ఎక్కువ సంఖ్యలో టిక్కెట్ల గురించి అన్నారు. ఉన్న వాటికి డబ్బు కట్టారు. మేల్‌ఛాట్ వస్త్రాలంకరణ విషయంలోనే గందరగోళం జరిగింది. మేము ఇప్పుడు నియంత్రించాము. దాదాపు 50, 60 సంవత్సరాల వరకూ బుక్ చేసుకున్నా ఒక సంవత్సరానికి ఒకటే.

శ్రీ దాడి వీరభద్రరావుః అలా చేయడం వల్ల మిగిలిన వారికి అవకాశం ఉండదు. దానిని ఒకటి, రెండు సంవత్సరాల వరకే చేస్తే , మిగిలినది రద్దు చేయండి. తప్పు చేసినది సరిదిద్దినవారమవుతాము.

SRI GADE VENKATA REDDY: As per the provisions of the T.T.D we have provided facility to register. ఇదివరకు ఉన్న రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ప్రకారంగా కొంత మంది బుక్ చేసుకున్నారు. ఒక పేరుతో, ఇద్దరి పేర్లతో 40, 50 టిక్కెట్లు కాకుండా ఒక టిక్కెటు ఒక సంవత్సరానికి బుక్ చేసిన వారివి క్యాన్సిల్ చేస్తే it will lead to other complications. ఎవరయితే తప్పుడు సమాచారం ఇచ్చి బుక్ చేసారో వాటి మీద ఎంక్వయిరీ ఉంది. Already, an enquiry is going on. ఈ విషయంలో 34 మంది మీద కేసు బుక్ చేశారు. I don't want to go into those details. This is a subject matter of D.G.P. and the vigilance people. ఇంతవరకూ టికెట్లు తీసుకొన్న వారు ఎవరు, ఎవరి ద్వారా తీసుకొన్నారు, ఎవరు యుటిలైజ్ చేస్తున్నారు, మధ్యవర్తులు ఏ విధంగా దుర్వినియోగం చేస్తున్నారు, డి.డిలు కడితే ఏ విధంగా దుర్వినియోగం చేస్తున్నారు మొదలైన విషయాలు ఉన్నాయి. Various factors are also there. We have entrusted the case to D.G.P. We are thoroughly enquiring into the matter and we will definitely take action. దాడి వీరభద్రరావుగారు చెప్పినట్లుగా, సామాన్యులకు తిరుమలలో 50,000కన్నా ఎక్కువ మందికి అకామడేషన్ లేదు. ఇప్పుడు లక్ష మంది వరకూ యాత్రికులు వస్తున్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో ఎక్కువ మంది వస్తారని దేవస్థానం వారు ఎక్కువ సత్రాలను నిర్మించాలనే ఆలోచనలో ఉన్నారు.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, స్వామివారి ఆస్తులు, నగలకు సంబంధించి వెబ్‌సైట్‌లో పెట్టాలని గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోమనండి.

(అంతరాయం )

మిరాసీ వ్యవస్థలో పాత వారికి తిరిగి ఉద్యోగాలు ఇవ్వడానికి మాకు అభ్యంతరం లేదు. వారి విద్యార్హతలు చూడాలి. విద్యారతలు లేకుండా వారిని తీసుకోవడానికి ముందుకు రావద్దు . దీనికి సంబంధించి ఇంతకుముందు ప్రిసిడెంట్స్ చూసినట్లయితే రూ.6 లక్షల వరకు రోజుకు లడ్డూల మీద షేర్ ఇవ్వవలసిన పరిస్థితి ఉంది. ఆ కండీషన్స్‌ని పరిశీలించాలి. అప్పుడు ఏమి చేయాలో చేయమనండి. రాయలవారి నగల విషయం సస్పెన్స్‌గా ఉంది. దానికి సంబంధించి పరిశీలన చేయవలసిన అవసరం ఉంది. రాయల వారి నగల విషయంలో సిబిఐ., ఎంక్వయిరీ అవసరం. నగలు ఏమి అయ్యాయో తెలియని పరిస్థితి ఉంది. ఆ విషయంలో సిబిఐ ఎంక్వయిరీకి ప్రభుత్వం ముందుకు వస్తుందా అని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎస్. ఇంద్రసేన్‌రెడ్డి ః అధ్యక్షా, అన్ని విషయాలపై మంత్రిగారు చర్చించడం జరిగింది. మనం అనుకొన్నట్లుగా సభ యునానిమస్‌గా ఒక రెజల్యూషన్ మూవ్ చేయవలసిన అవసరం ఉంది. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అనవసరమైనవి వేయకుండా ఉంటే బాగుంటుంది.

(గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు దీనిని మేము ఒప్పుకోమని అనసాగారు )

కనీసం అప్పీల్ అయినా చేయవచ్చు కదండీ.

SRI GADE VENKATA REDDY: There are many points. అన్ని విషయాలు చెప్పాలి. సమయం లేదు. చెప్పమంటే చెబుతాను. కానీ జనరల్‌గా మాట్లాడనివ్వండి. ఆభరణాల విషయంలో వెబ్‌సైట్ గురించి సభ్యుల ఆలోచన చెప్పారు. That was also discussed with us. మాట్లాడాము. కోర్టులు ఎలా ఉన్నాయంటే, డైరెక్ట్‌గా ఎవరిని పడితే వారిని కోర్టుకి రమ్మంటున్నారు. ఈ పరిస్థితిలో మనం ఎందుకు రిస్క్ తీసుకోవాలి. సబ్‌జ్యుడీస్ పాయింట్ కాబట్టి తరువాత పెడతామని చెప్పాము. లడ్డూల విషయం గురించి చెప్పారు. ఇప్పుడు వారు చెప్పిన ప్రశ్న తలెత్తదు. వారికి జీతాలు చెల్లిస్తున్నాము. జీతాలకు సంబంధించి లమ్‌సమ్‌గా ఇవ్వండి. మేము పంచుకుంటామని వారు అంటున్నారు. కాంట్రాక్ట్ సిస్టం ద్వారా ఒక్కరికి రూ.15,000 సంభావన ఇస్తున్నాము. వారు పెంచాలని అన్నారు. దాన్ని పరిశీలిస్తున్నాము. మిగతా విషయాలు కన్సిడరేషన్‌లో ఉన్నాయి. అర్చక కుటుంబాల విషయానికి వస్తే, అర్చకులు ముఖ్యులు. వారు లేకుంటే దేవాలయమే లేదు. అందువల్ల దానికి సంబంధించి పరిశీలిస్తున్నాము. ట్రెడిషనల్ వృత్తులైన చాకలి, మంగలి వారి గురించి ఆలోచిస్తే, we have to safeguard those who are working in the temples. అన్నీ చేస్తున్నారు. వారి సర్వీసులవల్ల మనకు ఆదాయం వస్తోంది. ఈ విషయంలో అనుమానం లేదు. అన్నీ చెప్పాలంటే సమయం చాలదు. ఇప్పుడు సమయం మ.3.00 గంటలయింది. Thank you very much for giving me this opportunity.

MR. CHAIRMAN: Now, the House is adjourned to meet at 10.00 a.m., tomorrow, Wednesday, the 14th July, 2010.

(Then the House adjourned at 3.08 p.m., to meet again at 10.00 a.m., on Wednesday, the 14th July, 2010.)